




ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



చిత్తూరు
మంగళవారం, 1 ఆగస్టు 2017 | 16



6

అర్ధరాత్రి వర్షం ..
వేరుశనగకు జీవం

రెండు వారాలుగా పగటి ఉష్ణోగ్రతలు తీవ్ర రూపం దాల్చి వేసవిని తలపిస్తున్న తరుణంలో ఆదివారం అర్ధరాత్రి కురిసిన కుండపోత వర్షం ఆహ్లాద వాతావరణం కల్పించింది.మండుటెండల ధాటికి మొలకదశలోనే మలమల మాడిపోతున్న వేరుశనగ పంటకు జీవం పోసింది.

రేషనలైజేషన్ ప్రక్రియ
ముగిసింది

- కమిషనరేట్‌కు ఫైల్ పంపిన విద్యాశాఖ అధికారులు
- మూడు, నాలుగు రోజుల్లో సీనియారిటీ జాబితా
- వారం రోజుల్లోపు కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకటన
- పాఠశాలల మూతపై ఇంకా అందని ప్రభుత్వ ఆదేశాలు

వివరాలు 2లో



పింఛనx రాలేదన్న నిస్పృహతో యువకుడి ఆత్మహత్యాయత్నం

కలెక్టరేట్ భవనంపైనుంచీ దూకిన మానసిక వికలాంగుడు

స్వల్ప గాయాలతో ఆస్పత్రి పాలు

పెన్షన్ టెన్షన్

ఇంటర్ చదువుకున్నాడు.మానసిక వైకల్యంతో బాధపడుతున్నాడు.పేదరికంతో మందుల ఖర్చులకూ ఇబ్బంది పడుతున్నాడు.పెన్షన్ కోసం నాలుగేళ్ళుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాడు.చివరకు కలెక్టరుకైనా మొర పెట్టుకుందామని చిత్తూరు వచ్చాడు.ఆయన లేడని తెలిసి నిరాశ పడ్డాడు.నిస్పృహతో కలెక్టరేట్ మొదటి అంతస్తు బాల్కనీ నుంచీ కిందకు దూకేశాడు.గాయాలపాలై చిత్తూరు ఆస్పత్రి చేరిన గుర్రంకొండ మండలం ఎగువ కమ్మపల్లె యువకుడి విషాద గాథ ...

2వ పేజీలో



16

గోకుల్ ప్లాంట్ ఆవరణలో మొక్క నాటిన నారా బ్రాహ్మణి

కాశిపెంట్లలో బ్రాహ్మణి

- హెరిటేజ్ రజతోత్సవాల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
- ప్రస్తుతమున్న 15లక్షల ఖాతాదారులను 30లక్షలకు పెంచుకోవడమే లక్ష్యమని వెల్లడి

కలెక్టరేట్ భవనంపై నుంచీ దూకిన మానసిక వికలాంగుడు

పెన్షన్ రాలేదన్న నిస్పృహతో ఆత్మహత్యాయత్నం

(ఆంధ్రజ్యోతి - చిత్తూరు)

పెన్షన్ రాలేదన్న నిస్పృహతో గుర్రంకొండ మండలం చెర్లోపల్లె పంచాయతీ ఎగువ కమ్మపల్లెకు చెందిన ఉమామహేశ్వర్(35) సోమవారం కలెక్టరేట్ వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించాడు. గాయాల పాలైన అతడిని చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.బాధితుడి కథనం మేరకు....ఎగువ కమ్మపల్లెకు చెందిన పాలకూరి వెంగన్న బీజేపీలో సీనియర్ నాయకుడు.పేదరికంతో బాధపడుతూ మానసిక వేదనతో అనారోగ్యం పాలై ఐదేళ్ళ కిందట మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులున్నారు. పెద్ద కొడుకు ఉమామహేశ్వర్(35) ఇంటర్ వరకూ చదువుకున్నారు. రెండవ కొడుకు శ్యాంసుందర్ స్థానికంగా కూలి పనులకు వెళుతుండగా చివరి కొడుకు హరిప్రసాద్ కడప జిల్లా రాయచోటిలో బస్సు క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. ఉమామహేశ్వర్ మంచి తెలివి తేటలు కలిగివున్నా తరచూ వచ్చే ఫిట్స్‌తో శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా వైకల్యానికి గురయ్యాడు. 2013లో 60 శాతం వరకూ మానసిక వైకల్యం వుందంటూ ప్రభుత్వ వైద్యులు సర్టిఫికెట్ ఇచ్చారు. దాని ఆధారంగా బస్సు పాస్ కూడా పొందాడు. అనారోగ్యం కారణంగా ఏ పనీ చేయలేని ఉమామహేశ్వర్ ఇంటివద్దే వుంటున్నాడు. దీంతో తల్లి తనకొచ్చే వితంతు పెన్షన్‌తో పాటు ఓ పాడియావును పోషించడం ద్వారా కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. వైద్యం కోసం బెంగళూరు పోయిరావడానికి, మందులు కొనడానికి డబ్బుల్లేక ఇబ్బంది పడుతున్న ఉమామహేశ్వర్ 2013 నుంచీ మానసిక వైకల్యం కేటగిరీ కింద పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాడు. తాజాగా సోమవారం కలెక్టరేట్‌కు వచ్చాడు. సాయంత్రం 4.45 గంటల సమయంలో కలెక్టరేట్ మొదటి అంతస్తు బాల్కనీ నుంచీ కిందకు దూకేశాడు. అక్కడున్నవారు 108 అంబులెన్స్‌కు సమాచారమందించడంతో సిబ్బంది హుటాహుటిన చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తక్కువ ఎత్తు నుంచి దూకడంతో స్వల్ప గాయాలు మినహా అతనికి ప్రాణాపాయమేమీ లేదని వైద్యులు తెలిపారు. కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉమామహేశ్వర్‌ను ఆంధ్రజ్యోతి పలకరించగా తన గోడు వెళ్ళబోసుకున్నాడు.వివరాలు అతని మాటల్లోనే.........'2013లో నాకు మెంటల్‌గా బాగలేదని డాక్టర్లు సర్టిఫికెట్ ఇచ్చినారు... అబ్బుట్నించీ పెన్షన్ కోసం ఎన్నిసార్లు అర్జీలిచ్చినానో లెక్కేలేదు.... గుర్రంకొండ ఎండీవో ఆఫీసుకూ చిత్తూరు కలెక్టరేటుకూ తిరిగి తిరిగి అలిసిపోయినా. కలెక్టరుకు కనీసం ఆరేడు సార్లకు పైన అర్జీలిచ్చినా.... ఈనెల 10వ తేదీన గుర్రంకొండ ఎండీవో వెంకటశివ సార్ దెగ్గిరికి పోయి మాట్లాడితే రూలు ప్రకారం ఒక ఇంట్లో ఒగరికే పెన్షన్ ఇవ్వల్ల, రెండో మనిషికి ఇచ్చేదానికి కాదని తేల్చి చెప్పేసినాడు.... ఆస్పత్రిలో చూపిచ్చుకునేదానికి బెంగుళూరుకు పోయిరావల్లంటే చానా డబ్బు కావల్ల. మందులు కూడా కొనుక్కోవల్ల. దానికోసమే పెన్షన్ కావల్లని అడగతావుండా... మళ్ళా ఒగసారి కలెక్టర్‌ను కలసి మొరపెట్టుకుందామని ఈపొద్దు చిత్తూరుకొచ్చినా.... నేను ఆటికి పోయేకుందికే కలెక్టరు తిరుపతికి పోయినాడని చెప్పినారు... సాయింత్రం నాలుగన్నర దాంకా చూసినా... ఇంగ నా గోడు యినేవాళ్ళెవురూ లేరని బలే బాధనిపిచ్చింది... తిరిగితిరిగి బేజారైపోయింది... దీనికంటే సచ్చిపోయ్యేదే మేలనిపిచ్చింది... అందుకనే మిద్దిపైన్నుంచీ దూకేసినా....'



చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో ఉమామహేశ్వర్

పాలకులు మానవత్వం ప్రదర్శించాలి

పథకాల అమలులో సాంకేతికంగా ఎన్నో అడ్డంకులున్నా అవసరమైన సందర్భాలలో పాలకులు మానవత్వం ప్రదర్శించాల్సిన అవసరముంది. ఒకే కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మందికి పెన్షన్ తదితర ప్రభుత్వ సాయం అందకూడదన్న నిబంధన సాధారణ కుటుంబాలకు వర్తించాల్సిందే. అయితే ఉమామహేశ్వర్ వంటి వారి విషయాల్లో వాటికి సడలింపులు అవసరం. అధికారులు మానవత్వంతో స్పందించి చర్యలు తీసుకోవాల్సి వుంటుంది. ఆ మానవత్వంతో కూడిన స్పందన మండల స్థాయి అధికారుల నుంచీ వుండాలి. ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నేతలు ఇలాంటి అవసర విషయాలమీద ప్రభుత్వానికి నివేదించి సడలింపులు ప్రతిపాదించాల్సి వుంది. ఎన్నో అంశాల మీద తొలుత సొంతంగా నిర్ణయాలు తీసుకుని తర్వాత ప్రభుత్వ అనుమతి తీసుకునే అధికారాలున్న జిల్లా పాలనాధికారైనా ఇలాంటి వాటిపై సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన తక్షణావసరముంది.


Government of AndhraPradesh
IDENTITY CARD FOR
PERSON WITH DISABILITY
Medical Board of Area Hospital, Madanapalli
ID No:
Name: P Uma Maheshawar
Father/Gaurdian Name: Venganna
Date of Issue: 23/02/2013
Valid Upto: Lifetime
Date of Birth: 27/07/1982
Age: 31
Sex: Male
Address: # Cherlopalle, Cherlopalle, GURRAMKONDA, Chittoor.
Identification Marks:
1. A Mole On The Left Eye Brow.
2. A Mole On The Elbow Of The Right Ear
Signature/Thumb Impression

ఉమామహేశ్వర్‌కు మదనపల్లె ఆస్పత్రి వైద్యులిచ్చిన వికలాంగ ధ్రువీకరణ పత్రం

నీటి సరఫరా టెండర్లలో కాంట్రాక్టర్ల రింగ్..!

మున్సిపల్ ఖజానాకు గండి ● ఆ పదిమందికే అవకాశం



సంపులకు నీటిని సరఫరా చేస్తున్న ప్రైవేటు ట్యాంకర్లు

మదనపల్లె: మదనపల్లె మున్సిపాలిటీ సంపులకు నీటిసరఫరాలో కాంట్రాక్టర్లు మరోసారి రింగయ్యారు. పోటీలో పాల్గొన్న వారికి అధికారుల సంపూర్ణ సహకారం లభిస్తుండటంతో మున్సిపల్ ఖజానాకు గండి పడుతోంది. గతంలో మున్సిపల్ అధికారులు నీటి సరఫరాకు రెండేళ్ల అనుభవం అనే నిబంధనను పెట్టి తమకు అయినవాళ్లకే టెండర్లు ఖరారుచేశారు. పోటీలేకుండా చేసి మమ అనిపించే వారే అమోదించేసే వారు. అయితే ఈసారి అధికారులకు తెలియకుండా ఆ పదిమంది కాకుండా మరో వ్యక్తి టెండరు వేశారు. దీంతో నాలుక కరుచుకున్న అధికారులు ఆ టెండరు గురించి ఆమోదానికి పబ్లిక్‌హెల్త్ ఈఈ (తిరుపతి)కి పంపించారు. తమ పరిధిలోని టెండర్లకు మున్సిపాలిటీ అధికారులు నిబంధనలు పెట్టడాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రజారోగ్యశాఖ అధికారులు నీటి సరఫరాకు రెండేళ్ల అనుభవం అనే నిబంధనను తీసేశారు. దీంతో ప్రస్తుతం సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లకు భవిష్యత్ లో పోటీ భయం పట్టుకుంది.

మదనపల్లె మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా కోసం ప్రభుత్వం అడ్వర్స్ సీజనల్ కండీషన్ (కరువు నిధులు) కింద రూ.3.50కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే కొన్ని నామినేషన్లు, మరికొన్ని టెండర్ల కింద టెండర్లు పిలిచి ఇప్పటికే సుమారు రూ.2కోట్లు ఖర్చు చేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. మిగిలిన రూ.1.50కోట్లకు పదిరోజుల క్రితం మున్సిపల్ అధికారులు టెండర్లు పిలిచారు.టెండర్లలో పది మందితోపాటు మరొకరు పోటీ పడగా, వీరి పథకం అడ్డం తిరిగింది. మదనపల్లె మండలం రామిరెడ్డిగారి పల్లెకు చెందిన ఓ రైతు స్థానిక పీ అండ్ టీకాలనీ సంపునకు నీటి సరఫరా చేస్తానంటూ వీరికి తెలియకుండా టెండర్ వేశాడు. ఇదిలావుండగా, రెండు రోజుల క్రితం టెండర్ల ఓపెనింగ్‌లో భాగంగా ఈ పోటీ విషయం వెలుగులోకి రావడంతో అధికారులు ఖంగుతిన్నారు. తొమ్మిది సంపుల టెక్నికల్ బిడ్‌లను ఓపెన్ చేసి, పోటీ పడిన పీ అండ్ టీకాలనీ సంపు టెండర్‌ను ఓపెన్ చేయలేదు. తమకు తెలియకుండా మూడో వ్యక్తి ఎవరంటూ ఆరా తీసిన అధికారులు రెండు రోజుల ఆలస్యంగా ఓపెన్ చేసి ఎవాల్యూషన్‌కు పబ్లిక్‌హెల్త్ ఈఈ(తిరుపతి)కి పంపారు. సాధారణంగా అయితే సాంకేతిక బిడ్‌తోపాటు ప్రైస్ బిడ్‌ను ఓపెన్ చేసి ఆమోదానికి పీహెచ్ ఈఈకి పంపేవారు. కానీ ఇక్కడ పోటీ పడటంతో అనుమతి కంటూ తిరుపతికి పంపామని అధికారులు సెలవిస్తున్నారు. పది సంపుల టెండర్లను పరిశీలించగా ఒక సంపులో పోటీపడిన పదిపేర్లే మరో తొమ్మిదింటిలో ఉండటాన్ని గమనించారు. తమ పరిధిలోని టెండర్లకు మున్సిపాలిటీ అధికారులు 'నీటి సరఫరాకు రెండేళ్ల అనుభవం' అనే నిబంధనను పెట్టడాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రజారోగ్యశాఖ అధికారులు దానిని తొలగించారు. ట్యాంకరు, బోరు ఉంటే చాలు ఎవరైనా టెండర్లలో పాల్గొనవచ్చని ఆదేశాలు జారీ చేశారు. రెండు నెలల తరువాత జరిగే టెండర్లలో మా పరిస్థితి ఏంటని ఆ పదిమంది తలలు పట్టుకుంటున్నారు.

రింగయ్యేది ఇలా..!

మదనపల్లె మున్సిపాలిటీలో ప్రజల దాహార్తి తీర్చేందుకు మున్సిపల్ అధికారులు 10 సంపులు ఏర్పాటు చేశారు. పట్టణంలోని మున్సిపల్ సంపు, వారపుసంత, చీకలిగుట్ట, రామారావుకాలనీ, దోబీఘాట్, వడ్డిపల్లె, ఎస్బీఐకాలనీ, పీఅండ్‌టీకాలనీ, ఎ.వి.నాయుడు కాలనీ, రామిరెడ్డిలేఅవుట్ సంపులకు రోజుకు 50 ట్రిప్పుల నుంచి 70 ట్రిప్పులు సరఫరా చేసేలా ఏఈ, డీఈలు అంచనాలు రూపొందించారు. రోజుకు అవకాశాన్ని బట్టి 400-500 ట్రిప్పులు తోలేలా గుత్తేదారులకు సంపులు కేటాయించారు. ఉన్న పది మంది కాంట్రాక్టర్లు పది సంపులకు ఒకరుమార్చి ఒకరు పోటీ పడుతున్నారు. సాంకేతిక, న్యాయపరమైన చిక్కులను అధిగమించడానికి ఒక్కో సంపునకు ఇద్దరు లేదా ముగ్గురు పోటీ పడుతున్నారు. ముందే నిర్ణయించుకున్న ధర, కేటాయించిన సంపునకు టెండర్లు వేస్తున్నారు. ట్యాంకర్ నీటి ధర ప్రభుత్వం రూ.430 నిర్ణయించగా, అందులో తామంతా రూ.400 సరఫరా చేస్తున్నట్లు కాంట్రాక్టర్లు, అధికారులు చెబుతున్నారు. వీటిని దక్కించుకోవడానికి ఒక్కొక్కరు ఒకశాతం లోపు లెస్‌కు టెండర్ కోట్ చేస్తున్నారు. మరొకరికి ముందుగా కేటాయించిన సంపులోనూ ఇదే తరహాలో రింగయి..పోటీ పడినట్లు సాధించుకుంటున్నారు.

ముగిసిన రేషనలైజేషన్ ప్రక్రియ

- కమిషనరేట్‌కు ఫైల్ పంపిన జిల్లా అధికారులు
- ఆమోదం వచ్చిన మూడు, నాలుగు రోజుల్లో సీనియారిటీ జాబితా

చిత్తూరు సిటీ: జిల్లాలో మొదలైన రేషనలైజేషన్ ప్రక్రియ దాదాపు చివరి దశకు చేరుకుంది. దీనికి సంబంధించిన ఫైల్‌ను ఆమోదం కోసం సోమవారం విద్యాశాఖ అధికారులు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయానికి పంపారు. రేషనలైజేషన్ ప్రక్రియలో చోటు చేసుకున్న మార్పుచేర్పుల ఫలితంగా కొత్తగా 200 మంది టీచర్ల బదిలీలు, ఇతర పాఠశాలల సర్దుబాటుకు అవకాశం ఏర్పడింది. ఈ మేరకు విద్యాశాఖ కమిషనరేట్ ఆమోదం తప్పనిసరి కావడంతో, విద్యాశాఖ యంత్రాంగం సంబంధిత ఫైలును అమరావతికి పంపింది. జిల్లాలో ఎనిమిదేళ్ళకు పైబడి ఒకేచోట పనిచేస్తున్న టీచర్లు 10,854 మంది ఉన్నారు. వీరందరూ బదిలీలకు అర్హులు కావడంతో పైనుంచి ఆమోదం వచ్చిన మూడు, నాలుగు రోజుల్లో విద్యాశాఖ సీరియారిటీ జాబితాను ప్రకటించనుంది. అనంతరం షెడ్యూల్ ప్రకటన, ఆపై అధికారులు కౌన్సెలింగ్ చేపట్టనున్నారు. ఈ మేరకు ఈనెల మూడవ తేదీలోగా సీనియారిటీ జాబితాను ప్రకటించి 5వతేదీలోగా కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకటించే అవకాశముంది. ఆపై 5 నుంచి 15వతేదీలోగా కౌన్సెలింగ్ కూడా ముగియనుంది. దీనిపై సోమవారం రాత్రి జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నేతలు ఇన్‌చార్జి డీఈవోను కలిసి చర్చించారు. రేషనలైజేషన్ ప్రక్రియ, సీనియారిటీ జాబితా కౌన్సెలింగ్ షెడ్యూల్, కౌన్సెలింగ్ ముగింపు విషయమ్మై మాట్లాడారు.

39కి చేరిన మూతపడే పాఠశాలల సంఖ్య

నిన్న మొన్నటి వరకు జిల్లాలో ఆరు పాఠశాలలు తప్ప మిగిలివన్నీ పనిచేస్తాయని విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు ప్రకటించారు. దీనికి సంబంధించి ఇప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలందలేదు. ఈ నేపథ్యంలో మూతపడే పాఠశాలల సంఖ్యను కలెక్టర్ 51 నుంచి 39 పాఠశాలలకు తగ్గించారు. ఈ మేరకు 8 ప్రాథమిక పాఠశాలలు, 28 ప్రాథమికోన్నత పాఠశాలలు, మూడు హైస్కూళ్లు మూతపడనున్నాయి.

రూ.150 కోట్లతో హార్టికల్చర్ క్లస్టర్ ఏర్పాటు: డీసీసీబీ చైర్మన్ అమాస



అధికారులతో చర్చిస్తున్న అమాస

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలోని పడమటిప్రాంతంలో వ్యవసాయ, వ్యవసాయేతర రంగాల అభివృద్ధి కోసం రూ.150 కోట్లతో హార్టికల్చర్ క్లస్టర్ ఏర్పాటుకు సంకల్పించినట్లు డీసీసీబీ చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి చెప్పారు. సోమవారం సాయంత్రం నగర డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో పలుశాఖల అధికారుల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని 76 సింగిల్‌విండోల ద్వారా రైతాంగానికి రుణ పరపతి కల్పిస్తానని, వసూలు బాధ్యత అధికారులే చూడాలని సూచించారు. పంటల దిగుబడులకు అనుగుణంగా మార్కెటింగ్ వసతి కల్పించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ధరల పతనంతో టమోటా రైతులు నష్టపోకుండా టమోటా కెచ్అప్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. డీఆర్‌డీఏ పీడీ రవిప్రకాష్‌రెడ్డి మదనపల్లె, తంబళ్ళపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాల పరిధిలో హార్టికల్చర్ ఏర్పాటుకు కలెక్టర్ ప్రద్యుమ్న నిర్ణయించారని చెప్పారు. డీసీసీబీ నిధులు సమకూర్చనుందనీ, ఇందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. పడమటి ప్రాంతాల్లో వ్యవసాయం, పట్టు, మత్స్య, ఉద్యాన పంటల సాగు పెంపు లక్ష్యంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఉద్యానశాఖ డీడీ సరస్వతి మాట్లాడుతూ తైవాన్‌రకం జామ పంట సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. ఎల్డీఎం రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ఐసీడీపీ ప్రాజెక్ట్-2కు ఎన్‌సీడీసీ రూ.235 కోట్లు నిధులు సమకూర్చనుందని చెప్పారు కార్యక్రమంలో ఏపీఎంఐపీ డీడీ విద్యాసాగర్, నాబార్డు డీడీ ప్రశాంత్ బాబు, డీసీవో శంకర్‌బాబు, సెరికల్చర్ ఏడీ సహిదాబేగం, డీసీవో రవి, వ్యవసాయశాఖ జేడీ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను బడికి పంపి తల్లి ఆత్మహత్య



అరుణ మృదేహం

వాల్మీకిపురం: పిల్లలను బడికి పంపి తల్లి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం వాల్మీకిపురంలో జరిగింది. పట్టణంలోని సీతారామ్ టాకీసు ఏరియాలో నివాసమున్న కుప్పయ్యస్వామి కుప్పం పంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఆయన భార్య అరుణ(35) టైలరింగ్ చేస్తూ ఇంట్లోనే ఉంటోంది. వీరికి తేజశ్రీ(12), హరీష్(10) పిల్లలు ఉన్నారు. పిల్లలిద్దరూ మదనపల్లె పట్టణంలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్నారు. సోమవారం ఉదయం కుప్పయ్యస్వామి డ్యూటీ నిమిత్తం కుప్పానికి వెళ్లగా అరుణ పిల్లలిద్దరినీ పాఠశాలకు పంపించింది. వారు పాఠశాల నుంచి తిరిగి వచ్చేసరికి ఇంట్లోనే ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పాఠశాల నుంచి తిరిగి వచ్చిన పిల్లలు తలుపు తట్టగా ఎంతసేపు తీకపోవడంతో కిటికీలో నుంచి చూశారు. దీంతో తల్లి ఫ్యానుకు వేలాడుతూ కనబడడంతో కేకలు వేశారు. వెంటనే చుట్టుపక్కల వారు వచ్చి తలుపు తీసేందుకు యత్నించగా రాలేదు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. సీఐ శ్రీధర్‌నాయుడు, ఎస్‌ఐ వెంకటేష్‌లు సంఘటనాస్థలం వద్దకు వచ్చి తలుపు బద్దలుకొట్టి లోనికి ప్రవేశించి ఫ్యానుకు వేలాడుతున్న అరుణను కిందికి దించారు. అప్పటికే ఆమె మృతి చెందడంతో మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తెల్లవారి పిల్లలను బడికి పంపిన తల్లి వారు తిరిగొచ్చేలోపే విగతజీవిగా పడి ఉండడంతో పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపించారు. కుటుంబంలో కలహాలవల్లే ఆత్మహత్య చేసుకుందని స్థానికులు చెబుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన

సింగిల్‌విండో అధ్యక్షుడి మృతి



వసంతహరినాయుడు (పాత చిత్రం)

పుత్తూరు రూరల్: ఈనెల 30న రోడ్డు ప్రమాదంలో గాయపడిన పరమేశ్వర మంగళం సింగిల్‌విండో అధ్యక్షుడు వసంత హరినాయుడు సోమవారం మృతి చెందారు. ఆదివారం పుత్తూరు నుంచి స్వగ్రామం కైలాసపురం వెళ్తుండగా ఆయన్ను మినీ బస్సు ఢీకొన్న విషయం విదితమే. ఈక్రమంలో ఆయనకు పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి స్విమ్స్‌కు తరలించారు. అక్కడినుంచి సోమవారం సాయంత్రం మెరుగైన వైద్యం కోసం హెలికాప్టర్‌లో చెన్నై అపోలో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్టు ఆయన సోదరుడు తరుణ్‌కుమార్ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు

శ్రీకాళహస్తి అర్బన్: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష విధించారు. చాన్ రోషన్ (33) అనే ఆటో డ్రైవర్‌కు 30 రోజుల జైలుశిక్ష, రూ.5 వేల జరిమానా పడినట్లు శ్రీకాళహస్తి రెండవ పట్టణ ఎస్‌ఐ భాస్కర్ నాయక్ తెలిపారు.ఆదివారం రాత్రి పూతలపట్టు-నాయుడుపేట రహదారిపై చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని సాలిపేటకు చెందిన చాన్ రోషన్ ఆటోలో 13 మంది ప్రయాణీకులను ఎక్కించుకుని వెళుతుండగా బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించారు.అతడు మద్యం సేవించినట్లు నమోదు కావడంతో కేసు నమోదు చేశారు. సోమవారం అతడిని శ్రీకాళహస్తి న్యాయస్థానంలో హాజరుపరచగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ నెల రోజుల జైలుశిక్ష, రూ.5 వేల జరిమానా విధించారు. అనంతరం అతడిని శ్రీకాళహస్తి ఉపకారాగారానికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. కాగా, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో చెంచుమునెయ్య (42) అనే ద్విచక్ర వాహనదారుడికి 15 రోజులు జైలుశిక్ష పడినట్లు శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ చిన్నగోవిందు తెలిపారు.మండలంలోని వేలవేడుకు చెందిన చెంచుమునెయ్య నాలుగు రోజుల క్రితం మద్యం సేవించి ద్విచక్రవాహనాన్ని నడుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. అతడిని న్యాయస్థానంలో హాజరు పరచగా శ్రీకాళహస్తి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ 15రోజులు జైలుశిక్ష విధించారు. దీంతో అతడిని శ్రీకాళహస్తి ఉపకాగారానికి తరలించి నట్లు సీఐ తెలిపారు.

సీకేబాబుపై హత్యాయత్నం కేసు 21కి వాయిదా

చిత్తూరు లీగల్: మాజీ ఎమ్మెల్యే సీకేబాబుపై జరిగిన హత్యాయత్నం కేసును ఈనెల 21వతేదీకి 9వకోర్టు జడ్జి కపర్థి వాయిదా వేశారు. 2007 డిసెంబర్,31న మాజీ ఎమ్మెల్యే సీకేబాబు నగర సాయిబాబా ఆలయం వెళ్లేందుకు కారులో బయలుదేరారు. స్థానిక కణ్ణన్ కళ్యాణ మండపం వద్ద ఉన్న కల్వర్టు దాటుతుండగా మందుపాతర పేలింది. ఈ ఘటనలో ఆయన గన్‌మ్యాన్ సురేంద్ర చనిపోగా, మిగిలిన వారు గాయపడ్డారు. ఈ ఘటనపై వన్‌టౌన్ పోలీసులు చింటూ, కటారి మోహన్, కటారి ప్రవీణ్‌తో పాటు మరో 14 మందిపై కేసు నమోదు చేశారు.ఈ కేసుకు సంబంధించిన సాక్షుల విచారణ గతనెల 5 నుంచి జరుగుతోంది. ఇందులో భాగంగా సోమవారం డీఎస్పీ రవిమనోహరాచారి, వేలిముద్ర నిపుణులు సోమశేఖర్ రెడ్డి సాక్ష్యం చెప్పాల్సి ఉన్నా, వారు గైర్హాజరయ్యారు. దీంతో కేసును ఈనెల 21కి వాయిదా వేస్తున్నట్లు జడ్జి కపర్థి తెలిపారు. కాగా, కేసులో నిందితుడిగా విచారణ ఎదుర్కొంటూ, చిత్తూరు సబ్‌జైలులో ఉన్న చింటూను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జడ్జి విచారించారు.

సీపీఎం నేత రాఘవులు, ఎమ్మెల్సీ యండపల్లె సహా

43 మందిపై కేసుల నమోదు

చిత్తూరు టౌన్: సమస్యల పరిష్కారం కోరుతూ ముందస్తు అనుమతి లేకుండా కలెక్టరేట్ వద్ద ధర్నా, రాస్తారోకో చేపట్టిన ఘటనలో సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు,ఎమ్మెల్సీ యండపల్లె శ్రీనివాసులు రెడ్డి సహా 43 మందిపై టూటౌన్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈనెల 22వతేదీ సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి జరిగిన విషయం విదితమే. ఇందులో ఎమ్మెల్సీతోపాటు సీపీఎం, పలుసంఘాల నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం చెన్నై-బెంగళూరు జాతీయ రహదారిలో బైఠాయించి రాస్తారోకో చేశారు. దీంతో ఇటు ట్రాఫిక్‌జాం అవడంతో పాటు అటు ఉద్రిక్త పరిస్థితులూ నెలకొన్నాయి. దీనిపై సీపీఎం నేతలు రాఘవులు, ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి,నాయకులు మురళి, చైతన్య తదితర 43 మందిపై సెక్షన్-341,సెక్షన్-143 రెడ్ విత్-149 ఐపీసీ కింద కేసులు నమోదు చేసినట్లు సీఐ వెంకటప్ప తెలిపారు.

విద్యుదాఘాతంతో ఉద్యోగి మృతి



మృతిచెందిన సుందరరావు

మదనపల్లె అర్బన్: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. మదనపల్లె పట్టణం శేషప్పతోటకు చెందిన సుందరరావు (50)ప్రైవేటు ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. సోమవారం ఇంట్లో విద్యుత్ సరఫరా కాకపోవడంతో సరిచేస్తుండగా షాక్‌కు గురై కిందపడిపోయాడు. కుటుంబీకులు బాధితుని చికిత్స నిమిత్తం ఆటోలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సుందర్‌రావును పరీక్షించిన వైద్యులు మార్గమధ్యంలో మృతి చెందినట్లు నిర్ధారణ చేశారు. కాగా సుందర్‌రావుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఈ ఘటనతో బాధిత కుటుంబంలో తీరని విషాదం అలుముకుంది.

పసివాడి కోసం వచ్చిన అమ్మమ్మ

- తిరుమలలో వదిలేసింది నాయనమ్మ!
- చిన్నారికి ఆరోగ్యం సరిగా లేకపోవడమే కారణమా?



సుమతితో మాట్లాడుతున్న సీఐ వెంకటరవి

తిరుమల: తిరుమలలో ఆదివారం వేకువజామున ఓ పసివాడిని గుర్తు తెలియని వ్యక్తులు వదిలిపెట్టి వెళ్లిన విషయం తెలిసిందే. టీవీ ఛానళ్ల ద్వారా చిన్నారిని గుర్తించిన అమ్మమ్మ సుమతి తిరుమలకు వచ్చారు. ఆ చిన్నారి తన కుమార్తె జయంతి బిడ్డ అని కన్నీరుమున్నీరయ్యారు. సుమతి కథనం మేరకు.. వేలూరు జిల్లా ఆంబూర్‌కు సమీపంలోని పనాగాటేర్‌కు చెందిన అరుల్, తిరుపత్తూరుకు చెందిన జయంతి ప్రేమించుకుని పెద్దలు కాదంటున్నా పెళ్లి చేసుకున్నారు. వీరికి 2015 ఆగస్టులో రోహిత్ అనే బాబు పుట్టాడు. అప్పటికే జయంతి మూర్ఛవ్యాధితో ఇబ్బంది పడుతోంది. బిడ్డ పుట్టిన 15 రోజుల్లోనే ఆమె అనారోగ్యంతో మరణించింది. అప్పటి నుంచి రోహిత్‌ను సుమతి పెంచుతోంది. సుమారు ఏడాదిన్నర తర్వాత రోహిత్‌కు కూడా మూర్ఛ వ్యాధి ఉన్నట్టు తేలింది.దీంతోపాటు జలుబు, జ్వరం తరచూ వస్తుండటంతో మందులు వాడాల్సి వచ్చేది. 20 రోజుల కిందట సుమతికి ఆరోగ్యం సరిగా లేకపోవటంతో రోహిత్‌ను తండ్రి అరుల్‌కు అప్పగించింది. ఆ తర్వాత రోహిత్‌ను గుర్తుతెలియని వ్యక్తులు తిరుమలలో వదిలిపెట్టి వెళ్లిన విషయాన్ని టీవీ చానళ్లలో చూసి ఆందోళన చెందారు. వెంటనే బయల్దేరి తిరుమలకు వచ్చారు.సీఐ వెంకటరవిని కలిసి విషయం తెలిపారు. సీసీ కెమెరా ఫుటేజ్‌లో బాబును వదిలిపెట్టి వెళుతున్నది బిడ్డ నాయనమ్మ లక్ష్మిగా సుమతి గుర్తించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

వాహనాలతోపాటు ఎర్రచందనం స్వాధీనం

- ఏడుగురు కూలీల అరెస్టు



నిందితులను చూపుతున్న పోలీసులు

భాకరాపేట: వాహనాలు సహా ఎర్రచందనం స్వాధీనం చేసుకుని ఏడుగురు కూలీలను అరెస్టు చేసినట్లు పీలేరు రూరల్ సీఐ మహేశ్వర్ తెలిపారు. ఆదివారం రాత్రి అందిన సమాచారం మేరకు సోమవారం మధ్యాహ్నం చిన్నగొట్టిగల్లు మండలం దేవరకొండ తుమ్మచేనుపల్లె రోడ్డులో వస్తున్న కారును ఆపి తనిఖీచేయగా అందులో అక్రమ రవాణాకు ఎర్రచందనం తీసుకెళుతున్నట్లు గుర్తించామన్నారు. కారులో ఉన్న ఐదుగురితో పాటు వెనుక వైపున రెండు ద్విచక్ర వాహనాల్లో వెళుతున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అరెస్టయిన వారు బెంగుళూరుకు చెందిన నాసీర్‌హుస్సేన్, ఖాజాహుస్సేన్, ఎర్రావారిపాళెంకు చెందిన చాంద్‌బాషా, సోమలకు చెందిన మునిరాజా, ఎర్రప్ప,షేక్‌షాకీర్, చంద్ర ఉన్నారని చెప్పారు. వీరి వద్దనుంచి 97 కిలోల ఆరు ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కారు, రెండు ద్విచక్రవాహనాలతో సహా ఎర్రచందనం రూ.10లక్షల విలువ చేస్తుందని తెలిపారు. ఈ దాడిలో భాకరాపేట ఎస్‌ఐ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది, సీపీవోలు పాల్గొన్నారు.

పాముకాటుతో బాలిక మృతి





జలజాక్షి మృతదేహంవద్ద విలపిస్తున్న అవ్వ రమణమ్మ, తండ్రి రఘునాథ్ - జలజాక్షి (ఫైల్‌ఫొటో)

కలకడ: పాముకాటుతో బాలిక మృతి చెందిన సంఘటన కలకడ మండలం కదిరాయచెరువు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన రఘునాథ్, అంబిక దంపతుల కుమార్తె జలజాక్షి(6) తల్లిదండ్రులతో కలసి ఆదివారం రాత్రి ఇంటి వరండాలో పడుకుంది. ఈ సందర్భంగా జలజాక్షిని నాగుపాము కాటువేసింది. గమనించిన తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం మదనపల్లెకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. జలజాక్షి గుర్రంకొండలోని స్మార్ట్ స్కూల్లో యూకేజీ చదువుతోంది. కొంతకాలం క్రితం రఘునాథ్ కుమారుడు భార్గవ్ ఆటో ఢీకొని మృతిచెందాడు. కుమారుడు, కుమార్తె ఇద్దరూ మృత్యువాత పడడంతో తల్లిదండ్రులు, గ్రామస్థులు కన్నీటిపర్వంతమయ్యారు. సర్పంచు అనంతమ్మ, రాజేశ్వరి రూ.2వేల ఆర్థిక సాయం చేశారు. కరస్పాండెంట్ శేషాద్రినాయుడు, జడ్పీటీసీ తిరుపతినాయుడు, మద్దిపట్ల వెంకట్రమణనాయుడు, పురుషోత్తంనాయుడు, సర్పంచు హరిబాబుచౌదరి, ఉపాధ్యాయులు చిన్నారి మృతదేహానికి నివాళులర్పించారు.

నారా బ్రాహ్మణికి సన్మానం

యాదమరి: మండల పరిధిలోని కీనాటంపల్లెలో ఇటీవల ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా మినరల్ వాటర్‌ప్లాంట్ మంజూరైన విషయం విదితమే. కాగా, హెరిటేజ్ సంస్థ 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం చంద్రగిరి మండలం కాశిపెంట్లకు నారా బ్రాహ్మణి వచ్చారు. ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి రావాలని కీనాటంపల్లె గ్రామస్థులు కోరగా, ఆమె అంగీకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, హరినాయుడు, ప్రముఖులు అమరనాథ నాయుడు, తులసి, రాజేంద్ర నాయుడు పాల్గొన్నారు.



నారా బ్రాహ్మణితో గ్రామస్థులు

జీడీనెల్లూరు అభివృద్ధికి కృషి: ఎంపీ

గంగాధరనెల్లూరు: పార్లమెంట్ నిధుల మంజూరులో గంగాధరనెల్లూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రాధాన్యత ఇస్తానని ఎంపీ శివప్రసాద్ అన్నారు. ఎంపీ ల్యాడ్స్‌తో మండలంలోని కె.వెంకటాపురం, సిద్దేశ్వరకోండలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్లను ఆయన సోమవారం ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎంపీగా తాను, ఎమ్మెల్యేగా నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ గెలుస్తామని జోస్యం పలికారు. హరికృష్ణ మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి పనుల్లో ఎంపీ సహకారం ఎంతో అవసరమని అన్నారు. 100-గొల్లపల్లె వద్ద బస్‌షెల్టర్ నిర్మాణం, విజలం పంచాయతీలో చెత్త తరలింపునకు ట్రాక్టర్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యర్రగుంట్ల కృష్ణమనాయుడు, వెంకటేష్, దేవసుందరం, కరుణాకర్ ఆచారి, అనురాధ, ప్రకాష్ నాయుడు, బాలచంద్రారెడ్డి, దేవరాజులు, ప్రకాష్‌రెడ్డి, దేవరాజులురెడ్డి, తులసిరెడ్డి, నగేష్, కుట్టి పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎంపీ శివప్రసాద్

ప్రతి విద్యార్థి ఓ మొక్క నాటాలి: హెచ్ఎం



మొక్కలు నాటుతున్న హెచ్ఎం, హెచ్‌పీసీఎల్ ప్రతినిధులు

ఐరాల(కాణిపాకం): ప్రతి విద్యార్థి ఓ మొక్క నాటి సంరక్షించాలని ప్రధానోపాధ్యాయుడు దామోదర్‌నాయుడు అన్నారు. సోమవారం కాణిపాకం జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మొక్కలు నాటిన ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల కోసం మరుగుదొడ్ల నిర్మాణానికి హెచ్‌పీసీఎల్ ప్రతినిధులు హామీ ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు జామిట్రీ బాక్సులను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదన్‌రావు, బిల్డింగ్ కమిటీ చైర్మన్ మోహన్‌రెడ్డి, హెచ్‌పీసీఎల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ జీవన్‌కే చైతన్య, పీఆర్వో మోహన్ రామలింగం, దామోదరాచారి తదితరులు పాల్గొన్నారు.

వాహన రికార్డులతో యజమానులు రండి

పాలసముద్రం: పోలీసుల తనిఖీల్లో పట్టుబడిన వాహనాలకు సంబంధించి ఆయా యజమానులు ఒరిజినల్ రికార్డులను తీసుకు రావాలని ఎస్ఐ వెంకటేశులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు పది ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నామని, యజమానులు స్పందించకుంటే వేలం నిర్వహిస్తామని తెలిపారు.

మహిళపై బంధువుల దాడి

యాదమరి: మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లెకు చెందిన నవనీతమ్మపై ఆదివారం రాత్రి సమీప బంధువులు దాడి చేశారు. బాధితురాలి వివరాల మేరకు.. కుటుంబ సమస్యలతో తన బావ ఆయన కుటుంబ సభ్యులు దాడి చేశారని నవనీతమ్మ ఆరోపించింది. తీవ్రగాయాలైన బాధితురాలు చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ రఘుపతినాయుడు వివరించారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో ప్రాణాంతక వ్యాధుల దూరం

పెనుమూరు: మండలకేంద్రంలో సోమవారం ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీపై వైద్యాధికారులు, విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ మంగళవారం నుంచి సెప్టెంబరు 8వతేదీ వరకు ఎంఆర్ వ్యాక్సినేషన్ జరుగుతుందని చెప్పారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచామని చెప్పారు. కార్యక్రమంలో పీహెచ్‌సీడీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

యాదమరిలో: రెండు ప్రాణాంతక వ్యాధుల నిర్మూలన లక్ష్యంగా ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్లు తనూజ, రాజన్న తెలిపారు. యాదమరి, మాదిరెడ్డిపల్లెలో జరిగిన అవగాహన ర్యాలీలో ఎంఈవో జయప్రకాష్, సర్పంచ్ అమలనాథన్ తదితరులు పాల్గొన్నారు.

తవణంపల్లెలో: ప్రతి బిడ్డకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించి తట్టు, రుబెల్లాను తరిమి వేయాలని ఎంపీపీ సరళకుమారి అన్నారు. మండలకేంద్రంలో జరిగిన ర్యాలీలో ఆమె మాట్లాడుతూ మంగళవారం నుంచి అన్ని పాఠశాలల్లో వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటేష్‌చౌదరి, ఎంపీడీవో రవికుమార్, వైద్యాధికారి దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

పూతలపట్టులో: ఎంఆర్ వ్యాక్సిన్ ను పిల్లలకు తల్లిదండ్రులు తప్పక వేయించాలని పీహెచ్‌సీ డాక్టర్ పద్మజ తెలిపారు. మండలకేంద్రంలో జరిగిన ర్యాలీలో వైద్య సిబ్బంది వరలక్ష్మి, మునిరత్నం, మోహన్‌శెట్టి, చిన్నమ్మ, సుజాత, సురేఖ, నాగభూషణం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐరాలలో: ప్రతి చిన్నారికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించి మీజిల్, రుబెల్లా వ్యాధుల నుంచి రక్షించాలని డాక్టర్ లీల అన్నారు. సోమవారం మండలకేంద్రంలో జరిగిన ర్యాలీలో కాణిపాకం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

గుడిపాలలో: స్థానిక పీహెచ్ సీ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ లావణ్య, విశ్రాంత ఎంఈవో శంకర్, వైద్య సిబ్బంది వెంకటరామరాజు, ద్రాక్షాయణి, శాంతి పాల్గొన్నారు.

పాలసముద్రంలో: ఎంఆర్ వ్యాక్సిన్‌పై మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ జరిగింది. డాక్టర్ వినాయకబాబు మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్లున్న ప్రతిఒక్కరికీ వ్యాక్సిన్ అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు చంద్రమ్మ, లత, కామాక్షి, శ్రీలత, మురళి పాల్గొన్నారు.





పాలసముద్రం, తవణంపల్లెల్లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు

ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

పూతలపట్టు: బియ్యం కార్డులు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని పలువురు యానాదులు కోరారు. సోమవారం తహసీల్దార్ సుధాకరయ్యను కలిసి మాట్లాడుతూ.. మిట్టపాళ్యం యానాదికాలనీలో 16 కుటుంబాలు నివసిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు ప్రభుత్వం తమకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని వాపోయారు. భూములు, గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయిఆదుకోవాలని కోరారు. దీంతో సిబ్బందితో సర్వే చేయించి న్యాయం చేస్తానని తహసీల్దార్ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన వీఆర్వోల సమావేశంలో మాట్లాడుతూ.. మండలంలో నిరుపేద ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం భూములు పంపిణీ చేస్తోందన్నారు. సర్వే చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐలు మహేశ్వరి, దేవి తదితరులు పాల్గొన్నారు.



యానాదులతో మాట్లాడుతున్న తహసీల్దార్ సుధాకరయ్య

భూముల కొనుగోలుకు ఆర్థికసాయం

తవణంపల్లె: ఎస్సీ మహిళల కోసం భూముల కొనుగోలుకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తున్నట్లు తహసీల్దార్ వరలక్ష్మి తెలిపారు. సోమవారం జరిగిన స్థానిక సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కుటుంబానికి రూ.15 లక్షల విలువైన యూనిట్ అందజేస్తున్నామన్నారు. ఈ మేరకు రెండు పంటలు పండే ఎకరం మాగాణి లేదా రూ.12 లక్షలతో ఒక పంట పండే రెండెకరాల మాగాణి లేదా రూ.9 లక్షల విలువైన మూడెకరాల మెట్ట కొనుగోలు చేసి ఇస్తామన్నారు. భూముల కొనుగోలులో 75 శాతం ప్రభుత్వం సబ్సిడీ, 20 శాతం రుణం, 5 శాతం లబ్ధిదారుల వాటాగా చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. ఓసీ, బీసీ, మైనార్టీలు తమ భూములను ఎస్సీలకు విక్రయించడానికి ముందుకు వస్తే మండల కమిటీ ద్వారా ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని చెప్పారు.

లావణ్యకుమార్ సేవలు మరువలేనివి

యాదమరి: వీఆర్వో లావణ్యకుమార్ సేవలు మరువలేనివని జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు విజయసింహారెడ్డి అన్నారు. పదవీ విరమణ చేసిన లావణ్యకుమార్ సన్మాన కార్యక్రమం సోమవారం మండలకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ రెడ్డెప్ప మాట్లాడుతూ లావణ్యకుమార్ ప్రజలకు అంకితభావంతో సేవ చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



లావణ్యకుమార్‌కు సన్మానం

ఆదర్శప్రాయుడు మొగీశ్వరన్

ఉపాధ్యాయులందరికీ ఆదర్శప్రాయుడు మొగీశ్వరన్ అని ఎంఈవో జయప్రకాష్ అన్నారు. పి.గొల్లపల్లె సీఆర్‌సీలో దళవాయిపల్లె ఎంపీయూపీ స్కూల్ టీచర్ మొగీశ్వరన్ పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో హెచ్ఎంలు కనకాచారి, మునీశ్వరయ్య, ఉపాధ్యాయులు శేఖర్, హరికృష్ణ, హిమబిందు, రజనీదేవి తదితరులు పాల్గొన్నారు.



మొగీశ్వరన్‌ను సన్మానిస్తున్న ఎంఈవో జయప్రకాష్

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	డీజే
దేవి	నిన్నుకోరి
గురునాథ	ఫిదా
ఎంఎస్ఆర్	వాసుకి
విజయలక్ష్మి	గౌతమ్‌నంద
చాణక్య	విక్రమ్‌వేదా(త)
వెంకటేశ్వర	నిబునన్(త)
ఆనంద్	దండుపాళ్యం-2(త)

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎంపీపీ

పాకాల: ప్రభుత్వ సంక్షేమ పథకాలు మండలంలోని అర్హులందరికీ అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీపీ చాముండేశ్వరి కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె కొమ్మెపల్లెలో తాగునీటి బోరు మరమ్మతులకు గుర్రైనా అధికారులు పట్టించుకోవడం లేదని సర్పంచ్ లక్ష్మీసుధ వాపోయారు. ఓబులశెట్టివారిపల్లె పంచాయతీ పరిధిలో జరిగిన ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగాయని సభ దృష్టికి తెచ్చారు. సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపీటీసీ గురుమూర్తి చెప్పారు. సమావేశంలో జడ్పీటీసీ సురేష్ చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బాలశంకర, ఎంపీడీవో అమరనాథ, తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎంపీపీ చాముండేశ్వరి

విద్యార్థులకు బోధన సామగ్రి వితరణ

పాకాల: స్థానిక ఎస్వీఎస్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పి.కొత్తకోట జడ్పీహైస్కూల్ ఉపాధ్యాయుడు కె.ఎన్.తులసీరామన్ సోమవారం బోధన సామగ్రిని వితరణగా అందజేశారు. మొత్తం 85 మంది చిన్నారులకు పలకలు, బలపాలు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.లక్ష్మయ్య, బీజేపీ నాయకులు గుండ్లపల్లె ఆంజనేయులు, అరుళ్‌సెల్వి, ఉపాధ్యాయులు విజయసాయి లక్ష్మి, రాధిక, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.



సరోజమ్మ సేవలు మరువలేనివి


సరోజమ్మకు సన్మానం

చిత్తూరు క్రైం: సరోజమ్మ సేవలు మరువలేనివని అటవీశాఖ పశ్చిమ విభాగ డీఆర్వో మోహన్ కుమార్ అన్నారు. సోమవారం వెస్ట్ డీఎఫ్‌వో కార్యాలయ ఆఫీస్ సబార్డినేట్ సరోజమ్మ పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది ఆమెను సన్మానించి పదవీ విరమణ చెందిన ఎఫ్‌బీవో రామచంద్రకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వోలు వేణుగోపాల్‌బాబు, మాధవరావు, కాలప్పనాయుడు, సిబ్బంది సుశీల, లోకనాథబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరే ఇద్దరు

మార్కెటింగ్ శాఖలో 155 పోస్టుల ఖాళీ

భర్తీకి చొరవ చూపని పాలకవర్గాలు

చిత్తూరు లీగల్: బదిలీల పుణ్యమాని జిల్లా మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో ఇద్దరే మిగిలారు. ఇప్పటికే ఏళ్ల తరబడి పోస్టులు భర్తీ కాక ఇబ్బందులు పడుతుంటే, గోరుచుట్టుపై రోకలిపోటులా బదిలీలు మారాయి. జిల్లా మార్కెటింగ్ శాఖ పరిధిలో చిత్తూరు, శ్రీకాళహస్తి, మదనపల్లె, పుంగనూరు, వాల్మీకిపురం, పీలేరు, తొట్టంబేడు, పుత్తూరు, పలమనేరు, ములకలచెరువు, పాకాల, తిరుచానూరు, నాగలాపురం, బంగారుపాళ్యం, నగరి, సోమల, కుప్పం, వేపంజేరి, రొంపిచెర్ల తదితర ప్రాంతాల్లో మార్కెట్ కమిటీలు ఉన్నాయి. ఈ కమిటీలకు సంబంధించిన పరిపాలన అంతా ఈ కార్యాలయం ద్వారానే జరుగుతుంది. అయితే అన్ని కమిటీ కార్యాలయాల్లో 155 పోస్టులు భర్తీ కావాల్సి ఉంది. ఈ విషయమై ప్రభుత్వం స్పందించక పోవడంతో అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోంది. జిల్లా మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో 14 మంది ఉద్యోగులు ఉండాల్సి ఉంది. అయితే పది పోస్టులు ఏళ్ళ తరబడిగా ఖాళీగా ఉండడంతో, నలుగురితో నెట్టుకొస్తున్నారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో ఇద్దరు బదిలీపై వెళ్లగా, సీనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ మాత్రమే మిగిలారు. ఇందులో మార్కెటింగ్ శాఖ ఏడీగా వున్న గోపి గుంటూరుకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో జిల్లా మార్కెట్ కమిటీ కార్యాలయ సెక్రటరీ ఇందుమతిని ఇన్‌ఛార్జి ఏడీగా నియమించారు. ఇక సీనియర్ మార్కెటింగ్ అసిస్టెంట్ హేమంతX బదిలీపై వెళ్లినా భర్తీ కాలేదు. దీంతో 14 మంది చేయాల్సిన పనిని ఇద్దరు అసిస్టెంట్లు చూస్తున్నారు. జిల్లాలోని 19 మార్కెట్ కమిటీల్లో 251 మంది ఉద్యోగులు పనిచేయాల్సి ఉంది. ప్రస్తుతం 96 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. మిగిలిన 155 పోస్టులు ఏళ్ళ తరబడి ఖాళీగా ఉండడంతో అభివృద్ధి పనులు సక్రమంగా జరగడం లేదు. పరిస్థితి చేయిదాటుతున్నా ఈ విషయమై మార్కెట్ కమిటీల పాలకవర్గాలు, ఉన్నతాధికారులు పోస్టుల భర్తీపై చొరవ చూపడం లేదు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి మార్కెటింగ్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది.

పదోన్నతుల తర్వాతే బదిలీలు చేపట్టాలి

చిత్తూరు సిటీ: అప్‌గ్రేడ్ అయిన భాషాపండితులకు పదోన్నతులు కల్పించిన తర్వాతే టీచర్ల బదిలీలు చేపట్టాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొడ్డా ఉమామహేశ్వర్, సిబ్బాల కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సంఘ నాయకులు ఇన్‌చార్జి డీఈవోను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదోన్నతులు కల్పించకుండా బదిలీలు చేపడితే ఖాళీలు లేక భాషా పండితులు డీఈవో పూల్‌లోనే ఉండే అవకాశముందన్నారు. ఇతర జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొందనీ, సమస్య పరిష్కరిస్తే ఉపాధ్యాయుల సమస్య తీరుతుందని తెలిపారు. బదిలీకి దరఖాస్తు చేసుకున్న జాబితాలో చివరనున్న టీచర్లకూ న్యాయం జరుగుతుందని వివరించారు. ఉన్నత పాఠశాలల్లో తెలుగు, హిందీ, ఉర్దూ తదితర 1450 మంది భాషాపండితుల పోస్టులను ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేస్తూ జీవో జారీచేసిందని గుర్తుచేశారు. అప్‌గ్రేడ్ అయిన పోస్టులను భాషా పండితులతోనే భర్తీ చేయాలని పేర్కొనట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘ జిల్లా సహాధ్యక్షురాలు వైదేహి, నాయకులు దామోదరయ్య, కృష్ణమూర్తి, తేజోవతి తదితరులు పాల్గొన్నారు.


ఇన్‌చార్జి డీఈవోకు నాయకుల వినతి

గ్రీవెన్స్‌సెల్ అర్జీలకు సత్వరం పరిష్కారం

అధికారులకు కలెక్టర్ ఆదేశం

చిత్తూరు రూరల్: జిల్లా నలుమూలల నుంచి వచ్చే బాధితులిచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో 'మీకోసం' కార్యక్రమం ముగిసిన తర్వాత ఆయన అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు గ్రీవెXన్సెల్‌కు 4257 అర్జీలందాయని గుర్తుచేశారు. గత వారం కుప్పం పర్యటనకు వచ్చిన సీఎంకు 918 అర్జీలు అందాయని చెప్పారు. కాగా, 'మీకోసం' కార్యక్రమ అర్జీలకు సంబంధించి ప్రత్యేకంగా తహసీల్దార్‌ను నియమించామనీ, సందేహాలుంటే సంప్రదించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాల నివేదికను ప్రతివారం డీఆర్‌వోకు అందజేయాలని పేర్కొన్నారు. సమావేశంలో జేసీ పీఎస్ గిరీషా, శిక్షణా కలెక్టర్ కీర్తి చేకూరి, డీఆర్‌వో రజియాబేగం, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

ఐరాల: తప్పిపోయిన బాలుడిని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. వివరాలివీ.. చిత్తూరు సంతపేట సమీపంలోని ఇందిరానగర్‌కు చెందిన దినేష్‌కుమార్ స్థానిక ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నాడు. సోమవారం పాఠశాలకు బయలుదేరిన విద్యార్థి ఆపై నేరుగా కాణిపాకం చేరుకున్నాడు. మణికంఠేశ్వర స్వామి ఆలయం వద్ద ఏడుస్తూ ఉన్న దినేష్‌ను ట్యాక్సీ డ్రైవర్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వివరాలు తెలుసుకున్న ఏఎస్‌ఐ బాలుడి తల్లిదండ్రులను పిలిపించారు. కాణిపాకం ఎలా వచ్చావని అని అడిగితే దినేష్ పొంతనలేని సమాధానం చెప్పినట్లు పోలీసులు వివరించారు.

అంకితభావంతో పనిచేస్తేనే ఉద్యోగులకు గుర్తింపు

గంగాధరనెల్లూరు: అంకితభావంతో పనిచేస్తే ఉద్యోగులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని తహసీల్దార్ సుశీల, డీటీ చంద్రబాబు అన్నారు. సోమవారం ఆఫీసు సబార్డినేట్ శేషాచలపతిరెడ్డి పదవీ విరమణ కార్యక్రమం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో జరిగింది. కార్యక్రమంలో సివిల్ సప్లయీస్ డీటీ మోహన్ సుబ్రహ్మణ్యం, ఆర్ఐలు చంద్రశేఖర్, బాబు, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు ధరణీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుడిపాలలో: పదవీ విరమణ చెందిన మండల సివిల్ సప్లయీస్ డీటీ రాజేంద్రన్‌కు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ బెన్నిరాజ్ మాట్లాడుతూ రాజేంద్రనX మండల ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం మండల డీలర్లు, వీఆర్వోలు ఆయన్ను దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో డీటీ కుప్పయ్య, వీఆర్వోల సంఘం అధ్యక్షుడు రవిచంద్ర, ఉద్యోగ సంఘ నాయకులు విజయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు బత్తిరెడ్డి పదవీ విరమణ కార్యక్రమం సోమవారం మండలకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ యండపల్లె శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా బత్తిరెడ్డి 34 ఏళ్లపాటు విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. 13 ఏళ్లపాటు పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంకితభావంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారన్నారు. అనంతరం ఎమ్మెల్సీతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు బత్తిరెడ్డి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో హెచXఎంలు కె.చంద్రశేఖర్ నాయుడు, కె.జి.జయరాం, కె.చెంగయ్య, కె.పట్టాభిరెడ్డి, డి.మునస్వామి, టి.రామచంద్రరెడ్డి, ఎస్‌కె.ప్రసాద్, దామోదరరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజేంద్రనాయుడు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూల్లో వేము విద్యార్థుల ప్రతిభ

పూతలపట్టు: మండలంలోని వేము కళాశాలలో సోమవారం జరిగిన ప్రాంగణ ఎంపికల్లో ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఆ కళాశాల ఛైర్మన్ కె.చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ బహుళజాతి సంస్థ జి.జి.కె. టెక్నాలజీస్‌లో ఉద్యోగులా పొందినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికల నిర్వహణతో విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు వివరించారు. ప్లేస్‌మెంట్ డైరెక్టర్ ఎన్.వి.సురేంద్రబాబు మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికల్లో ఈసీఈకి చెందిన జ్యోత్స్న, సీఎస్‌ఈకి చెందిన హేమలత, సరిత ప్రతిభ చూపి జి.జి.కెలో ఉపాధి పొందారన్నారు. వీరికి రూ.3.5 లక్షల వార్షిక వేతనం అందుతుందని ప్రిన్సిపాల్ ఓబులేశు వివరించారు.


జి.జి.కె. టెక్నాలజీస్‌కి ఎంపికైన వేము కళాశాల విద్యార్థులు

సమస్యల పరిష్కారానికి కృషి: మేయర్


అర్జీల వివరాలను పరిశీలిస్తున్న మేయర్ హేమలత

చిత్తూరు రూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నట్లు మేయర్ కటారి హేమలత పేర్కొన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్‌హాలులో గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పింఛన్లు, రేషన్‌కార్డులు, ఇటి నిర్మాణాలకు సంబంధించి అధికంగా అర్జీలు అందాయన్నారు. తమ దృష్టికి వచ్చిన అర్జీలను శాఖల వారీగా కేటాయించి త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రవి, టీపీవో నాగేంద్ర, మేనేజర్ తులసీరాం, డీఈ విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాతబస్టాండ్‌లో దుకాణాల కూల్చివేత


పాతబస్టాండ్‌లోని దుకాణాలను కూల్చేస్తున్న కార్పొరేషనX సిబ్బంది

చిత్తూరు రూరల్: నగర పాతబస్టాండ్ స్థలంలో మల్టీప్లెక్స్ నిర్మించేందుకు నగరపాలక సంస్థ సంకల్పించిన విషయం విదితమే. ఇందులో భాగంగా బహుళ అంతస్థుల నిర్మాణం కోసం సోమవారం బస్టాండ్‌లోని పాత భవనాల కూల్చివేత పనులను ప్రారంభించారు. రూ.కోట్ల ఖర్చుతో చేపట్టే పనులకు సంబంధించి వారం రోజులుగా టీపీవో నాగేంద్ర ఆధ్వర్యంలో సిబ్బంది చర్యలు చేపట్టారు. నోటీసులు జారీ చేసి దుకాణాలను ఖాళీ చేయిస్తున్నారు. స్వచ్ఛందంగా ఖాళీ చేసిన షెడ్లను తొలగించామనీ, త్వరలో పూర్తి స్థాయిలో దుకాణాలను కూల్చివేస్తామని టీపీవో తెలిపారు.

రేపు కోదండరామాలయ కుంభాభిషేకం

చిత్తూరు కల్చరల్: నగర రంగాచారి వీధిలో నూతనంగా నిర్మించిన కోదండరామాలయంలో బుధవారం కుంభాభిషేకం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా, సోమవారం సాయంత్రం ఆలయంలో విఘ్నేశ్వర పూజ, రక్షాబంధనం, స్వస్తివాచకం, కలశ ప్రతిష్ఠ, వాస్తుపూజ, వాస్తుహోమం, వాస్తు బలి పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం విఘ్నేశ్వరపూజ, కలశ ఆవానం, ప్రాణప్రతిష్ట, గణపతి హోమం, రామరక్ష, నవగ్రహా, అష్టదిక్పాలక హోమం నిర్వహించనున్నారు. సాయంత్రం విశేష తిరుమంజనం, నాడీ సంధానం, శ్రీరామరక్ష, లక్ష్మీహోమం, రాత్రి విగ్రహా అష్టదిగ్బంధన ప్రతిష్ఠ జరగనుంది. బుధవారం గోపూజ, విశ్వరూప సందర్శనం, విష్ణు సహస్రనామ పారాయణం, సూక్త పారాయణం, వేదపారాయణం, సుదర్శన, శ్రీరామ, ఆంజనేయ హోమం, సాయంత్రం 6.30 గంటల నుంచి మహాకుంభాభిషేకం ప్రారంభం కానుందని నిర్వాహకులు వివరించారు.

ముక్కంటి క్షేత్రంలో
మాస్టర్‌ప్లాన్ వేగవంతం

● శివసదన్ కు అన్నదాన సత్రం మార్పు
● ఆలయ భూముల్లో నిర్మాణాలకు నామమాత్రపు ధర వసూలు
● ధర్మకర్తలమండలి తీర్మానం



సమావేశంలో పాల్గొన్న గురవయ్యనాయుడు, భ్రమరాంబ తదితరులు

శ్రీకాళహస్తి: ముక్కంటి క్షేత్రంలో మాస్టర్‌ప్లాన్ పనులు వేగవంతం చేయాలని ధర్మకర్తల మండలి తీర్మానించింది. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన భవనంలో సోమవారం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్య నాయుడు, ఈవో భ్రమరాంబ ఆధ్వర్యంలో మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీకాళహస్తి క్షేత్రానికి వచ్చే భక్తుల సంఖ్య భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశముందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యార్థం మాస్టర్‌ప్లాన్ అమలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ పనులను వేగవంతం చేయడానికి కలెక్టర్ ప్రద్యుమ్న త్వరలోనే శ్రీకాళహస్తికి వచ్చి పరిశీలిస్తారని తెలిపారు. మాస్టర్‌ప్లాన్ అమలుకు స్థానికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మాస్టర్‌ప్లాన్ బాధితులకు న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు. కాగా, ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న అన్నదాన సత్రాన్ని త్వరలోనే టూరిస్టు బస్టాండు ప్రాంగణంలోని శివసదన్ కు మార్పు చేయాలని మండలి తీర్మానించింది. ఇక్కడ రూ.6 కోట్లతో అన్నదాన సత్రం నిర్మించాలని నిర్ణయించారు. ఆలయ ప్రాంగణంలోని అన్నదాన సత్రాన్ని ఇతర అవసరాలకు వినియోగించుకుంటామని తెలిపారు. రామసేతు వంతెన నుంచి దుర్గమ్మకొండ పక్కగా స్వర్ణముఖి నది ఒడ్డున నాయుడుపేట బైపాస్ వరకు రోడ్డు నిర్మించాలని నిర్ణయించారు. ఈ రోడ్డు నిర్మాణానికి గతంలో వేసిన రూ.9 కోట్ల అంచనాను పెంచాలని తీర్మానించారు. ఆలయ ప్రాంగణంలో దక్షిణ గోపురం పక్కన నిర్వహిస్తున్న రుద్ర హోమం, ఛండీ హోమాలను ఇకపై జ్ఞానప్రసూనాంబ సదన్ సమీపంలోని బ్రహ్మగుడి ప్రాంగణంలోకి మార్చాలని తీర్మానించారు. భక్తకన్నప్ప కొండపై శివపార్వతుల విగ్రహాల ఏర్పాటు పనులు వేగవంతం చేయాలని నిర్ణయించారు. పట్టణంలోని ఆలయ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారి నుంచి మార్కెట్ ధర ప్రకారం నామమాత్రపు సొమ్ము వసూలు చేసి, వారికే స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించాలని తీర్మానించారు. ఇక గతంలో పెండింగ్‌లో ఉన్న బడ్జెట్టును ఆమోదించారు. ఈ సమావేశంలో మండలి సభ్యులు కె.రమేష్, కె.ఉమ, ప్రమీలమ్మ, చెత్తమనాయుడు, వెంకట్రామ నాయుడు, పీఎం చంద్ర, గుర్రప్పశెట్టి, సిద్ధులయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా, ఈ సమావేశానికి ధర్మకర్తల మండలి సభ్యులు లోకనాథం నాయుడు, నారాయణ యాదవ్, బాలాజీ, జయగోపాల్ హాజరు కాలేదు.

అంచనాలు
తారుమారు

2500కులోపే రిజిస్ట్రేషన్లు

చిత్తూరు కలెక్టరేట్: జిల్లావ్యాప్తంగా మంగళవారం నుంచి 10 నుంచి 25 శాతం వరకు భూముల విలువలు పెరగనున్నాయి. ఇందుకు అనుగుణంగా ప్రజలపై రిజిస్ట్రేషన్ల భారం పెరగనుంది. దీంతో చివరి రోజు సోమవారం భారీగా రిజిస్ట్రేషన్లు జరుగుతాయని అధికారులు ఆశించారు. అయితే ఈ అంచనాలు తారుమారై 2500లోపు జరగడం విశేషం. మంగళవారం నుంచి నగర, పట్టణ, గ్రామీణప్రాంతాల్లో భూముల విలువలు పెరగనున్న విషయం విదితమే. ఇందుకు అనుగుణంగా భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్టాంపు డ్యూటీ పెరగనుంది. దీంతో ఆ భారం తగ్గించుకునేందుకు గత నెల 27 నుంచి మూడురోజుల పాటు తిరుపతి బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని 25 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గురు, శుక్ర, శనివారం మోస్తరు రిజిస్ట్రేషన్లు జరిగాయి. సాధారణంగా రోజుకు 2వేల నడుమ జరుగుతుండగా, ఇంచుమించు అదేస్థాయిలో రిజిస్ట్రేషన్లు జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాత స్టాంపు డ్యూటీ వసూలుకు చివరి రోజు కావడంతో సోమవారం రెట్టింపు జరగవచ్చని అంచనాలు వేశారు. ఆషాడం ముగియడంతో పండుగలు, ముహూర్తాలు అధికమవడంతో రిజిస్ట్రేషన్ల సందడి ఉంటుందని భావించారు. ఇందుకు భిన్నంగా 2500లోపే రిజిస్ట్రేషన్లు జరగడం అధికారులను నిరాశకు గురిచేసింది.

పాఠశాలలను తరలించొద్దు!

కలెక్టరేట్ వద్ద పిల్లల తల్లిదండ్రుల నిరసన - 'మీకోసం'లో వినతులు స్వీకరించిన కలెక్టర్





బాధితుల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న- పాఠశాలను పునఃప్రారంభించాలని కోరుతున్న ఉత్తరబ్రాహ్మణపల్లె గ్రామస్థులు

చిత్తూరు రూరల్: విద్యార్థుల అవసరాల దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలలను తరలించ వద్దంటూ కలెక్టరేట్ వద్ద పలు గ్రామాల పిల్లల తల్లిదండ్రులు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో జరిగిన 'మీకోసం' కార్యక్రమంలో సమస్యలు పరిష్కరించాలంటూ ఉన్నతాధికారులకు వినతిపత్రాలను అందజేశారు. కాగా, జిల్లాలో అక్కడక్కడా వర్షాలు కురిసి అధికశాతం వ్యవసాయ పనుల్లో నిమగ్నమవడంతో జనం తాకిడి తగ్గింది. బాధితుల నుంచి కలెక్టర్ ప్రద్యుమ్న, జేసీ గిరీషా, డీఆర్వో రజియాబేగం అర్జీలను స్వీకరించారు. ఉన్నతాధికారుల దృష్టికి వచ్చిన వినతుల వివరాలు ఇలా ఉన్నాయి.

● ఉత్తర బ్రాహ్మణపల్లెలోనే పాఠశాలను కొనసాగించాలని తవణంపల్లె మండలం ఉత్తరబ్రాహ్మణపల్లె, ఒడ్డుపల్లె గ్రామస్థులు కోరారు. ఈ విషయమై తల్లిదండ్రులు పిల్లలతో కలిసి కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. పలువురు మాట్లాడుతూ.. కిలోమీటరు దూరంలోని బ్రాహ్మణపల్లె పాఠశాలకు వెళుతూ ఇద్దరు విద్యార్థులు రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డారన్నారు. దీంతో విద్యార్థుల అవసరాల దృష్ట్యా ఉత్తరబ్రాహ్మణపల్లెలోనే పాఠశాలను నడపాలని కోరారు.

● విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మూతపడిన పాఠశాలను తెరవాలని గుర్రంకొండ మండలం వంకాయలవారిపల్లె గ్రామస్థులు కోరారు. ప్రస్తుతం గ్రామం నుంచి రామాపురం పాఠశాలకు వెళ్ళాలంటే వంకను దాటాల్సి వస్తోందన్నారు. వర్షాలొస్తే ఇంటి వద్దనే పిల్లలు ఉండాల్సి వస్తోందనీ, స్థానిక పాఠశాలను ప్రారంభిస్తే ఇబ్బందులు ఉండవన్నారు.

● చిత్తూరు 47వ డివిజన్‌లోని డంపింగ్‌యార్డును తొలగించాలని వైసీపీ బీసీ సెల్ విభాగం నగర అధ్యక్షుడు జ్ఞాన జగదీశ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. డంపింగ్‌యార్డును తొలగిస్తామని మూడు నెలల కిందట అధికారులు హామీ ఇచ్చినా విస్మరించారని పేర్కొన్నారు.

● పొదుపు సొమ్మును స్వాహా చేసిన లీడర్ రాజేశ్వరిపై చర్యలు తీసుకోవాలని బంగారుపాళ్యం మండలం ముంగరమడుగు డ్వాక్రా సంఘ సభ్యులు కోరారు. 19 గ్రూపులుంటే ఒక గ్రూప్‌కు సంబంధించి ఆడిట్ జరిగిందనీ, మిగిలిన వాటికీ నిర్వహించి న్యాయం చేయాలని కోరారు.

● చైనా వస్తువుల విక్రయాలు నిషేధించాలంటూ కలెక్టరేట్ వద్ద స్వదేశీ జాగరణ్‌మంచ్ సభ్యులు ఆందోళన చేశారు. దేశం పట్ల చైనా అమానుషంగా వ్యవహరిస్తుందనీ, ప్రజలు ఆ దేశ వస్తువులను కొనుగోలు చేయరాదని సంఘ నేత రవిలు కోరారు.

● తాగునీటి సమస్య పరిష్కరించాలని యాదమరి మండలం దిగువకణతల చెరువు ఎస్టీకాలనీ వాసులు డిమాండ్ చేశారు. గ్రామంలోని 25 కుటుంబాలు వ్యవసాయ బావులను ఆశ్రయిస్తూ పాట్లు పడుతున్నామని వాపోయారు.

● జీవో నెం.151 మేరకు వేతనాలు చెల్లించాలని 104 సిబ్బంది డిమాండ్ చేశారు. సీఐటీయూ పిలుపు మేరకు కలెక్టరేట్ వద్ద 'చంద్రన్న సంచార చికిత్స'లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు నిరాహార దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ప్రదీప్‌రెడ్డి, పూర్ణిమ, జ్యోతి, తేజోవతి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

● విజయా డెయిరీ, చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీని తెరవాలని రైతు సంఘ నేత వెంకటాచలం నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఏడాదికిపైగా నిరవధిక దీక్షలో ఉన్న న్యూట్రిన్ ఫ్యాక్టరీ కార్మికుల గోడు పట్టించుకోవాలని పేర్కొన్నారు.

తూర్పున కుండపోత

59 మండలాల్లో వర్షం ●అత్యధికంగా చంద్రగిరిలో 93 మి.మీ వర్షం



తొట్టంబేడు మండలం చిట్టత్తూరు వద్ద పొంగిపొర్లుతున్న చెక్‌డ్యాం

శ్రీకాళహస్తి/చిత్తూరు కలెక్టరేట్:: తూర్పు మండలాల్లో సోమవారం వేకువజామున భారీ వర్షం కురిసింది. జూలై నెలలో ఈ ప్రాంతంలో వేసవిని తలపించే విధంగా ఎండలు మండాయి. ఆదివారం కూడా అదే తరహాలో ఎండ కాసింది. అయితే ఆర్ధరాత్రి తరువాత వాతావరణం ఒకసారిగా మారి ఆకాశం మేఘావృతం అయింది. వేకువజామున 2 గంటల తరువాత శ్రీకాళహస్తి, తొట్టంబేడు, బుచ్చినాయు డుకండ్రిగ, కేవీబీపురం, ఏర్పేడు మండలాల్లో కుండపోతగా వర్షం కురిసింది. శ్రీకాళహస్తిలో 7.6 సెం.మీ వర్షపాతం నమోదైంది. జూలై మాసమంతా కురవాల్సిన వాన మొత్తం ఒకే రోజు కురిసినట్లైం దని అధికారులు చెబుతున్నారు. భారీ వర్షంతో తూర్పు మండలాల్లో వాగులు, వంకలు ప్రవహించా యి. చిన్న చిన్న కుంటలు పొంగి పొర్లాయి. వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం పంటలకు ఎంతో ఉపయోగపడుతుందని రైతులు చెబుతున్నారు.

● జిల్లావ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో సాధారణం నుంచి భారీ స్థాయి వర్షాలు కురిశాయి. జిల్లాలో అనేక చోట్ల ఎండతీవ్రత ఎక్కువగా వుంది. పగటి ఉష్ణోగ్రత సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు అధికమయ్యాయి. జూలై నెలలో మొత్తం 166.2 మి.మీ వర్షం నమోదుకావాల్సివుండగా... సోమవారం వరకు 31.3 మి.మీ వర్షపాతం లోటుగా వుండగా... 101.9 మి.మీ వర్షపాతం మాత్రమే నమోదయ్యింది. 25 మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదు కాగా, 29 మండలాల్లో సాధారణ వర్షపాతం, 12 మండలాల్లో 20శాతానికి మించి వర్షపాతం నమోదైంది. అత్యధికంగా చంద్రగిరిలో 93.0 మి.మీ, అత్యల్పంగా నారాయణవనంలో 1.0 మి.మీ వర్షపాతం నమోదైంది. జిల్లాలో ఏడు మండలాలు మినహా మిగిలిన 59 మండలాల్లో వర్షాలు కురిసాయి. మండలాలవారీగా కురిసిన వర్షపాత వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దమండ్యంలో 4.2, తంబళ్ళపల్లెలో 25.2, పీటీఎంలో 2.2, బి.కొత్తకోటలో 2.0, కురబలకోటలో 9.2, గుర్రంకొండలో 6.4, కలకడలో 7.6, కేవీపల్లెలో 35.4, ఎర్రావారిపాళ్యంలో 20.8, తిరుపతి అర్బన్‌లో 50.2, రేణిగుంటలో 59.2, ఏర్పేడులో 66.2, శ్రీకాళహస్తిలో 76.2, తొట్టంబేడులో 78.2, బి.ఎన్.కండ్రిగలో 42.8, వరదయ్యపాళ్యంలో 26.2, సత్యవేడులో 24.8, పిచ్చాటూరులో 2.8, కేవీబీపురంలో 40.4, నారాయణవనంలో 1.0, వడమాలపేటలో 7.4, తిరుపతి రూరల్‌లో 56.2, రామచంద్రాపురంలో 65.2, చంద్రగిరిలో 93.0, చిన్నగొట్టిగల్లులో 49.2, రొంపిచెర్లలో 38.2, పీలేరులో 46.4, కలికిరిలో 29.4, వాల్మీకిపురంలో 27.2, నిమ్మనపల్లెలో 21.6, మదనపల్లెలో 59.2, రామసముద్రంలో 25.6, పుంగనూరులో 48.2, చౌడేపల్లెలో 26.4, సోమలలో 58.2, సదుంలో 60.2, పులిచెర్లలో 84.4, పాకాలలో 65.2, వెదురుకుప్పంలో 47.4, నగిరిలో 6.8, కార్వేటినగరంలో 21.2, శ్రీరంగరాజపురంలో 28.4, గంగాధరనెల్లూరులో 23.4, పెనుమూరులో 39.2, పూతలపట్టులో 37.2, ఐరాలలో 50.2, తవణ ంపల్లెలో 7.2, చిత్తూరులో 45.0, గుడిపాలలో 10.4, బంగారుపాళ్యంలో 8.2, పలమనేరులో 16.2, గ ంగవరంలో 10.2, పెద్దపంజాణిలో 3.2, బైరెడ్డిపల్లెలో 31.2, వి.కోటలో 28.0, రామకుప్పంలో 17.8, శాంతిపురంలో 5.2, గుడుపల్లెలో 4.6, కుప్పంలో 17.2 మీమీ వర్షపాతం నమోదైంది.

గ్రీవెన్స్‌సెల్‌కు 132 అర్జీలు

చిత్తూరు రూరల్: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో 132 అర్జీలు అందినట్లు కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో రెవిన్యూ శాఖకు సంబంధించి 77, గృహ నిర్మాణ శాఖకు 6, మిగిలిన వినతులు ఇతర శాఖలకు చెందినవన్నారు. అంతకుముందు నిర్వహించిన కాల్‌యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 16 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలను వివరించారని చెప్పారు.

కలర్‌ఫుల్‌గా తిరుపతి

స్వాతంత్ర్య దిన వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు ● అధికారులకు కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆదేశం



తారకరామ క్రీడా మైదానాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న, ఎస్పీ అభిషేక్

తిరుపతి నగరం : 'తొలిసారిగా తిరుపతిలో రాష్ట్రస్థాయిలో స్వాతంత్ర్య దిన వేడుకలు జరగనున్నాయి. దీనికి ఏర్పాట్లు భిన్నంగా ఉండాలి. నగరం కలర్‌ఫుల్ కావాలి. జిల్లాకు లభించిన అరుదైన అవకాశాన్ని వదిలి పెట్టకండి' అని అధికారులకు కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న సూచించారు. తారకరామా క్రీడా మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఏర్పాట్లకు కలెక్టర్ శ్రీకారం చుట్టారు. వివిధ శాఖల అధికారులతో కలిసి సోమవారం ఆయన మైదానాన్ని పరిశీలించారు. సాయంత్రం తుడా కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. సీఎం చంద్రబాబు, చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర మంత్రులు సహా ప్రముఖులు హాజరవుతున్నందున భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలను సంబంధిత శాఖలే సొంత నిధులతో కలర్‌ఫుల్‌గా చేసుకోవాలన్నారు. ఎనిమిది వేల మంది ప్రతినిధులు గ్యాలరీల్లో కూర్చుని వీక్షించే అవకాశముందన్నారు. ఇక, మైదానంలో సామాన్యులు, వీఐపీలు, వీవీఐపీలకు మూడు విభాగాల్లో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలన్నారు. గ్యాలరీలకు మరమ్మతులు చేసే బాధ్యతను నగరపాలక సంస్థకు అప్పగించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో దేశభక్తి అంశాలకే ప్రాధాన్యమివ్వాలని స్పష్టంచేశారు. వేడుకలను స్పష్టంగా వీక్షించేందుకు ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేయాలన్నారు. వేదికను కాస్త కిందకే సిద్ధం చేయాలన్నారు. బ్యారికేడ్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. 'విద్యుత్ సరఫరాలో లోపాలు తలెత్తనివ్వకండి. రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి. అంబులెన్సులను అందుబాటులో ఉంచాలి. వైద్య శిబిరాలు పెట్టాలి' అని కలెక్టర్ ప్రద్యుమ్న వివరించారు. అంశాల వారీగా శకటాల ప్రదర్శన ఉంటుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు అనుసరిస్తున్న ప్రణాళికల రూపంలో వీటిని రూపొందిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన అంశాలపై ముందస్తుగా నివేదికలను రూపొందించాలని ఆదేశించారు. తిరుపతిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే బాధ్యతలను నగరపాలక సంస్థ చేపట్టాలన్నారు. మీడియన్లకు లైటింగ్ వేయాలన్నారు. చెత్త, వ్యర్థాలు కనబడకుండా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

బ్రేక్ ఫాస్ట్‌లో రాగి జావ, పాల కోవా

స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొనే వీఐపీలు, వీవీఐపీలకు ఇచ్చే టీ, బ్రేక్ ఫాస్ట్ కూడా స్పెషల్‌గా ఉండాలని కలెక్టర్ ప్రద్యుమ్న పేర్కొన్నారు. జిల్లాలో రాగి ముద్దకు ప్రత్యేకత ఉందన్నారు. అందుకని రాగి ముద్ద, లేదా రాగి జావను మెనూలో చేర్చాలన్నారు. రాగి బిస్కెట్ అయితే బాగుంటుందని అధికారులు సూచించగా.. చూద్దామన్నారు. పాల కోవా తప్పనిసరన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

తిరుపతిలో తొలిసారి జరిగే స్వాతంత్ర్య దిన వేడుకలు చాలా విశేషమని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న అన్నారు. తుడా కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఏర్పాట్లకు సంబంధించి సమన్వయంతో పనిచేయాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశించామన్నారు. గతంలో వేడకలు ఎలా జరిగాయి, ఎలాంటి ప్రమాణాలను పాటించాలి వంటి అంశాలను అమరావతి నుంచి రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరు వెంకటేశ్వర్, ప్రొటోకాల్ విభాగ సంయుక్త కార్యదర్శి అశోక్‌బాబు వివరించారన్నారు. నగరంలో జరిగే స్వాతంత్ర్య దిన వేడుకలను విజయవంతం చేయాలని, ప్రజలు సహకరించాలని కోరారు.

మైనార్టీలకు అన్యాయం చేసే

జీవో నంబరు 30, 39 రద్దు చేయాలి

సమాచార శాఖ మాజీ కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్



మాట్లాడుతున్న ఇంతియాజ్ అహ్మద్

మదనపల్లె టౌన్: మైనార్టీలకు అన్యాయం చేసే జీవో నంబర్లు 30, 39ని వెంటనే రద్దు చేయాలని సమాచార శాఖ మాజీ కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. సోమవారం మదనపల్లెలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అరబిక్, పర్షియన్, ఉర్దూ ప్రొఫెసర్ పోస్టులను న్యాయవిభాగానికి బదిలీ చేసి ఆ విభాగాలను మూసివేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అలాగే ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఉర్దూ విభాగాన్ని హిందీ విభాగంలో విలీనం చేసేందుకు ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూజీసీ నింబధనల ప్రకారం ఒక విభాగంలో ఒక ప్రొఫెసర్, ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉండాలని, ఎస్వీ యూనివర్శిటీల్లో అసోసియేట్ ప్రొఫెసర్లు అవసరం ఉందన్నారు. ఎస్వీయూలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో లాల్‌ఖాన్, రెహమాన్, ఖాదర్‌హుస్సేన్, అమీర్‌జాన్, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

తమిళ విద్యార్థుల స్కాలర్‌షిప్పుల మంజూరుకు

ముఖ్యమంత్రి పళనిస్వామి హామీ



సీఎం పళనిస్వామిని సన్మానిస్తున్న వీసీ

గుడుపల్లె : ద్రావిడ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులు చదువుతున్న తమిళ విద్యార్థులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి స్కాలర్‌షిప్ కోసం నిధులు మంజూరు చేశారు. గత నెల 26వ తేదీన ద్రావిడ విశ్వవిద్యాలయం వీసీ సత్యనారాయణ తమిళనాడు ముఖ్యమంత్రి పళనిస్వామిని కలిసి తమిళ విద్యార్థులకు సంబంధించిన రూ. 14 లక్షలు స్కాలర్‌షిప్పులు విడుదల చేయాలని కోరారు. అలాగే తమిళ శాఖలో తమిళనాడు ప్రభుత్వం ఇచ్చే ఇద్దరు అధ్యాపకుల నియామకానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ. 1.11 కోట్ల నిధులు విడుదల చేయాలని కోరారు. ఇందుకు తమిళ ముఖ్యమంత్రి స్పందించి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని వీసీ తెలిపారు.

కాంట్రాక్టు ఉపాధ్యాయుల అర్హత సర్టిఫికెట్ల పరిశీలన

చిత్తూరు రూరల్ : జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 20 కాంట్రాక్టు ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి ఇటీవల సంక్షేమశాఖ దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ పోస్టులకు మొత్తం 200 మంది దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం నగర ఎస్టేట్‌లోని గిరిజన సంక్షేమ వసతిగృహంలో అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమశాఖాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. డిగ్రీలో 50శాతానికి పైగా మార్కులు వచ్చిన, గతంలో టీచర్లుగా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత లభిస్తుందని చెప్పారు. ఎంపికైన ఉపాధ్యాయులకు నెలకు రూ.6700 వంతున వేతనం ఇస్తామని పేర్కొన్నారు.

నవ్వుల్ నవ్వుల్

మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.



నిరంజన్ : అలా ఎందుకు రా?
మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!
నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !

ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.



మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను
మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను
గాయంలో ఉన్నా గానీ గానంలో లేను
అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్ఎమ్ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మెసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేక పోతున్నాను'


- క్రిష్ చెంగప్ప

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new



రైతురథం

వ్యవసాయం పరికరాలు ఉపయోగించాలంటే ట్రాక్టర్ తప్పని సరిగా వుండాలి. అందుకే ప్రభుత్వం రైతురథం పథకంలో భాగంగా రెండెకరాలపైగా పొలం వున్న రైతులకు సబ్సిడీ కింద ట్రాక్టర్లను పంపిణీ చేస్తోంది. రూ.1000 కట్టి వ్యవసాయశాఖ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలి. 35 హెచ్ పీ సామర్థ్యం గల ట్రాక్టర్‌ను రోటావేటర్‌తో కలిపి రూ.2లక్షలు, 35 హెచ్ పీ సామర్థ్యం మించి ఉంటే .రూ.2.50 లక్షలు సబ్సిడీని ప్రభుత్వం ఇస్తుంది. మిగిలిన మొత్తాన్ని రైతు భాగం కింద చెల్లించాల్సి వుంటుంది.

యాంత్రీకరణ సేద్యంతో వ్యవసాయం జోరు

మిగులు ఖర్చులు.. సమయం ఆదా.. ● రైతురథం, ఒంటిమడకల పంపిణీ

వ్యవసాయంలో ప్రతి పనికీ కూలీలపై ఆధారపడి ఖర్చులు ఎక్కువ పెడుతూ, సమయం వృథా చేసుకునే పరిస్థితులు పోయాయి. ఒకప్పుడు విత్తనాలు వేయాలంటే కాడెద్దులు, మడక కోసం రైతులు పడిగాపులు కాసేవారు. కలుపు తీసే కూలీల నుంచి పంటను కోసే కూలీల వరకు ఎదురు చూసే వాళ్లు. ఇప్పుడు దుక్కి దున్నడం నుంచి, విత్తు నాటడం, కలుపు తీయడం, పంట ఒబ్బిడి కూడాచేసే యంత్రాలు వచ్చేశాయి. వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రైతురథం పథకం కింద ట్రాక్టర్లు పంపిణీ చేస్తుండగా, కలెక్టర్ ప్రద్యుమ్న చొరవతో ఒంటిమడకలు పంపిణీ చేశారు. దీంతో పాటు వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో రైతులకు 50శాతం , ఇందులో ఎస్సీ, ఎస్టీ రైతులకైతే 70శాతం సబ్సిడీతో పరికరాలు మంజూరు చేస్తోంది. రైతులు చేయాల్సిందల్లా.. పాసుపుస్తకానికి ఆధార్‌కార్డు అనుసంధానం చేసి.. సబ్సిడీ పోనూ మిగిలిన మొత్తాన్ని డీడీ రూపంలో చెల్లించడమే.

- మదనపల్లె రూరల్

ఒంటి మడక



వర్షం పడ్డాక భూమిలో తేమ నిల్వ వుండాలంటే లోతైన దుక్కిలు దున్నాలి. దీని కోసం సబ్‌సాయిలర్(ఒంటి మడక)ను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోంది. సబ్‌సాయిలర్‌తోవేరుశనగ పొలాల్లో వాలుకు అడ్డంగా రెండు అడుగుల లోతు సాలు తీసేందుకు సబ్‌సాయిలర్ ఉపయోగపడుతుంది. వర్షం వస్తే ఈ సాలులో నీళ్లు నిలిచి 20 రోజుల పాటు నేలలో తేమ వుంటుంది. దీని వలన వేరుశనగ మొక్కలకు స్వాంతన చేకూరుతుంది. ఈ పరికరాన్ని ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందిస్తోంది.

కల్టివేటర్



వేరుశనగ సాగుకు తొలుత పొలాన్ని వాలుకు అడ్డంగా ఇరసాలు పట్టాలి. భూమిలోని మట్టిని పైకి వచ్చేలా, పైన వున్న మట్టిని లోపలికి వెళ్లేలా దుక్కిలు దున్నాలి. దీనికి కల్టివేటర్స్(మడకలు) బాగా ఉపయోగపడుతున్నాయి. తొమ్మిది మడకలు, ఏడు మడకలు, ఐదు మడకలు, వేర్వేరుగా దొరుకుతున్నాయి. లోతుగా దుక్కిలు దున్నడం వలన వర్షపునీరు నిల్వవుండి తేమ పెరుగుతుంది. దీని అసలు ధర రూ.25వేలు కాగా, ప్రభుత్వం 50శాతం, ఎస్సీ, ఎస్టీలకు 70శాతం సబ్సిడీ ఇస్తోంది. రూ.12,550కే రైతుకు అందుతోంది.

రొటావేటర్



గడ్డి, మొక్కలు ఎక్కువగా వున్న పొలాల్లో రొటావేటర్స్‌తో దున్నడం వలన పనితగ్గిపోతుంది. మొక్కలు, గడ్డి ముక్కలు, ముక్కలుగా మారి, పొలం మట్టిలో కలుస్తాయి. అంతే కాక కట్టర్స్ వెనుక వున్న బ్లేడ్ మట్టిని సదరం చేస్తుంది. భూమి పెళ్లలు లేకుండా మట్టిని పిండి చేస్తుంది. బురదమట్టిలో కూడా దుక్కిలు దున్నడంతో పాటు, మాను కూడా వేస్తుంది. రొటావేటర్ ధర మార్కెట్‌లో రూ.లక్ష వుండగా ప్రభుత్వ సబ్సిడీ రూ.50వేలు పోను రూ.50వేలకు అందుబాటులో వుంది.

ఎంబీ 2 డిస్కు



దుక్కిదున్నడంతో పాటు భూమిలోని మట్టిని తిరగేసేందుకు ఎంబీ2 డిస్కులు చాలా ఉపయోగకరంగా వున్నాయి. లోతుగా సాలు తీయడంతో పాటు సాలులోని మట్టిని బయటకు నెట్టడం, పైన వున్న మట్టిని లోనికి తోయడంలో డిస్కులు బాగా పనిచేస్తాయి. వీటి ధర రూ. 28వేలు వుండగా, 50శాతం సబ్సిడీతో దొరుకుతోంది.

పవర్ టిల్లర్

ఒక రైతు ఇంట పవర్‌టిల్లర్ వుందంటే అన్ని రకాల సేద్యపు పనిముట్లు వున్నట్లే. దుక్కిలు దున్నడం, సాలు తీయడం, బురదమడిలో దుక్కి చేయడం, మందులు పిచికారి చేయడం, సరుకులు రవాణా చేయడం, బావుల్లో నీటిని పైకి తోడటం ఇలా అన్ని రకాల పనులను పవర్ టిల్లర్ చేస్తుంది. దీని ధర మార్కెట్‌లో రూ.1.69 లక్షలు వుండగా, ప్రభుత్వం 50శాతం సబ్సిడీ పోను రూ.84.5వేలు చెల్లిస్తే పవర్‌టిల్లర్ అందిస్తున్నారు.

ఖరీఫ్ రైతుల్లో చిగురించిన ఆశలు



చిత్తూరు సిటీ: జిల్లాలో ఆదివారం రాత్రి కురిసిన వర్షం ఖరీఫ్ రైతుల్లో ఆశలను చిగురింపజేస్తోంది. వేరుశనగ విత్తనం భూమిలో పడింది మొదలు ఇప్పటి వరకూ సరైన వర్షం కురవలేదు. జూన్ మాసంలో వర్షం సరిగా పడక పోవడంతో రైతులు మూడు పర్యాయాలుగా విత్తనాలు వేశారు. జూన్ మొదటి వారం నుంచి రెండోవారం వరకు కొందరు, జూన్ చివరి వారంలో మరికొందరు చివరగా జూలై మొదటి వారంలో ఇంకొందరు రైతులు వేరుశనగ విత్తనాలను విత్తారు. ముందుగా విత్తిన పంట పూతదశకు చేరుకుంది. దాంతో వర్షాలు అనుకూలిస్తాయనుకుని ఆ పంటలో కలుపుమొక్కలను తవ్విన తర్వాత దాదాపు నెలరోజులైనా వాన పడక పోవడంతో అధికాస్త వాడిపోయింది. కొన్నిచోట్లయితే దాదాపు ఎండిపోయినట్లు కనిపించింది. వేసిన పంట ఎండిపోయే స్థితికి చేరుకోవడంతో ఖరీఫ్ సాగుపై రైతులు ఆశలను వదులుకున్నారు. అయితే ఊహించని విధంగా ఆదివారం రాత్రి జిల్లా అంతటా వర్షం కురిసింది. దాంతో ఎండిపోతోందను కున్న వేరుశనగ పంట కాస్త పచ్చగా మారిపోయింది. దాంతో ఖరీఫ్ రైతుల్లో ఆశలు చిగురించాయి.

దిగుబడి ప్రశ్నార్థకమే...

జూన్ నెలలో విత్తిన వేరుశనగ పంటకు వర్షాలు అనుకూలించి వుంటే ఈపాటికి వూడలు దిగివుండేవి. ఆ సమయంలో మరోసారి కలుపు తవ్విత్తే ఆ వూడలు కాస్త కాయలుగా మారి అవి దృఢంగా ముదిరేందుకు దోహదపడతాయి. అయితే వర్షాలు పడనందున చెట్లు వాడిపోయి చిట్టిబారిపోయినందున ఇప్పుడు కురిసే వర్షాల వల్ల దిగుబడి ఆశించిన విధంగా వచ్చేందుకు ఏమాత్రం ఆస్కారం లేదంటూ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.దిగుబడి తగ్గి పశువులకు అవసరమైన గడ్డి మాత్రం లభించే పరిస్థితి వుంది.

పశుగ్రాసానికి కొరత ఉండదు

జిల్లాలో బీడుగా వున్న 1,42,500 ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటలైన జొన్న, సజ్జ, ఉలవ, కంది, మినుము, అలసంద, పెసర తదితర పంటలను సాగుచేస్తే వేరుశనగ నష్టం నుంచి బయటపడి ఉపశమనం పొందే ఆస్కారముంది. మార్కెట్‌లో సజ్జ, జొన్న, రాగి, మినుము, అలసంద, పెసర, ఉలవ తదితర ధాన్యాలకు మంచి ధర ఉంది. జిల్లాలోని పాడిరైతులంతా ఈ ధాన్యాలను పొడిచేసి తమ పశువులకు దాణాగా వాడుతున్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగువల్ల పశువులకు మెండుగా గడ్డి లభించే పరిస్థితి వుంది. ఈ విషయమై వ్యవసాయశాఖ జేడీ విజయకుమార్‌ను సంప్రదించగా వేరుశనగ విత్తనాల పంపిణీతో పాటు ఈ విత్తనాలను ఇచ్చామన్నారు. అయితే అప్పట్లో ఉలవలు ఇవ్వలేదని, వాటిని రైతులు కావాలని కోరుతున్నందున ప్రభుత్వానికి ఇండెంట్ పెట్టి తెప్పిస్తామని వివరించారు.

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
   1) England 2) India
   3) South Africa 4) Australia
2. **105th Indian Science Congress 2018 to be held in**
   1) Osmania University, Hyderabad
   2) S.V.University, Tirupati
   3) University of Mysore, Mysore
   4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
   1) National Voters Day : January 25
   2) National Science Day : February 28
   3) National Mathematics Day : March 22
   4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
   1) United Kingdom 2) France
   3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
   1) Ministry of Home Affairs
   2) Ministry of Law and Justice
   3) Ministry of Women and Child Development
   4) Ministry of Human Resource Development
6. **The United Nations declared 2017 as…..**
   1) International Year of Family Farming
   2) International Year of Soils
   3) International Year of Pulses
   4) International Year of Sustainable Tourism for Development
7. **Nobel Prizes are awarded every year in …..**
   1) 5 categories 2) 6 categories
   3) 7 categories 4) 8 categories
8. **Find the Indirect Tax?**
   1) Income Tax 2) Corporate Tax
   3) Gift Tax 4) Goods and Service Tax
9. **National Democratic Alliance (NDA) was founded in**
   1) 1998 2) 1999 3) 2000 4) None of these
10. **At present member nations of NATO?**
    1) 27 2) 28 3) 29 4) None of these
11. **Who is associated with Bachpan Bachao Andolan?**
    1) Medha Patkar 2) Anna Hazare
    3) Baba Amte 4) Kailash Satyarthi
12. **Income Tax Day observed every year in India on…..**
    1) June 29 2) July 24
    3) August 29 4) September 15
13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
    1) North Korea 2) South Korea
    3) Bolivia 4) Myanmar
14. **Who is Takehiko Nakao?**
    1) The President of New Development Bank
    2) The President of Asian Development Bank
    3) The President of World Bank
    4) The President of Asian Infrastructure Investment Bank
15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
    1) Harmanpreet Kaur 2) Poonam Raut
    3) Rajeshwari Gayakwad
    4) Mithali Raj
16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
    1) Mauritius 2) Trinidad and Tobago
    3) Jamaica 4) Panama
17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
    1) 24 July 2017 2) 25 July 2017
    3) 26 July 2017 4) 27 July 2017
18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
    1) Veerappa Moily 2) Shashi Tharoor
    3) Ashwani Kumar 4) None of these
19. **Rahul Chaudhari is associated with which sport?**
    1) Billiards 2) Hockey
    3) Shooting 4) Kabaddi
20. **Who among the following person is NOT associated with BRICS countries?**
    1) Mauricio Macri 2) Vladimir Putin
    3) Jacob Zuma 4) Xi Jinping
21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
    1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
    2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
    3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
    4) All of the above

FOR ALL COMPETITIVE EXAMS

22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**
    1) Amitabh Bachchan
    2) Shah Rukh Khan
    3) Priyanka Chopra 4) None of these



23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
    1) Kotak Mahindra 2) AXIS Bank
    3) HDFC Bank 4) ICICI Bank
25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
    1) Arvind Subramanian
    2) Arvind Panagariya
    3) Ajit Kumar Doval
    4) Nand Kishore Singh (N. K. Singh)
26. **The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..**
    1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July
27. **The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..**
    1) New Delhi 2) Mumbai
    3) Chennai 4) Hyderabad
28. **Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..**
    1) Bahujan Samaj Party (BSP)
    2) Samajwadi Party (SP)
    3) Nationalist Congress Party (NCP)
    4) All India Trinamool Congress (AITC)
29. **The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..**
    1) World Trade Organisation (WTO)
    2) World Economic Forum (WEF)
    3) International Monetary Fund (IMF)
    4) Organisation for Economic Co-operation and Development (OECD)
30. **Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?**
    1) FICCI 2) FIPO
    3) FSSAI 4) None of these
31. **Which of these are payment banks in India?**
    1) Airtel Payments Bank
    2) Paytm Payments Bank
    3) India Post Payments Bank
    4) All of the above
32. **Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..**
    1) New Delhi 2) Mumbai
    3) Bengaluru 4) Hyderabad
33. **What is the 'Malabar Exercise 2017'?**
    1) It is the naval exercise amongst USA, UK and India.
    2) It is the naval exercise amongst Russia, Japan and India.
    3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
    4) It is the naval exercise amongst USA, India and Japan.
34. **Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)**
    1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan
35. **Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………**
    1) WTO 2) WHO 3) ILO 4) WEF
36. **Find the correct statement?**
    1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
    2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
    3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
    4) All of the above
37. **Name the trophies/Cups which are associated with Tennis?**
    1) Davis Cup 2) Hopman Cup
    3) Fed Cup 4) All of the above
38. **The current Central Vigilance Commissioner of India?**
    1) K.K.Venugopal 2) K.V.Chowdary
    3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

		11) 4	18) 3	25) 4	32) 1
		12) 2	19)4	26) 3	33) 4
1) 1	6) 4	13) 3	20) 1	27) 4	34) 1
2) 1	7) 2	14) 2	21) 4	28) 1	35) 2
3) 3	8) 4	15) 4	22) 3	29) 3	36) 4
4) 3	9) 1	16) 4	23) 4	30) 3	37) 4
5) 3	10) 3	17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టర్న్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్ మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
రాత పరీక్ష: సెప్టెంబరు 10న
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.21,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్ / డిస్కషన్ ద్వారా
పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
దరఖాస్తు ఫీజు: 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) పైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) పైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వాక్
సి) ఇన్ వార్ స్టీల్ డి) ఆల్‌నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\ ^0C \leq 1\ ^0F$ డి) $1^0C \geq 1\ ^0F$

7. ఒక కెలోరి/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్స్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం--------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరిమీటర్ డి) రేడియో మైకోర మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టిమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సా మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- $cal/gr^\circ C$
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటీగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. $pv = nRT$ సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైడ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చ్‌లైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్

49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్ , పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
పలమనేరు
మంగళవారం 1 ఆగస్టు 2017

మతిస్థిమితం లేకనే కొడుకుపై ఫిర్యాదు

పలమనేరు రూరల్‌ : ఆస్తి రాసివ్వకపోతే కొడుకు శంకర్‌రెడ్డి చంపేస్తానంటున్నాడని గంగవరం మండలం దండపల్లెకు చెందిన మునిలక్ష్మమ్మ చేసిన ఫిర్యాదులో వాస్తవం లేదని ఎస్‌ఐ దిలీప్‌కుమార్‌ తెలిపారు. మునిలక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు శంకర్‌ రెడ్డిని, కుటుంబ సభ్యులను పిలిచి విచారించగా మునిలక్ష్మమ్మ ఆస్తులకు సంబంధించి భర్త అనంతరం భాగ పరిష్కారం చేసుకున్నారన్నారు. అప్పటి నుంచి మునిలక్ష్మమ్మ తన ఐదుగురి కొడుకులు, ఇద్దరు కుమార్తెల వద్ద కొద్ది కొద్ది రోజులు ఉంటుండేదని, గత ఏడాది కూడా మానసిక స్థితి సరిగా లేక ఇలాగే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిందన్నారు.

టీడీపీలోనే కాపులకు గుర్తింపు



పలమనేరు : తెలుగుదేశం పార్టీతోనే కాపులకు గుర్తింపు వచ్చిందని, టీడీపీకి కాపుల అండ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షం కుట్రలు చేస్తోందని పలువురు కాపు నాయకులు ఆరోపించారు. సోమవారం పలమనేరు టీడీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ జగన్‌ సూచనతోనే ముద్రగడ దీక్ష చేస్తూ రాజకీయ లబ్ధి కోసం కాపులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. మంజునాథన్‌ కమిటీ సిఫారసుతో కాపులను తప్పక బీసీలుగా గుర్తిస్తారన్నారు. ఐక్యమత్యంగా ఉన్న కాపుల్లో చిచ్చుపెట్టి విడగొట్టేందుకు ప్రతిపక్షం చేస్తున్న కుట్రలను కాపులందరూ ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. సమావేశంలో టీడీపీ కాపు నాయకుడు అమ్ములు, రూపేష్‌, కిరణ్‌, సుబ్బనాగయ్య, కోటీశ్వర్‌, పాలబాబు, డాబా సబ్బా, జయప్రకాష్‌, శ్రీధర్‌, చంద్ర, సుబ్రహ్మణ్యం, వెంకటేష్‌ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్‌ ఉపాధ్యాయుడికి సన్మానం



గంగవరం : కలగటూరు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన లక్ష్మయ్యను సోమవారం ఘనంగా సన్మానించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన సమావేశంలో లక్ష్మయ్య దంపతులను ఎంపీపీ కృష్ణమ్మ, జడ్పీటీసీ సోమశేఖర్‌, ఎంపీడీవో విద్యారమ, ఎంఈవో శాంతకుమారి, ఉపాధ్యాయులు శాలువ కప్పి గజ మాలతో సన్మానించారు.

వాటర్‌ ప్లాంట్‌ కోసం నారా బ్రాహ్మణికి వినతి



బంగారుపాళ్యం : హెరిటేజ్‌ సంస్థ ఈడీ నారా బ్రాహ్మణిని సోమ వారం ఆ సంస్థ కార్యాలయంలో తెలుగు యువత నాయకుడు ప్రవీణ్‌ చౌదరి కలసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలి పారు. హెరిటేజ్‌ సంస్థ ఏర్పాటు చేస్తున్న మినరల్‌ వాటర్‌ ప్లాంట్‌ ను, వైద్య శిబిరాలను బంగారుపాళ్యం మండలంలో ఏర్పాటు చేయాలని ఆమెకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

హెచ్‌ఎం నిత్యానందంను ఆదర్శంగా తీసుకోండి



బంగారుపాళ్యం : పదవీ విరమణ పొందిన హెచ్‌ఎం నిత్యానందంను ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకోవాలని పూతలపట్టు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి లలితకుమారి కోరారు. మండలంలోని కొదలమడుగు పాఠశాల హెచ్‌ఎం నిత్యానందం పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. అనంతరం గ్రామస్తులు, నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత నిత్యానందం విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి కొనుగోలుకు రూ.10 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగేశ్వరరావు, జడ్పీటీసీ కళావతి, సర్పంచు నిర్మల పాల్గొన్నారు.

దారి, నీటి సమస్యను పరిష్కరించండి

బంగారుపాళ్యం : దారి సమస్య, నీటి సమస్యను పరిష్కరించాలని మండలంలోని మామిడిమాను కుంట, కుంటి ఆవులఊట గ్రామాల ప్రజలు సోమవారం జడ్పీటీసీ కళావతికి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామాల నుంచి కాలి దారిన విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి ప్రమాదకరమైన బావి అంచు నుంచి వెళ్తుంటారని, ఉన్న దారిని కొంత మంది ఆక్రమించుకున్నారన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వాపోయారు. స్పందించిన జడ్పీటీసీ, ఎంపీడీవో దయానందం రెవెన్యూ సిబ్బందితో చర్చించి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం





పలమనేరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యారోగ్య సిబ్బంది, అధికారులు - తీర్థం గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యారోగ్య సిబ్బంది

పలమనేరు : తట్టు, రూబెల్లా టీకా కార్యక్రమం గురించి సోమవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం కొలమాసనపల్లె వైద్యాధికారి డాక్టర్‌ మల్లికార్జున రెడ్డి, వైద్యారోగ్య సిబ్బంది, మున్సిపల్‌ కమిషనర్‌ రామచంద్రరావు, ఎంపీడీవో హర్షన్‌, ఎంఈవో రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. తట్టును 2020 కల్లా పూర్తిగా నిర్మూలించాలని, రూబెల్లా వ్యాధిని అరికట్టాలని, ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్‌ 8 వరకు నిర్వహించే తట్టు, రూబెల్లా టీకా కార్యక్రమంలో తొమ్మిది నెలల నుంచి పదిహేను సంవత్సరాలలోపు పిల్లలందరికీ టీకాలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కళ్యాణి, పర్యవేక్షకులు లక్ష్మీపతి, షమీమ్‌, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మెప్మా సభ్యులు పాల్గొన్నారు.

గంగవరం : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం తట్టు, రూబెల్లాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. రెండు వ్యాధులకు ఒకే టీకా వేస్తారని, టీకాల వలన ఎటువంటి అనర్థాలు జరగవన్నారు. మంగళవారం గంగవరం ఉన్నత పాఠశాల ఆవరణలో టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. తొమ్మిది నెలల నుంచి పదిహేను సంవత్సరాలలోపు పిల్లలందరూ టీకాలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌ సంధ్య, జ్యోతీశ్వర్‌, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బంగారుపాళ్యం : ఎమ్మార్‌ టీకా ఆవశ్యకతపై సోమవారం తుంబకుప్పం వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్‌ తేజ మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి పదిహేను సంవత్సరాలలోపు పిల్లలు ఎమ్మార్‌ టీకాను తప్పక వేయించుకొనే విధంగా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోమియోపతి వైద్యులు డాక్టర్‌ సెల్వరాజ్‌, ఎంపీహెచ్‌ ఈవో బృహస్పతి, పలువురు సూపర్‌ వైజర్లు, వైద్య సిబ్బంది, అంగన్‌ వాడీ, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె : ఒకే టీకాతో తట్టు, రూబెల్లా వ్యాధులను నివారించే టీకా గురించి మండలంలోని తీర్థం గ్రామంలో విద్యార్థులతో వైద్యారోగ్య సిబ్బంది సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య రక్షణకు తట్టు, రూబెల్లా, అంగవైకల్యం రాకుండా పిల్లలను రక్షించడానికి ఎమ్మార్‌ టీకా వేయించాలని వైద్యాధికారిణి డాక్టర్‌ పల్లవి సూచించారు. అలాగే బైరెడ్డిపల్లెలో వైద్యాధికారి డాక్టర్‌ శివప్రతాప్‌ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

పౌరహక్కులపై అవగాహన



మేలుమాయి దళితవాడలో మాట్లాడుతున్న అధికారులు

గంగవరం : గ్రామంలోని ప్రజలందరూ కలసిమెలసి ఐక్యమత్యంగా ఉండాలని తహసీల్దార్‌ చిన్నయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మేలుమాయి దళితవాడలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. పోలీసు, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలువురు అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం చేపడుతున్న పథకాలను గురించి వివరించారు. గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దళితవాడల్లో నెలకొన్న సమస్యలను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విద్యారమ, ఎస్‌ఐ దిలీప్‌కుమార్‌, ఎంఈవో శాంతకుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం : మండలంలోని జయంతి ఎస్టీ కాలనీలో గిరిజనులకు పౌరహక్కులు, చట్టాలపై ఎస్‌ఐ నెట్టికంఠయ్య, రెవెన్యూ సిబ్బంది సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రాథమిక హక్కులు, చట్టాలు, పౌరహక్కులు, పౌరుల బాధ్యతలు, విధులను వివరించారు. ఆర్‌ఐ మధుసూదన్‌ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల గిరిజ నులకు భూమి కోసం ఆర్థికసాయం అందించనున్నదని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఎస్‌ఐ మనోహర్‌, వీఆర్‌వో యోగానంద్‌ పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె : స్థానిక ఎస్సీ కాలనీలో సోమవారం పౌరహక్కులపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఏఎస్‌ఐ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎస్సీ ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్‌ కుమారస్వామి, సర్పంచు వెంకటేష్‌, రెవెన్యూ సిబ్బంది, దళిత సంఘ నాయకులు, చలపతి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు భర్తీ చేయాలంటూ 7న ఆందోళన

పెద్దపంజాణి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 16.50 లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్‌ చేశారు. సోమవారం ఈ మేరకు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో అందుకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. టీటీడీలో 6700, రైల్వేలో 7.26 లక్షలు ఇలా పలు శాఖల్లో లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పేరుకుపోయిందన్నారు. ఆగస్టు 7న ప్రతి రెవెన్యూ డివిజన్‌ లో జరిగే ఆందోళనా కార్యక్రమంలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాజీ నాగరాజు, దారంనారాయణ, మంజునాథ్‌, జయప్ప, రంగప్ప, తిప్పయ్య, గంగులప్ప, చిన్నరెడ్డెప్ప, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

రేపు బైరెడ్డిపల్లె మండల సమావేశం

బైరెడ్డిపల్లె : బైరెడ్డిపల్లె మండల సర్వసభ్య సమావేశం ఆగస్టు 2 ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్‌ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజగోపాల్‌ రావు తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

పట్టణ యువజన అధ్యక్షుడిగా మధుకర్‌

పలమనేరు : ఆల్‌ ఇండియా దళిత్‌ ఫెడరేషన్‌ యువజన అధ్యక్షుడిగా పాతపేటకు చెందిన మధుకర్‌ను నియమించినట్లు జిల్లా ఉపాధ్యక్షుడు చిన్న తెలిపారు. ఈ సందర్భంగా మధుకర్‌ను వెంకటేష్‌, బాలచంద్ర, సుబ్రహ్మణ్యం, కుమార్‌, వాసు, హేమచంద్ర, కృష్ణ, జ్యోతీశ్వర్‌, సతీష్‌, హరి, జోసెఫ్‌, మహేష్‌, మణి, బాలసుబ్రహ్మణ్యం, మహబూబ్‌బాషా, గణేష్‌, చలపతి, నాగరాజు తదితరులు అభినందించారు.

నోటు పుస్తకాల పంపిణీ

పలమనేరు : పట్టణంలోని బోయవీధి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం మున్సిపల్‌ కౌన్సిలర్‌ మురళీకృష్ణ నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు అందజేశారు.

సినిమా గైడ్‌

పద్మశ్రీ : ఫిదా
మంజునాథ : గౌతమ్‌నంద
రంగమహల్‌ : దండుపాళ్యం-2

ఊరూరా పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటు

రామకుప్పం : మండలంలో ఊరురా పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెలుగు ఏపీఎం శ్రీనివాసమూర్తి, పశువైద్యాధికారి చరిత పేర్కొన్నారు. సోమవారం రామకుప్పం వెలుగు కార్యాలయంలో నిర్వహించిన పాడి రైతుల అవగాహన శిబిరంలో వారు మాట్లాడుతూ మండలంలో 100 ఎకరాల్లో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. సేద్యం చేయని రైతుల భూముల్ని భూమి లేని ఔత్సాహిక రైతులకు కౌలుకు తీసుకునేందుకు ప్రభుత్వం ఎకరాకు రూ. 30 వేలు చెల్లిస్తోందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి

వి.కోట : వివిధ కార్పోరేషన్ల ద్వారా రుణాలు పొందే అభ్యర్థులు వాటిని సద్విని యోగం చేసుకోవాలని ఎంపీపీ సులోచన అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఏడాది మండలానికి 170 యూనిట్లు లక్ష్యంకాగా ఇప్పటి వరకూ 220 దరఖాస్తులు అందాయని ఎంపీడీవో బాలాజీ వివరించారు. యూనిట్ల వారీగా ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ, బ్యాంకులు మంజూరు చేసే రుణం, లబ్దిదారుడి మార్జిన్ మనీ తదితరాలను వివరించారు. రుణాలు పొందే పద్దతి.. వాటిని ఎలా వినియోగించుకోవాలి.. తిరిగి చెల్లింపులు తదితరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, టీడీపీ అధ్యక్షులు రంగనాథ్, కార్యదర్శి సోము, ఉపాధ్యక్షులు విశ్వనాథ్, సర్పంచులు రామకృష్ణప్ప, రాంబాబు, కేశవులు, ఎంపీటీసీలు నారాయణస్వామి, రామూర్త్యాచ్చారి, కృష్ణప్ప, యాసీర్, భక్తా, సుబ్రమణ్యంశెట్టి, దివాకర్, విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి



గుడుపల్లె : గ్రామస్థాయిలో టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని ఎంపీపీ మునిరాజు పేర్కొన్నారు. సోమవారం కంచి బందార్లపల్లెలో బూత్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఎ చిన్నప్ప, జడ్పీటీసీ బేటప్ప, హేమాంబర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మార్ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



రామకుప్పం : తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం చేపడుతున్న ఎమ్మార్ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పీటీసీ మునస్వామి, పీహెచ్ సీ వైద్యాధికారి అల్తాఫ్, చైర్మన్ సీతాపతి పిలుపునిచ్చారు. సోమవారం పీహెచ్ సీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 8 వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు అన్ని పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లో టీకాలు వేయించుకోవాలన్నారు.

గ్రామాల్లో పశుగ్రాస కేంద్రాల ఏర్పాటు



గుడుపల్లె : వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పశువులకు గడ్డి అందిం చేందుకు ఆయా గ్రామాల్లో పశుగ్రాస ఏర్పాట్లు చేయనున్నట్లు పశువైద్యుడు డాక్టర్ వంశీ పేర్కొన్నారు. సోమవారం రాళ్ళగంగ మాంబ ఆలయ ఆవరణలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు గడ్డి కొరత నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. బోరున్న రైతు పచ్చిగడ్డి పెంచితే ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అందిస్తుందన్నారు. దీని ద్వారా రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు వీలవుతుందన్నారు. మండలంలో 82 మంది పశుగ్రాసం పెంచే రైతులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శ్రీనివాస్, డైరీ ఏపీఎం పార్వతీ, ఉపాధి హామీ ఏఈ అశోక్ పాల్గొన్నారు.

టీచర్ మునిరత్నంకు సన్మానం



వి.కోట : కొంగాటం పంచాయతీ మందలకుంట ఉపాధ్యాయుడు మునిరత్నంను ఉపాధ్యాయులు సోమవారం సన్మానించారు. స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో పదవీ విరమణ సన్మానసభ నిర్వహించారు. గత 32 ఏళ్ళుగా ఉపాధ్యాయుడిగా ఉంటూ ఎస్‌జీటీగా పదవీ విరమణ చెందుతున్న ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఎంపీపీ సులోచన, ఎంఈవో చంద్రశేఖర్, ఉపాధ్యాయులు ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సత్కరించారు.

వందశాతం ఉత్తీర్ణతకు చర్యలు తీసుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

కుప్పం : సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడంతోపాటు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించడం వార్డెన్ల కర్తవ్యమని అడ్వైజరీ కమిటీ చైర్మన్, సభ్యులు అన్నారు. కుప్పం, రామకుప్పం, గుడుపల్లె మండలాల పరిధిలోని ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల వార్డెన్లతో సోమవారం సలహా కమిటీ సమావేశమైంది. కమిటీ చైర్మన్ అయిన ఎంపీపీ సాంబశివం, సీఎం పీఏ మనోహర్, రెస్కో చైర్మన్ పిఎస్.మునిరత్నం, జడ్పీటీసీ రాజ్‌కుమార్‌లు ఆయా వసతి గృహాల్లోని ఖాళీలు, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, పదో తరగతి పరీక్షా ఫలితాల గురించి ఆరా తీశారు. ప్రతి వసతి గృహంలోనూ 50కి పైగా సీట్లు ఖాళీగా ఉన్న విషయం వారి దృష్టికి వచ్చింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నా విద్యార్థులు ఎందుకు చేరడంలేదని వార్డెన్లను ప్రశ్నించారు. తాము ఎంతగా ప్రచారం చేస్తున్నా, విద్యార్థులు హాస్టళ్లలో చేరడానికి ముందుకు రావడంలేదని చెప్పారు. ఎంపీపీ సాంబశివం, పిఎస్.మునిరత్నం మాట్లాడుతూ ప్రతి వసతి గృహంలో పదోతరగతి పరీక్షా ఫలితాలను గమనిస్తే ఘోరంగా ఉన్నాయన్నారు. ఇక మీదట ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు ఒక టీమ్‌గా చేరి, ప్రతి మూడు నెలలకోసారి విద్యార్థుల ప్రగతి గురించి ఆరా తీసి ఫలితాలు వంద శాతం సాధించేలా కృషి చేయాలని సూచించారు. మరికొందరు హాస్టల్ వార్డెన్లు మాట్లాడుతూ గతంలో 3 నుంచి 7 తరగతుల వరకూ విద్యార్థులకు ట్యూషన్ నిర్వహించేందుకు హాస్టళ్లకు విద్యా వలంటీర్లను నియమించేవారని, ఇప్పుడా వ్యవస్థ లేదని గుర్తు చేశారు. గుడుపల్లె బీసీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ మాట్లాడుతూ తమ హాస్టల్ భవనం సౌకర్యంగా లేదన్నారు. పాఠశాలకు దూరంగా ఉండడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సీఎం పీఏ మనోహర్ మాట్లాడుతూ తహసీల్దారుతో మాట్లాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సమీపంలో ఒక ఎకరా స్థలం కేటాయించేలా లేఖ రాయాలని ఏఎస్‌డబ్ల్యువో టి.చిన్నప్పకు సూచించారు. కార్యక్రమంలో కుప్పం ఎంపీడీవో రామచంద్ర, గుడుపల్లె ఎంఈవో శ్రీదేవి, ఎఎస్‌డబ్ల్యుఒ టి.చిన్నప్ప, వార్డెన్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల గురించి ప్రచారం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సాంబశివం

కుప్పం: ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి విస్తృత ప్రచారం చేయాలని ఎంపీపీ సాంబశివం, జడ్పీటీసీ రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. కుప్పం మండల సచివాలయంలో సోమవారం సర్పంచులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నా, వాటిని ప్రజల్లోకి తీసుకుపోవడంలో ప్రజా ప్రతినిధులు వెనుకబడ్డారన్నారు. చంద్రన్న బీమా పథకంలో మండలం నుంచి కేవలం 52 వేల మందే సభ్యులుగా చేరారని, మిగిలిన అర్హులైన అందరూ చేరేలా ప్రజల్లో చైతన్యం తేవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. మార్కెట్టు కమిటీ మాజీ చైర్మన్ సత్యేంద్రశేఖర్ మాట్లాడుతూ బీసీలలో కాపులను చేర్చాలనడానికి తాము ఎప్పుడూ మద్దతు పలుకతామన్నారు. ఎంపీడీవో రామచంద్ర మాట్లాడుతూ పదవీకాలం ముగింపు దశకు వచ్చిందన్న నిరాసక్తతో మరేదో కానీ, సర్పంచులు ఇంతకు ముందున్నంత ఉత్సాహంగా సభలు, సమావేశాల్లో పాల్గొనడం లేదని అన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్లను నిర్మించుకోమంటే, ఇప్పటిదాకా కుప్పం, నూలుకుంట పంచాయతీల్లో మాత్రమే ఆ పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలినవారు కూడా నిర్మించుకోవాలని, లేదంటే నిధులు వెనక్కు వెళ్లే ప్రమాదం కూడా లేకపోలేదని హెచ్చరించారు. మరుగుదొడ్ల నిర్మాణం వందశాతం పూర్తయ్యేందుకు సహకరించాలని కోరారు.

ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారిద్దాం



ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ

వి.కోట : పిల్లలకు ప్రాణాంతకంగా మారిన తట్టు, రుబెల్లా వ్యాధులను నిర్మూలించేందుకు ప్రభుత్వం ఎంఆర్ వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెచ్చిందని ఎంపీపీ సులోచన అన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో వైద్యులు లలిత, మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు ఎంఆర్ వ్యాక్సిన్ పై అవగాహన ర్యాలీని ప్రాంభించారు. ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి చిన్నారులందరికీ ఈ టీకాలను వేయనున్నారన్నారు. ఈ టీకా వల్ల తట్టు, రుబెల్లా వ్యాధులను సమూలంగా నిర్మూలించవచ్చన్నారు. మండల పరిధిలో 21,663 మంది పిల్లలు లక్ష్యంగా టీకాలు వేసేందుకు వైద్య సిబ్బందికి సూచనలు చేశామన్నారు. దీని ఆవశ్యకతను గుర్తించి ప్రతి తల్లిదండ్రి విధిగా ఈ టీకాను వారి పిల్లలకు వేయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణంలోని లాంగ్‌బజారులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచు రామకృష్ణప్ప, ఎంపీడీవో బాలాజీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ ఛైర్మెన్ మునెప్ప, టీడీపీ అధ్యక్షులు రంగనాథ్, ఈవో శ్రీనివాసులు, వైద్యులు మురళీకృష్ణా, లలిత, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టార్బాలిన్ పట్టల పంపిణీ

శాంతిపురం : స్థానిక వ్యవసాయం కార్యాలయం వద్ద సోమవారం సబ్సిడీపై టార్బాలిన్ పట్టలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పుష్ప, వైస్ ఎంపీపీ ఉదయకుమార్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో అప్పోజి, ఏఈవో మహబూబ్‌బాషా, టీడీపీ నేతలు ఆర్ఎస్ మణి, విజయకుమార్, కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

సినిమాగైడ్

శ్రీమహాలక్ష్మి - దండుపాళ్యం-2
లక్ష్మీ మూవీలాండ్ - ఫిదా
ఎస్ఆర్ఎం - నిన్నుకోరి
మురుగన్ - మాయామాల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

శ్రీవారి ఆలయంలో 3 నుంచి పవిత్రోత్సవాలు

తిరుమల: శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల మూడు నుంచి ఐదో తేదీ వరకు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. బుధవారం అంకురారోపణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఏడాది పొడవునా జరిగే అర్చనలు, ఉత్సవాల్లో భక్తులు, సిబ్బంది వల్ల తెలిసో తెలియకో చేసిన దోషాలతో ఆలయ పవిత్రతకు భంగం కల్గకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరిగినట్లు ఆధారాలున్నాయి. 1962 నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది. ఉత్సవాల్లో భాగంగా మూడ్రోజులపాటు ఉదయం తొమ్మిది నుంచి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం ఆరు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ప్రత్యేకంగా అలంకరించిన ఆభరణాలతో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తారు. ఐదో తేదీన పూర్ణాహుతి నిర్వహిస్తారు.

ఆర్జిత సేవలు రద్దు: పవిత్రోత్సవాల నేపథ్యంలో రెండో తేదీ వసంతోత్సవం, సహస్రదీపాలంకారసేవ రద్దు చేశారు. మూడు నుంచి ఐదో తేదీ వరకు తిరుప్పావడ, నిజపాదర్శనం, కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్, వసంతోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి. ఆయా రోజుల్లో అర్చన, తోమాల సేవలను ఏకాంతగా నిర్వహిస్తారు.

రేపు ఆచార్య రుత్విక్ వరణం: పవిత్రోత్సవాలకు అంకురారోపణ జరిగే రోజున శ్రీవారి ఆలయంలో మూలవిరాట్ ఎదురుగా ఉదయం ఐదు గంటలకు ఆచార్య రుత్విక్ వరణం నిర్వహిస్తారు. అర్చకులకు విధుల కేటాయింపునే రుత్విక్ వరణం అంటారు. యాగకర్మలు, పుణ్యాహవచనం, హోమాలు, తదితర వైదిక కార్యక్రమాల నిర్వహకోసం ఒక్కొక్కరికి ఒక్కో బాధ్యతను అప్పగిస్తారు. సాక్షాత్తు శ్రీవారి ఆజ్ఞ మేరకు తాము విధులు పొందినట్టు అర్చకులు భావిస్తారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.29,640
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,735
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.41.50


మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	325.10
గరిష్ఠం	384.10
సగటు	351.91

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	35.00
గరిష్ఠం	43.00
రెండో రకం	
కనిష్ఠం	20.00
గరిష్ఠం	33.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	365.00
చెన్నై	: 372.00

నేటి నుంచి ఎంఆర్ టీకా కార్యక్రమం

డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి పిలుపు

చిత్తూరు టౌన్: జిల్లావ్యాప్తంగా మంగళవారం నుంచి ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రి వద్ద ఎంఆర్ వ్యాక్సిన్‌పై వైద్యాధికారులు, నర్సింగ్ విద్యార్థినుల ఆధ్వర్యంలో జరిగిన అవగాహన ర్యాలీని ఆమె మేయర్ హేమలతతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ‌X వో మాట్లాడుతూ... మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నుంచి 9 నెలల నుంచి 15 ఏళ్లలోపున్న పిల్లలను రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగానే మంగళవారం నుంచి సెప్టెంబర్ 8వతేదీ వరకు ఎంఆర్ వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకుని పిల్లలకు టీకా వేయించేలా వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వాస్పత్రులు, పీహెచ్‌సీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు టీకా వేస్తారని వివరించారు. దీనిని వేసుకోవడం ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవన్నారు. మేయర్ కటారి హేమలత మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌తో రెండు ప్రాణాంతకమైన వ్యాధులను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, డీఐవో రాంనారాయణరెడ్డి, జిల్లా క్షయవ్యాధి నివారణాధికారి రమేష్, జిల్లా పరిశీలకులు విజయలక్ష్మి, ఇన్‌చార్జి డీసీహెచ్‌ఎస్ ఎస్ఎన్‌మూర్తి, ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్, ఇన్‌చార్జి ఆర్‌ఎంవో శశికుమార్, వైద్యులు జానకీరావు, హరిప్రసాద్, డెమో నిర్మల తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంఅండ్‌హెచ‌X వో విజయగౌరి, మేయర్ హేమలత తదితరులు

'డయల్‌యువర్ ఎస్పీ'కి 22 ఫిర్యాదులు

చిత్తూరు టౌన్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందినట్లు ఏఎస్పీ రాధిక పేర్కొన్నారు. ఇందులో భూ తగాదాలు, అన్నదమ్ముల నడుమ ఘర్షణ, ఆస్తి వివాదం, బెల్టుషాపుల తొలగింపు తదితర సమస్యలున్నట్లు ఆమె వివరించారు. అనంతరం జరిగిన గ్రీవెన్స్‌సెల్‌కు 29 అర్జీలందగా, వీటిలో భూతాగాలు, కోర్టు కేసులు, చిట్టీ వ్యాపారంలో మోసం ఉన్నట్లు పేర్కొన్నారు.

8 నుంచి చిత్తూరులో మహిళా కానిస్టేబుళ్లకు శిక్షణ

చిత్తూరు టౌన్: జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో ఈనెల 7వతేదీ నుంచి మహిళా కానిస్టేబుళ్లకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఏఎస్పీ రాధిక తెలిపారు. తొలుత ఈనెల 1వతేదీ నుంచి శిక్షణ నిర్వహించాలని అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అయితే డీజీపీ నుంచి అందిన ఉత్తర్వుల మేరకు ఇందులో స్వల్పమార్పులు చేసినట్లు వివరించారు. ఈ మేరకు ఏడోతేదీ నుంచి జరిగే శిక్షణకు పలుజిల్లాల నుంచి వచ్చిన 255 మంది మహిళా కానిస్టేబుళ్లు హాజరు కానున్నారని ఆమె పేర్కొన్నారు

వాణిజ్యపన్నుల శాఖ అధికారుల బదిలీ

(ఆంధ్రజ్యోతి - చిత్తూరు)

వాణిజ్య పన్నుల శాఖలో పలువురు అధికారులు బదిలీ అయ్యారు. గుంటూరులో ఆడిట్ విభాగంలో డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తుండిన ఎస్.రాంబాబు చిత్తూరులో ఖాళీగా వున్న అప్పిల్లేట్ డీసీగా బదిలీ అయ్యారు. అలాగే చిత్తూరులో ఆడిట్ విభాగంలో అసిస్టెంట్ కమిషనర్‌గా వున్న వి.కిరణ్ చౌదరికి డీసీగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం విజయవాడలోని కమిషనర్ కార్యాలయానికి బదిలీ చేసింది. అసిస్టెంట్ కమిషనర్ సి.ఆర్.రాజేంద్ర చిత్తూరు డీసీ కార్యాలయంలో ఖాళీగా వున్న ఎల్‌టీయూ విభాగానికి బదిలీ అయ్యారు.

రెడ్‌క్రాస్ సొసైటీ భవనానికి స్థలం కేటాయింపు

చిత్తూరులో రెడ్ క్రాస్ సొసైటీ భవనంతో పాటు బ్లడ్ బ్యాంకు ఏర్పాటు కోసం ప్రభుత్వం స్థలం కేటాయించింది. ఇదివరకూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నగరం నడిబొడ్డున గాంధీకూడలిలో వుండిన మున్సిపల్ షాపింగు కాంప్లెక్సులో వుండేది. అయితే రోడ్డు విస్తరణ కోసమని ఆ కాంప్లెక్సును కూల్చివేశారు. దీంతో సొసైటీ భవనం, బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసుకునేందుకు అనువైన స్థలాన్ని కేటాయించేందుకు అనుమతించాలని కలెక్టర్ గత ఏప్రిల్ 20వ తేదీన ప్రభుత్వానికి లేఖ రాశారు. నగర పరిధిలో సర్వే నంబరు 432-2లో 9 సెంట్ల స్థలముందని, దాన్ని కేటాయించాలని ప్రతిపాదించారు. దానికి స్పందించిన ప్రభుత్వం సంబంధిత స్థలాన్ని రెడ్‌క్రాస్ సొసైటీకి పాతికేళ్ళ పాటు లీజుపై కేటాయించాలని, నామమాత్రపు లీజు కింద ఏడాదికి రూ. 100 చెల్లించాలని స్పష్టం చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. కేటాయించిన స్థలాన్ని నిర్దేశించిన అవసరానికే వాడుకోవాలని, మూడేళ్ళలోగా వినియోగంలోకి తేవాలని షరతు విధించింది.

వెయ్యి మంది బాలికలతో నేడు కరాటే ప్రదర్శన

చిత్తూరు సిటీ: చిత్తూరు కణ్ణన్ కళాశాల మైదానంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు భారీ కరాటే ప్రదర్శన జరగనుంది. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో వెయ్యిమంది బాలికలు పాల్గొననున్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బాలికలకు కరాటేవిద్య నేర్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా దశలవారీగా కరాటే శిక్షణ ఇవ్వనున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం జిల్లాకేంద్రంలో భారీ కరాటే ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించనున్నారు. కలెక్టర్ ప్రద్యుమ్న ముఖ్య అతిథిగా పాల్గొనే ప్రదర్శన రిహార్సల్‌ను సోమవారం ఎస్ఎస్ఏ అధికారులు పర్యవేక్షించారు.

కొత్తచెరువు పునరుద్ధరణ పనులకు

రూ.98.75 లక్షల నిధులు

చిత్తూరు సిటీ: కలికిరి మండలం మేడికుర్తి సమీపంలోని కొత్తచెరువు శాశ్వత పునరుద్ధరణ పనులకు ప్రభుత్వం రూ.98.75 లక్షల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. 2015లో జిల్లావ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు కొత్తచెరువు దెబ్బతింది. మరుసటి ఏడాది చెరువు తాత్కాలిక మరమ్మతు పనులకు అప్పటి కలెక్టర్ రూ.46.20 లక్షలు మంజూరు చేశారు. అయితే ఈ నిధులు చాలకపోవడంతో మరిన్ని కావాలంటూ ఆయన ప్రభుత్వ అనుమతి కోరుతూ రెండు, మూడుసార్లు లేఖలు రాశారు. దీనిపై స్పందించిన జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి రూ.98.75 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నేటి నుంచి పాల ఉత్పత్తుల ధరల పెంపు

శ్రీకాళహస్తి: ది కాళహస్తి కో-ఆపరేటివ్ మిల్క్ సొసైటీలో మంగళవారం నుంచి పాల ఉత్పత్తుల ధరలు పెంచుతున్నట్లు సంఘం చైర్మ‌X మునిరాజా నాయుడు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ అమల్లోకి తేవడంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ఆమేరకు 50 మి.లీ. ఐస్‌క్రీమ్ రూ.7, 100మి.లీ. ఐస్‌క్రీమ్ రూ.15, 750 మి.లీ. ఐస్‌క్రీమ్ రూ.120, కో‌X ఐస్‌క్రీమ్ రూ.25, కోవా కేజీ రూ.280, బాసంతి 100 మి.లీ. రూ.25, బాదంపాలు 250 మి.లీ. 25 వంతున విక్రయించనున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ మార్పును గమనించి సహకరించాలని చైర్మ‌X విజ్ఞప్తి చేశారు.

వేదిక్ వర్సిటీ ఇన్‌చార్జి వీసీగా

టీటీడీ జేఈవో భాస్కర్

మాతృసంస్థ సంస్కృత విద్యాపీఠానికి ఆచార్యుడిగా వెళ్లిన దేవనాథన్


బాధ్యతలు స్వీకరిస్తున్న భాస్కర్

తిరుపతి రూరల్: శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి వీసీగా సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు టీటీడీ జేఈవో పోలా భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీవారి అనుగ్రహంతోనే ఈ పదవి లభించిందన్నారు. వర్సిటీ సర్వతోముఖాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఇప్పటి వరకు వీసీగా పనిచేసిన కేఈ దేవనాథన్ తన మాతృసంస్థ అయిన రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠానికి ఆచార్యుడిగా వెళ్లారు. దేవనాథన్ మూడేళ్ల ఐదు నెలలపాటు వేదిక్ వర్సిటీ వీసీగా పనిచేశారు. ఇన్‌చార్జి వీసీగా టీటీడీ జేఈవో భాస్కర్‌ను నియమిస్తూ గవర్నర్ నరసింహన్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయనకు బాధ్యతలు అప్పగించారు. అనంతరం దేవనాథన్‌కు జరిగిన వీడ్కోలు సభలో పలువురు ఉద్యోగులు ఆయన్ను సన్మానించి, వర్సిటీకి చేసిన సేవలను ప్రశంసించారు. నూతనంగా ప్రారంభించిన ఆదర్శ వేద గురుకులం ఆయన మానస పుత్రికగా నిలుస్తుందని అభివర్ణించారు. వేద విజ్ఞానాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి వేద సైన్స్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి.. దేశంలోని ప్రముఖ వేదపండితులను, విజ్ఞానవేత్తలను ఒకే వేదికపైకి తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఏ.వీ.రాధేశ్యామ్, డీన్లు ఆచార్య శ్రీనివాసాచార్యులు, గోలి సుబ్రహ్మణ్యశర్మ, డాక్టర్ తారకరామ కుమార శర్మ, ఓఎస్డీ నాగారెడ్డి, పీఆర్వో డాక్టర్ టి.బ్రహ్మాచార్యులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాపీఠంతో సంస్కృత భారతీ ఎంవోయూ


ఒప్పంద పత్రాలను చూపుతున్న మురళీధరశర్మ, జనార్దనహెగ్డే, తదితరులు

తిరుపతి రూరల్: తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠంతో బెంగళూరుకు చెందిన సంస్కృత భారతీ.. సంస్కృత వాఙ్మయం ఈ-కంటెంట్‌పై సోమవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సందర్భంగా విద్యాపీఠం ఉపకులపతి ప్రొఫెసర్ మురళీధరశర్మ ఎంవోయూపై సంతోషం వ్యక్తం చేశారు. విద్యాపీఠం తరపున రిజిస్ట్రార్ ఆచార్య ఉమాశంకర్, సంస్కృత భారతి పక్షాన డాక్టర్ జనార్దన హెగ్డేలు ఒప్పంద పత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యాపీఠం సిబ్బంది, సంస్కృత భారతి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలే నాయక్.. సామాన్యుడు కాదు..!

మూడుసార్లు జైలుకు వెళ్లొచ్చిన వైనం

తిరుపతి (నేరవిభాగం): ఎలాంటి అనుమతులు లేకుండా టపాసులు తయారు చేస్తూ.. బాలకార్మికులచేత పని చేయిస్తున్న కాలేనాయక్ అలియాస్ రము సామాన్యుడు కాదు. ఇతడు నివాసం ఉంటున్న ఆటోనగర్ రాజీవ్‌గాంధీ కాలనీ వాసులైతే ఖల్ నాయక్ అని చెబుతుండటం గమనార్హం. ఇతనికి చెందిన గోడౌన్‌లో ఆదివారం రాత్రి జరిగిన పేలుడులో ఇద్దరు పిల్లలు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాలేనాయక్‌ను గురించి ఆరా తీస్తే.. ఆటోనగర్ రాజీవ్‌గాంధీకాలనీలో ఇతడు ఎదురు లేదన్నట్టుగా వ్యవహరిస్తుంటాడట. పిల్లలను అదిరించి, బెదిరించి... వీలు కాకుంటే డబ్బు ఆశ చూపించి పనులు చేయించుకుంటాడని తెలుస్తోంది. అందరితోనూ ఒకే సారి కాకుండా విడతలవారీగా పని చేయిస్తాడని స్థానికులు చెబుతున్నారు. పని చేస్తున్న పిల్లలకోసం వెళ్లిన పెద్దలను కూడా దబాయించి మాట్లాడతాడని అంటున్నారు. ఇతడి వద్ద పనిచేసే వారంతా పేదలు కావడంతో బెదిరింపులను భరిస్తున్నట్లు వెల్లడవుతోంది.

కఠిన చర్యలు తీసుకుంటాం



కాలేనాయక్‌పై కఠిన చర్యలు తీసుకుంటాం. పరారైన నాయక్‌ను పట్టుకునేందుకు రెండు ప్రత్యేక బృందాలను నియమించాం. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటాం. నివాసం ఉండటానికని గోడౌన్‌ను అద్దెకు తీసుకున్నాడు. చుట్టుపక్కల ఇళ్లు లేకపోవడంతో అక్రమంగా టపాసుల తయారీ బయట పడలేదు. ఈ విషయం తెలిసినవారుకూడా కూలికోసం మిన్నకుండిపోయారు. ప్రజలకూ బాధ్యతుంది. ఇలాంటి విషయాలు తెలిసినా, అనుమానం వచ్చినా తక్షణం పోలీసులకు తెలియజేయాలి.

- మునిరామయ్య, తిరుపతి ఈస్ట్ డీఎస్పీ

కేసులు కొత్తకాదు

తిరుచానూరు పోలీసు స్టేషన్‌లో కాలేనాయక్‌పై మూడు కేసులు నమోదైనట్టు పోలీసులు చెబుతున్నారు. అనుమతులు లేకుండా టపాసుల వ్యాపారం చేస్తున్నట్టు నమోదైన కేసులకు సంబంధించి ఇప్పటికి మూడుసార్లు జైలుకు వెళ్లివచ్చాడు. బయటకు వచ్చాక మళ్లీ అక్రమంగా టపాకాయలు తయారు చేస్తుండటం గమనార్హం. కొద్దిరోజులు జైలుకు వెళ్లి రావడమనేది అతడికి లెక్కలేదు. అందుకనే నిర్భయంగా అక్రమ వ్యాపారాన్ని సాగిస్తున్నట్టు తెలుస్తోంది. పేలుడు నేపథ్యంలో కాలేనాయక్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని పోలీసులు భావిస్తున్నారు.


కాలేనాయక్

గాలింపునకు రెండు బృందాలు

ఆదివారం పేలుడు ఘటన జరగ్గానే కుటుంబంతో కలిసి కాలేనాయక్ పరారయ్యాడు. పేలుడు సమయంలో అతడి భార్య సంఘటనా స్థలానికి కాస్త దూరంలో ఉన్నట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పేలుడు జరగ్గానే ఆమె హుటాహుటిన వెళ్లిపోయారట. ఆ తర్వాత వీరింటికి పోలీసులు వెళ్లేటప్పటికే పరారయ్యారు. ఇతడిని పట్టుకునేందుకు ఈస్ట్ డీఎస్పీ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. కాలే నాయక్ కాల్‌డేటాను పరిశీలించి అనుమానమున్న ప్రదేశాల్లో గాలింపు ప్రారంభించారు.

నాయక్‌పై రౌడీషీట్

అక్రమ వ్యాపారం నిర్వహించడమే కాకుండా బాల కార్మికులతో పనిచేయించి ఇద్దరి మృతికి కారణమైన కాలేనాయక్‌పై రౌడీషీట్ ఓపెన్ చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. నాయక్‌ను అదుపులోకి తీసుకున్న తక్షణం ఆయనపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి పోలీసు అధికారులను ఆదేశించినట్లు సమాచారం.

సెలవుకని వచ్చి.. అసువులు బాసి


మంజునాథ (పాత చిత్రం)

'ఆదివారం సెలవు రోజని ఇంటికొచ్చాడు. ఈ ఒక్క రోజు గడిచి ఉంటే బడికి వెళ్లేవాడు. హాస్టల్‌లో చేరేవాడు. ఇంతలో ఇలాగైంది' అంటూ మంజునాథ్ తల్లి దండ్రులు శివయ్య, వల్లెమ్మ విలపిస్తున్నారు. 13 ఏళ్ల వయసులో సంపాదించి పెట్టాల్సినంత అక్కర తమ కుటుంబానికి లేదన్నారు. కాలేనాయక్ కుమారుడు స్నేహంతోనే అక్కడికి వెళ్లి పేలుడులో ప్రాణాలు పోగొట్టుకున్నాడని సోమవారంవారు ఆవేదన చెందారు. శివయ్య, వల్లెమ్మలది పాలసముద్రం మండలం కొత్తవెంకటాపురం పంచాయతీ బాలక్రిష్ణాపురం. మంజునాథ్‌తోపాటు ముగ్గురు ఆడ పిల్లలున్నారు. మంజు చిన్నవాడు. కుటుంబ పోషణ, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా శివయ్య దంపతులు మూడేళ్ల కిందట తిరుపతికి వచ్చారు. ఆటో నడిపి జీవనం సాగిస్తున్నారు. ఆరు నెలల కిందట ఆటోనగర్ రాజీవ్‌గాంధీ కాలనీకి నివాసం మార్చారు. అక్కడికి దగ్గర్లోనే ఉంటున్న కాలే నాయక్ (టపాసుల తయారీదారు) కుమారుడితో మంజునాథ్‌కు పరిచయం ఏర్పడింది. కొంతకాలంగా చదువుకు దూరమైన మంజునాథ్ కాలేనాయక్ కొడుకుతో కలిసి గోడౌన్‌కు వెళ్లేవాడు. టపాసులు తయారు చేసేవాడు. ఇటీవల అతడిని నారాయణవనం ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతిలో చేర్పించారు. హాస్టల్ సీటు సోమవారం కేటాయిస్తామని ప్రభుత్వ వసతిగృహ అధికారులు చెప్పారు. ఈలోపు బంధువుల ఇంట్లో ఉండి మంజు పాఠశాలకు వెళ్లొచ్చేవాడు. ఆదివారం సెలవు కావడంతో తిరుపతికి వచ్చాడు. సోమవారం తిరిగి పాఠశాలకు వెళ్లాలి. హాస్టల్‌లో చేరాలి. కానీ, ఆదివారం రాత్రి జరిగిన పేలుడులో అసువులు బాశాడు. ఆదివారం సెలవుకు వాడు ఇంటికి రాకున్నా బతికుండేవాడంటూ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.


రోదిస్తున్న మంజునాథ్ తల్లి వల్లెమ్మ, తండ్రి శివయ్య

- తిరుపతి (నేరవిభాగం)

ఒరే అయ్యా.. ఎక్కడున్నావురా..!


మణికంఠ (పాత చిత్రం)

'పెంచి పెద్ద చేయాల్సిన తల్లిదండ్రులు వాడ్ని అనాథను చేసిపోయారు. పాచిపని చేస్తూ కంటికి రెప్పలా చూసుకున్నా. అవ్వా.. నిన్ను నేను చూసుకుంటాలే భయపడకు.. అంటుండేవాడు. చివరకు నా బంగారు మనవడే కనబడకుండా పోయాడు. ఒరే అయ్యా.. ఎక్కడున్నావురా..' అంటూ మణికంఠ అమ్మమ్మ సావిత్రి సోమవారం రోదిస్తోంది. తిరుపతి సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన టపాసుల గోడౌన్ పేలుడులో మణికంఠ మృతిచెందిన విషయం తెలిసిందే. సావిత్రి కూతురు కుప్పమ్మను తిరుపతికే చెందిన సుధాకర్‌కిచ్చి పెళ్లి చేశారు. లక్ష్మి పుట్టిన రెండేళ్లకు మణికంఠ పుట్టాడు. ఆ తర్వాత ఏడు నెలలకే కుప్పమ్మ చనిపోయింది. కొన్నాళ్లకు మణికంఠ తండ్రి సుధాకర్ మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. మణికంఠను మాత్రం అమ్మమ్మ చూసుకుంటోంది. ఇళ్లల్లో పాచిపని చేసుకుంటూ పెంచి పెద్ద చేసింది. ఉన్నంతలో బాగా చూసుకుంది. ఆటో నడిపే మణికంఠ తండ్రి సుధాకర్ 15 రోజుల కిందటే అనారోగ్యంతో రక్తం కక్కుకుని అనాథలా చనిపోయాడు. బుధవారం (ఆగస్టు 2వతేది) అతడి కర్మక్రియలు. ఈలోపే మణికంఠ మృతి చెందాడు. 'అవ్వా, నీకు నేనున్నాలే అని, చివరకు అన్యాయం చేసి మట్టిలో కలిసిపోయాడు' అంటూ సావిత్రి గుండలవిసేలా విలపిస్తోంది.


మణికంఠ అమ్మమ్మ సావిత్రి

- తిరుపతి (నేరవిభాగం)

బాణసంచా తయారీకి జిల్లాలో అనుమతుల్లేవ్..

విక్రయానికి మాత్రమే 15చోట్ల అనుమతులు: డీఎఫ్‌వో


డీఎఫ్‌వో శ్రీనివాసరెడ్డి

చిత్తూరు క్రైం: జిల్లాలో ఎక్కడా టపాసుల తయారీకి అనుమతుల్లేవు.అయితే సంవత్సరం పొడవునా టపాసులు విక్రయించడానికి 15మందికి లైసెన్సులు వున్నాయి. వీరుకూడా టపాసుల గోడౌన్లను జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాల్సి వుంటుంది. అయితే చాలాప్రాంతాల్లో జనావాసాల మధ్యే అక్రమంగా టపాకాయల తయారీ జరుగుతోంది. టపాకాయల తయారీని కుటీర పరిశ్రమగా చేసుకుని చాలా కుటుంబాలు జీవిస్తున్నాయి. ఇది తప్పని తెలిసినా విధిలేని పరిస్థితుల్లో చాలామంది ఈ వృత్తి ద్వారానే కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఏదైనా ప్రమాదం సంభవించినపుడు హడావిడిచేసే అధికారులు అక్రమ టపాసుల తయారీ నియంత్రణపై పూర్తిస్థాయిలో దృష్టి సారించడంలో విఫలమయ్యారనే చెప్పవచ్చు.దీపావళి సీజన్‌లో టపాకాయలు విక్రయించడానికి తాత్కాలికంగా ప్రొవిజనల్ లైసెన్సులు ఇస్తుంటారు. అయితే పండుగకు ముందే చాలామంది అక్రమంగా శివకాశి తదితర ప్రాంతాలనుంచి భారీగా టపాసులు తెప్పించి నిల్వ చేసి అమ్మకాలు సాగిస్తుంటారు. దీపావళి సీజన్ ముగిసిన తరువాత కూడా వాటిని గోడౌన్లలో వుంచి అక్రమంగా విక్రయాలు సాగిస్తుంటారు.జిల్లాలో ఉత్సవాలు, ఊరేగింపులు, జాతరలు, ర్యాలీలు, శవాల ఊరేగింపులు తదితరాల్లో చిత్తూరు టపాసులు, నాటు బాంబులు, చువ్వలే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటాయి. ఈ టపాసులన్నీ చిత్తూరులో తయారయ్యేవే.వీటిని అరికట్టాల్సిన రెవిన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖల అధికారులకు సమన్వయం లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.ఆదివారం కూడా తిరుపతిలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు బాలలు ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలకు తీరని విషాదం మిగిల్చారు.

అక్రమ నిల్వలపై సమాచారమివ్వండి

జనావాసాల మధ్య టపాసులు, మందుగుండు సామాగ్రి తయారు చేస్తున్నా, నిల్వ ఉంచినా 99499 91072నెంబరుకు సమాచారం అందించండి.ప్రమాదం జరిగిన తరువాత బాధపడడం కన్నా ముందే అప్రమత్తంగా వుండడం మేలని గుర్తించండి. టపాసుల తయారీ, నిల్వలపై సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా వుంచుతాం.

- శ్రీనివాసరెడ్డి, డీఎఫ్‌వో

పాల సేకరణలో హెరిటేజ్‌ది ప్రథమస్థానం


రైతు కుటుంబాలకు మందుల పంపిణీ

రజతోత్సవాల్లో ఈడీ నారా బ్రాహ్మణి

చంద్రగిరి మండలంలోని కాశిపెంట్ల వద్ద వున్న గోకుల్ హెరిటేజ్ ప్లాంట్‌లో సంస్థ రజతోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన సంస్థ ఈడీ నారా బ్రాహ్మణికి టీడీపీ మండలాధ్యక్షుడు గౌస్‌బాషా, కాశిపెంట్ల సర్పంచ్ గాలి సతీష్‌కుమార్, హెరిటేజ్ అధికారులు స్వాగతం పలికారు.ప్లాంట్ ప్రవేశ ద్వారం వద్ద హెరిటేజ్ కొత్త లోగోను ఆవిష్కరించిన బ్రాహ్మణి గోపూజ చేశారు. సంస్థ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం తిరుపతిలోని శ్రీసాయిసుధా మల్టీ సూపర్ స్పెషాలిటీ హస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించి వృద్ధులకు కళ్ళ జోళ్ళు, మందులు పంపిణీ చేశారు. పాల సేకరణ, ఉత్పత్తిదారులు, విక్రయ దారులకు గృహోపకరణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రాహ్మణి మాట్లాడుతూ ప్రస్తుతమున్న డెయిరీల్లో హెరిటేజ్ సంస్థే అత్యధికంగా పాలసేకరణ జరుపుతోం దన్నారు. ఏ డెయిరీ చేయని విధంగా హెరిటేజ్ సంస్థ రైతులకు అనేక సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు 1992లో చంద్రబాబు స్థాపించిన హెరిటేజ్ సంస్థ ఆయన వేసిన మార్గంలోనే పాతికేళ్ళు పూర్తి చేసుకుందని తెలిపారు.రైతుల సహకారంతోనే తమ సంస్థ అభివృద్ధి చెందిందని తెలిపారు. రైతుల సంక్షేమ కోసం నారా లోకేశ్ ఏర్పాటు చేసిన సంక్షేమ నిధి ద్వారా 33 సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రాయితీపై పశువుల దాణా అందించడంతో పాటు ఆవులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించడం జరుగుతోందన్నారు. పాడిరైతులకు కూడా 2 లక్షల రూపాయల ప్రమాద బీమా, చికిత్స కోసం 50 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు చెప్పారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రస్తుతమున్న 3.5 లక్షల మంది రైతులతో సంబంధాలను రెట్టింపు చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ఇప్పుడు 15లక్షల మందికి అందిస్తున్న తమ ఉత్పత్తులను 30లక్షలకు పెంచుకోవడమే లక్ష్యమన్నారు.అనంతరం ప్రమాదవశాత్తు మృతి చెందిన రైతు గోపాలప్ప కుటుంబానికి 2 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో గోకుల్ డీజీఎం వంశీధర్, జేడీ వేంకటేశ్వర రావు,శ్రీనివాస్, రామచంద్రనాయుడు, ప్రసన్న, డి.రామచంద్రనాయుడు, తులసీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

-చంద్రగిరి


విద్యార్థులను అభినందిస్తున్న ప్రధాన అధ్యాపకులు సైమన్ జేవియర్

కలికిరి సైనిక స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కలికిరి: దక్షిణమండల క్రీడా సమావేశంలో కలికిరి సైనిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. భువనేశ్వర్‌లో జరిగిన సైనిక పాఠశాలల దక్షిణ మండల క్రీడా సహ విద్యార్థుల ప్రణాళికా సమావేశంలో దక్షణ భారతదేశంలోని ఆరు సైనిక పాఠశాలలు విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో కలికిరి సైనిక్ స్కూల్ విద్యార్థులు సబ్ జూనియర్ ఫుట్‌బాల్, క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచి ట్రోపీలందుకున్నారు. జూనియర్ ఫుట్‌బాల్‌లో ఉత్తమ క్రీడాకారుడుగా పరమేశ్వర్ పాశ్వాన్ అవార్డు అందుకున్నారు. విజేత లుగా నిలిచిన విద్యార్థులకు సోమవారం పాఠశాలలో ఘనస్వాగతం పలికి అభినందించారు. ఫుట్‌బాల్ కోచ్ శ్రీధరన్‌ను, షిఫాబాషాను అధ్యాపకుడు కెప్టన్ సైమన్ జేవియన్ అభినందించారు. కార్యక్రమంలో వింగ్ కమాండర్ వీస్ డంగ్వాల్, పరిపాలనాధికారి స్క్వార్డన్ తదితరులు పాల్గొన్నారు.

వెంగమాంబ సాహిత్యంలో ఆధ్యాత్మిక శక్తి

ఘనంగా వెంగమాంబ 200వ వర్ధంతి ఉత్సవాలు ప్రారంభం

తిరుపతి (సాంస్కృతికం): తరిగొండ వెంగమాంబ తన సాహిత్యం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక శక్తి తరంగాలను వ్యాప్తి చేశారని వెంగమాంబ వాఙ్మయ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి కేజీ కృష్ణమూర్తి అన్నారు. స్థానిక అన్నమాచార్య కళామందిరంలో సోమవారం తరిగొండ వెంగమాంబ 200వ వర్ధంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన సాహితీ సదస్సుకు అధ్యక్షత వహించిన కేజీ కృష్ణమూర్తి మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలు అర్థం చేసుకునేందుకు వీలుగా జనరంజకమైన భాషలో వెంగమాంబ రచనలు చేశారన్నారు.వెంగమాంబ గద్యం, పద్యం,యక్షగాన రచనల ద్వారా భక్తిని చాటుకున్నారన్నారు. అనంతరం ఎస్కే యూనివర్శిటీ మాజీ వీసీ పి.కుసుమ కుమారి 'వెంకటాచల మహత్యం' కావ్యంపై ప్రసంగిస్తూ వెంగమాంబ రచనల్లో వైవిధ్యం మెండుగా ఉంటుందన్నారు. తిరుమల శేషాచల కొండలను అణువణువునా దర్శిస్తూ వెంకటాచల మహత్యం గ్రంథాన్ని రచించిందన్నారు. అనంతరం డాక్టర్ పి.బి.సాయికృష్ణయాచేంద్ర తరిగొండ వెంగమాంబ 'రుక్మిణీ కళ్యాణం' కావ్యంపై, కె.మధుజ్యోతి తరిగొండ వెంగమాంబ రచనల్లో గిరిజన జీవితం అంశంపై, డాక్టర్ ఐ.భాగ్యరేఖ తరిగొండ వెంగమాంబ సామాజిక దృక్పథం అనే అంశంపై, డాక్టర్ ఎస్.చాముండేశ్వరీరామ్ తరిగొండ వెంగమాంబ- యోగదర్శనం అనే అంశంపై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు ఇన్‌ఛార్జి ధనంజయులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయంత్రం ప్రాజెక్టు కళాకారుడు జి.మధుసూదన రావు బృందంచే భక్తి సంగీత గాత్ర కచేరి జరిగింది.


తరిగొండ వెంగమాంబ సాహితీ సదస్సులో మాట్లాడుతున్న కేజీ కృష్ణమూర్తి

మందార మకరందమెంత తియ్యనో..?

మందారపూవు ఎంత అందంగా ఉంటుందో మనకు తెలుసు. పూవు అందంతో పాటు అందులోని మకరందమెంత తీయగా ఉంటుందో సీతాకోకచిలుకకు మాత్రమే తెలుసు. ఈ చిత్రాన్ని చూస్తే అదే అనిపిస్తుంది. కేవీబీపురంలోని వనితారెడ్డి ఇంటి పెరట్లో పలురకాల పూలచెట్లున్నాయి. ఇందులో ప్రస్తుతం చామంతులు, గులాబీలు, మందారాలు పూలతో గుభాళిస్తున్నాయి. కనకాంబరాలు విరబూశాయి. ప్రత్యేకంగా వీరి పెరట్లోని మందారంచెట్టు ఒక్కోటి రెండురంగుల పూలు పూస్తుంది. ఈ పూల పెరట్లో రోజూ సీతాకోకచిలుకలు విహరిస్తు కనువిందు చేస్తున్నాయి. సోమవారం ఓ సీతాకోక చిలుక తెల్లమందారం పూవుపై ఇలా మకరందం గ్రోలుతూ కనిపించింది.



మందార పుష్పంలో మకరందాన్ని గ్రోలుతున్న సీతాకోకచిలుక

- కేవీబీపురం

తిరుమలలో భారీ వర్షం

57 మి.మీ. వర్షపాతం నమోదు

ఆంధ్రజ్యోతి, తిరుమల: తిరుమలలో చాలా రోజుల తర్వాత భారీ వర్షం కురిసింది. సోమవారం వేకువజాము నుంచి ఉదయం తొమ్మిది గంటల వరకు వాన కురవడంతో 57 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వేకువన దర్శనానికి వెళ్లే భక్తులు మాత్రం తడిసిముద్దయ్యారు. దర్శనం తర్వాత ఆలయం ముందు కొందరు గొడుగులతో కనిపించగా, మరికొందరు నాదనీరాజనం మండపం, షెడ్లకింద గుమికూడారు. పైకప్పులేని దుకాణాలు మూతపడ్డాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. కాలువలు పొంగిపొర్లాయి. కొద్ది రోజులుగా ఎండతీవ్రతకు వేడెక్కిన కొండ ఈ వర్షానికి బాగా చల్లబడింది. సోమవారం ఉష్ణోగ్రత యథావిధిగా నమోదైనా ఎండ తీక్షణత కనపడలేదు. రాత్రివేళలో పొగమంచుతో కూడిన చల్లటి గాలులు వీయడంతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది.


శ్రీవారి ఆలయం ముందు నిలిచిన వర్షపునీరు


నాదనీరాజనం వేదిక వద్ద గుమికూడిన భక్తులు


గొడుగులతో వస్తున్న భక్తులు

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

శ్రీకాళహస్తి రూరల్‌: మండలంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో రమణప్రసాద్‌ అధికారులకు సూచించారు. సోమవారం మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్‌ ఆదేశాల మేరకు పంట సంజీవిని, నీరు - ప్రగతి, హార్టికల్చర్‌, స్వచ్ఛభారత్‌, వ్యక్తిగత మరుగుదొడ్లు, సీసీరోడ్లు, వనం-మనం, కార్పొరేషన్‌ రుణాల మంజూరు తదితర పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఆగస్టు 4నాటికి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వెంకట్రామయ్య, సూపరింటెండెంట్‌ మహమ్మద్‌ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం వద్దంటూ వినతి



ఎస్‌ఐకు వినతిపత్రం అందజేస్తున్న ముస్లింలు

శ్రీకాళహస్తి అర్బన్‌: శ్రీకాళహస్తి పట్టణంలోని కో-ఆపరేటివ్‌ పొలసరపరా సంఘం ఎదురుగా ఉన్న మహబూబ్‌ సుభానీ జెండా పరిసరాల్లో మద్యం దుకాణం వద్దంటూ స్థానిక ముస్లింలు ఎక్సైజ్‌ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆమేరకు వారు సోమవారం ఎక్సైజ్‌ కార్యాలయానికి వెళ్లి ఎస్‌ఐ శివరావుకు వినతి పత్రం సమర్పించారు. ప్రార్థన కేంద్రం, జెండా చెట్టు ఉన్నచోట మద్యం దుకాణం ఏర్పాటు చేయొద్దని వేడుకున్నారు. ఉన్నతాధికారులతో సంప్రదించి సమస్య పరిష్కరిస్తామని ఎస్‌ఐ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గోరా, కాలేషా తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌ విద్యాసంస్థలను ప్రోత్సహించడం అన్యాయం

శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్‌ విద్యా సంస్థలను ప్రోత్సహించడం బాధాకరమని జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ అన్నారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో సోమవారం జరిగిన ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్‌ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం కార్పొరేట్‌ విద్యా సంస్థలకు తొత్తుగా మారిందన్నారు.ఫలితంగా ప్రభుత్వ విద్యాలయాలు నిర్వీర్యమౌతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్‌ విద్యా సంస్థలను నిర్వహించే వారే ప్రభుత్వంలో కీలకపాత్ర పోషిస్తుండటంతో ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. అనంతరం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుజిత్‌, కార్యదర్శిగా భానుప్రకాష్‌, సహాయ కార్యదర్శులుగా మస్తాన్‌, వెంకటేష్‌, హేమంత్‌, ఉపాధ్యక్షులుగా శశి, కుమార్‌, అమన్‌, సాయి, సంజుకిరణ్‌ను నియమించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నేత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహదేవప్ప సేవలు ఆదర్శనీయం



మహదేవప్పను సన్మానిస్తున్న దశరథాచారి

శ్రీకాళహస్తి: వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సీనియర్‌ అసిస్టెంట్‌ మహదేవప్ప సేవలు ఆదర్శనీయమని విశ్వబ్రాహ్మణ కో-ఆపరేటివ్‌ సొసైటీ డైరెక్టర్‌ దశరథాచారి అన్నారు. మహదేవప్ప సోమవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయనను పట్టణంలోని ప్రసన్న వరదరాజస్వామి ఆలయ కల్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దశరథాచారి మాట్లాడుతూ మహదేవప్ప సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాస్టల్‌ వార్డెన్లు మునీంద్ర, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్‌ ఇంట్లో పట్టపగలు చోరీ

● 30 గ్రాముల బంగారం అపహరణ



బాధితుల నుంచి వివరాలు సేకరిస్తున్న పోలీస్‌

శ్రీకాళహస్తి అర్బన్‌: శ్రీకాళహస్తి పట్టణంలోని బీపీ అగ్రహారానికి చెందిన సుబ్బారెడ్డి అనే పెయింటర్‌ ఇంట్లో చోరీ జరిగింది. బాధితుల కథనం మేరకు... సుబ్బారెడ్డి సోమవారం పనికి వెళ్లాడు. భార్య, పిల్లలు సొంతపనులపై బయటకు వెళ్లారు. వారు సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చే సరికి తలుపులు తెరిచి ఉండడంతో చోరీ జరిగినట్టు గుర్తించి 1వ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుపతి నుంచి క్లూస్‌టీం సంఘటనా స్థలంలో వేలిముద్రలను సేకరించారు. ఇందులో 30 గ్రాముల బంగారం చోరీ జరిగినట్లు నిర్ధారించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'అందరికీ ఇళ్లు'లో అక్రమాలపై విచారణ జరపండి

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ నిధులపై నిర్లక్ష్యమేల? ● తాగునీటి సమస్య పరిష్కరించండి : కౌన్సిల్‌ సమావేశంలో సభ్యుల ధ్వజం





సమావేశంలో నిరసన తెలుపుతున్న వైసీపీ సభ్యులు - కలుషిత నీటిని చూపుతున్న నాగరాజమ్మ - మాట్లాడుతున్న పార్థసారథి

శ్రీకాళహస్తి: 'అందరికీ ఇళ్లు' పథకంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని టీడీపీ 18వ వార్డు కౌన్సిలర్‌ నివేదిత మోరె డిమాండ్‌ చేశారు. పురపాలక సంఘ కార్యాలయంలోని జయరామరావు కౌన్సిల్‌హాలులో సోమవారం వైస్‌చైర్మన్‌ ముత్యాల పార్థసారథి, ఇన్‌చార్జి కమిషనర్‌ రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్‌ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మోరె మాట్లాడుతూ అందరికీ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపికలో కార్యాలయంలోని కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. కొంత మంది సిబ్బంది కౌన్సిలర్లకు ఫోన్‌ చేసి లబ్ధిదారుల ఎంపికకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు డిమాండ్‌ చేస్తున్నారన్నారు.ఇందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, అర్హులందరికీ ఇళ్లు కేటాయించాలన్నారు. కొండమిట్ట ప్రాంతంలో పురపాల సంఘానికి చెందిన 1.14 ఎకరాల స్థలం ఆక్రమణకు గురికాకుండా చూడాలన్నారు. అంతకు మునుపు వైసీపీ ఫ్లోర్‌లీడర్‌ మిద్దెల హరి, డిప్యూటీ ఫ్లోర్‌లీడరు బాలకృష్ణయ్య మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ నిధులు రూ.1.50 కోట్లు వెనక్కు వెళ్లిపోయాయన్నారు.ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. సబ్‌ప్లాన్‌ నిధుల పట్ల నిర్లక్ష్యంచూపితే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అధికార, విపక్ష సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సమస్యను ఇంజనీరింగ్‌ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కొన్ని వార్డుల్లో తాగునీరు కలుషిత మవుతుండటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టాలన్నారు. వైసీపీ కౌన్సిలర్‌ నాగరాజమ్మ మాట్లాడుతూ 34, 35వ వార్డుల పరిధిలో కుళాయిల్లో వస్తున్న నీరు మురుగును తలపిస్తోందన్నారు. కలుషిత నీటిని సీసాలో తీసుకొచ్చి సభకు చూపించారు. బీజేపీ కౌన్సిలర్‌ లత మాట్లాడుతూ తన వార్డులో ఓ ప్రైవేటు కళాశాల నిర్వాహకుడు ఆక్రమించుకున్న స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలన్నారు. వైసీపీ ఫ్లోర్‌లీడర్‌ హరి మాట్లాడుతూ పట్టణంలో ఇళ్ల మధ్య మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో మద్యం దుకాణదారులు పురపాలక సంఘ స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారని, వాటిని తొలగించాలన్నారు. బస్టాండు పరిసరాల్లో ట్రాఫిక్‌ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. బీజేపీ కౌన్సిలర్‌ ఆర్కాడు ముత్తు మాట్లాడుతూ పట్టణంలో రూ.20 కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన పైపులైన్‌ ద్వారా ఇప్పటికీ చుక్కనీటిని విడుదల చేయలేదన్నారు. దీంతో ప్రజా నిధులు మట్టిపాలయ్యాయన్నారు. ఈ అక్రమాలపై విచారణ జరపాలన్నారు. వైస్‌చైర్మన్‌ పార్థసారథి మాట్లాడుతూ అందరికీ ఇళ్ల పథకంలో లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటిస్తామని హామీ ఇచ్చారు. అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీరు తదితర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. ఇంత వరకు జరిగిన అభివృద్ధి పనుల వివరాలను సభకు తెలియజేశారు.

కౌన్సిలర్లు విజయకుమార్‌, ప్రసాదరావు, మునికృష్ణ, దుర్గాప్రసాద్‌, జయ, సుప్రజ, అనిత, లీలావతి, మౌనిక, ఉదయ్‌కుమార్‌, మిన్నల రవి, గురునాగరాజు, బషీర్‌, మహలక్ష్మి, గీత, రంగయ్య, ధర్మయ్య, కాంతమ్మ, పుష్ప, కో-ఆప్షన్‌ సభ్యుడు షాకీరాలీ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అనాలోచిత చర్యలతో... ప్రజలకు తప్పని అవస్థలు



జలమయమైన శుకబ్రహ్మాశ్రమ రోడ్డు

శ్రీకాళహస్తి అర్బన్‌: శ్రీకాళహస్తి పురపాలక సంఘం అధికారుల అనాలోచిత చర్యతో నిత్యం అవస్థలు పడుతున్నామని శుకబ్రహ్మాశ్రమ ప్రాంత వాసులు వాపోతున్నారు. ఇటీవల ఈ ప్రాంతానికి మురుగు కాలువలు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో అధికారులు సరైన ప్రణాళిక లేకుండా కాలువలను రోడ్డుకు అనుసంధానం కాకుండా నిర్మించారు. రోడ్డు కన్నా కాలువలు బాగా ఎత్తుగా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో క్రాస్‌ రోడ్డువద్ద రోడ్డు దాటేందుకు కల్వర్టు కూడా కట్టడంతో సాఫీగా ఉన్న రోడ్డు దాదాపు రెండు అడుగుల గుంటగా మారింది. దీంతో వాహనాలు అదుపు తప్పి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇక వర్షం పడితే నీరు రోడ్డు మీదే స్తంభించి చెరువును తలపిస్తోంది. తరచూ ఇలా నీరు నిల్వచేరడంతో చక్కగా ఉన్న సిమెంటు రోడ్డు రాళ్లతేలి అధ్వానంగా తయారైంది. ఈ క్రమంలో సోమవారం వేకువజామున కురిసిన వర్షానికి రోడ్డుపై నీరు భారీగా నిలిచిపోయింది. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు, పాదచారులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

బస్సుఢీకొని మహిళకు గాయాలు



మహిళను ఢీకొన్న బస్సు

శ్రీకాళహస్తి అర్బన్‌: శ్రీకాళహస్తి పట్టణంలోని మరాఠీపాళెంకు చెందిన రామలక్ష్మమ్మ వైద్య సేవలకు ఆర్టీసీ బస్టాండు సమీపంలోని ఓ ప్రైవేట్‌ ఆస్పత్రికి వచ్చింది. తిరిగి ఇంటికి వెళ్ళేందుకు పీవీరోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా ఓ ప్రైవేటు బస్సు ఢీకొంది. దీంతో స్వల్పంగా గాయపడిన ఆమె అక్కడే ఉన్న ప్రైవేట్‌ ఆస్పత్రిలో చికిత్స పొందింది. ఈ ఘటనపై పోలీసు కేసు నమోదు కాలేదు. కాగా, పట్టణంలోని రద్దీగా ఉండే పీవీరోడ్డు, ఆర్టీసీ కూడలి తదితర ప్రాంతాల్లోకి ప్రైవేట్‌ బస్సులను అనుమతించడంపై స్థానికులు మండిపడుతున్నారు. రద్దీ ప్రాంతాల్లో ప్రైవేటు బస్సులు వేగంగా వెళుతుండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాగే ట్రాఫిక్‌కు కూడా తీవ్రసమస్యగా మారుతోందని ఆరోపిస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం ప్రమాదస్థలంలో కాసేపు బస్సును ఆపేసి, అధికారులు ఈ ప్రాంతాల్లో ప్రైవేటు బస్సులను నియంత్రించాలని ప్రజలు డిమాండ్‌ చేశారు.

ముక్కంటి సేవలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరుడిని సోమవారం కోల్‌కత్తా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జయనారాయణ పటేల్‌ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మోహన్‌, పీఆర్వో హరిబాబు యాదవ్‌, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో మట్కా నిర్వాహకులు

శ్రీకాళహస్తి అర్బన్‌: పట్టణంలోని కుమారస్వామితిప్ప వద్ద మట్కా (లాటరీ) నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రహస్యంగా చీటీలపై నెంబర్లు రాసిస్తూ మట్కా సాగిస్తున్నారంటూ స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.దీంతో దాడి చేసి మట్కా నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి మట్కా కాగితాలు, కొంత నగదు స్వాధీనం చేసుకుని స్టేషన్‌ కు తరలించారు.

సినిమా గైడ్

శ్రీకాళహస్తి

సాయిరాం	: ఫిదా
బలరాం	: గౌతమ్‌నందా
శ్రీనివాస	: నిన్ను కోరి
విజయలక్ష్మి	: వాసుకి
ఆర్‌.ఆర్‌	: బాహుబలి-2
రామచంద్ర	: దువ్వాడ జగన్నాథం

3న ఉచిత వైద్య శిబిరం

వరదయ్యపాళెం : తిరుపతిలోని స్విమ్స్‌, సాయిసుధా మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల ఆధ్వర్యంలో 3వ తేదీన మండలంలోని కువ్వాకుల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్‌ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటర్‌ హర్షవర్ధన్‌ ఓ ప్రకటనలో తెలిపారు. శిబిరంలో అన్ని వ్యాధులకు వైద్య సేవలు అందించి, మందులు పంపిణీ చేస్తామని, దీనిని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

ఉపాధి కూలీలకు టార్పాలిన్‌ పట్టల పంపిణీ

వరదయ్యపాళెం : మండలంలోని 499 ఉపాధి పథకం గ్రూపులకు టార్పాలిన్‌ పట్టలను ఉచితంగా అందించినట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం రాజు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ జీవమ్మ, ఉపాధి ఏపీవో భానుప్రియ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పట్టాభి రామాలయాన్ని దర్శించాలని లోకేశ్‌కు ఆహ్వానం

వాల్మీకిపురం: టీటీడీ ఆధీనంలోని వాల్మీకిపురం శ్రీపట్టాభిరామాలయాన్ని దర్శించాలని రాష్ట్ర ఐటీ, గ్రామీణాభివృద్ధిశాఖామంత్రి నారా లోకేశ్‌ను సోమవారం టీడీపీ నాయకుడు మొర్రంరెడ్డి రాంకుమార్‌రెడ్డి ఆహ్వానించారు. అమరావతి సచివాలయంలో మంత్రి లోకేశ్‌తో ఆయన మాట్లాడుతూ భద్రాచలం రామాలయంకు ఉన్న ప్రాముఖ్యత, చరిత్ర వాల్మీకిపురం రామాలయానికి ఉందని, మీరు ఆలయంలో స్వామివారిని దర్శించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి జిల్లా పర్యటనలో వస్తానని చెప్పారన్నారు. వాల్మీకిపురంలో పురాతన హరిమందిరం రెండేళ్ల క్రితం వర్షాలకు కూలిపోయిందని, అదేస్థానంలో అదేతరహాలో నూతనంగా హరిమందిర పునర్నిర్మాణ పనులను చేయించాలని కోరామన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం



గుర్రంకొండ: తరిగొండలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి కల్యాణాన్ని వేదపండితులు ఘనంగా నిర్వహించారు. స్వామివారు జన్మనక్షత్రమైన స్వాతీ నక్షత్రం రోజున కల్యాణం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా ఉదయాన్నే స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, తోమాలసేవ, అర్చన, అభిషేకాలను, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఈవో వెంకటయ్య, ఏఈవో ధనుంజయలు, అర్చకులు కాంతాచార్యులు, గోపాలభట్టార్, కృష్ణప్రసాద్, కృష్ణరాజ్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వరుణయాగం



మల్లయ్యకొండలో వరుణయాగం చేస్తున్న దృశ్యం

తంబళ్లపల్లె: ప్రాచీన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మల్లయ్యకొండలో సోమవారం వర్షం కోసం వరుణయాగం నిర్వహించారు. ఈవో మునిరాజ, మల్లయ్యకొండ చైర్మనX గంగుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం ఆరుగంటల నుంచి పూజారి ఈశ్వరయ్య వరుణయాగం నిర్వహించి భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ వరుణయాగానికి భక్తులు అధికసంఖ్యలో వచ్చారన్నారు. యాగం పూర్తికాక ముందే వర్షం కురవడంతో భక్తులు స్వామివారికి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు పీజే శివారెడ్డి, వెంకటరమణారెడ్డి, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోల విధుల బహిష్కరణ



సామూహిక సెలవు పత్రాన్ని అందజేస్తున్న వీఆర్వోలు

పెద్దతిప్పసముద్రం: పీటీఎం మండల వీఆర్వోలు అందరూ మూకుమ్మడిగా సెలవు ప్రకటించి విధులను బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పట్టెంవాండ్లపల్లె వీఆర్వో షంషాద్‌వల్లిపై జరిగిన దౌర్జన్యానికి నిరసనగా విధుల బహిష్కరణ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మఠం భూముల వ్యవహారంలో ఏ సంబంధం లేని వీఆర్వో షంషాద్‌వల్లిని టార్గెట్ చేస్తూ ఓ పార్టీ నాయకులు, కొంతమంది రైతులు తహసీల్దార్ కార్యాలయంపై దండయాత్ర చేసినట్లు మూకుమ్మడిగా చుట్టుముట్టడం, దుర్భాషలాడడం తమను బాధించిందన్నారు. చేయని తప్పుకు వీఆర్వోను బలిపశువును చేయడం ఎంతవరకు న్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సామూహిక సెలవు పత్రాన్ని తహసీల్దార్‌కు అందించి తాము నిరవధికంగా విధులను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై తహసీల్దార్ మాట్లాడుతూ వీఆర్వోల సామూహిక సెలవు విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, వీఆర్వోలు రాజన్న, అహ్మద్‌బాషా, ఖాదర్‌బాషా, షంషాద్‌వల్లి, అమరనారాయణ, నారాయణ, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

రియల్టర్లకు కొమ్ముకాస్తున్న అధికారులు

సీపీఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు

పెద్దతిప్పసముద్రం: 550ఎకరాల మఠం భూమిని కాజేసేందుకు రియల్టర్లు వచ్చారు...వారికి సహకరించి రైతుల నోళ్లు కొట్టి భూములు లాక్కొనేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. బాధిత రైతులకు అండగా నిలుస్తాం. ఎంతస్థాయికైనా పోరాడుతాం అని సీపీఐ జిల్లా కార్యదర్శి రామానాయుడు పేర్కొన్నారు. గతవారం రోజులుగా మండలంలోని పట్టెంవాండ్లపల్లె పంచాయతీ కుక్కలపల్లెకు చెందిన రైతులు తమ భూములకు 1బిలు ఇవ్వాలని ఆందోళనలు, ధర్నాలు చేయడం, ఓరైతు ఆత్మహత్యాయత్నం చేయడం తెలిసిందే. సోమవారం కుక్కలపల్లె రైతులకు మద్దతుగా సీపీఐ బృందం కుక్కలపల్లెకు వెళ్లి బాధిత రైతులతో మాట్లాడారు. వివాదాస్పద మఠం భూములను పరిశీలించారు. రైతుల వద్దనున్న రిజిస్ట్రేషనX డాక్యుమెంట్లను పరిశీలించారు. గ్రామంలో రైతులతో సమావేశమై వారికి మద్దతుగా పోరాటం చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని 1బిలు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సమస్య తమ పరిధిలో లేదని ఉన్నతాధికారుల వద్ద తేల్చుకోవాలని తహసీల్దార్ హనుమంతు, వీఆర్వో షంషాద్‌వల్లి స్పష్టం చేయడంతో సీపీఐ నాయకులు వారితో వాగ్వాదానికి దిగారు. ఈసందర్భంగా తహసీల్దార్ కార్యాలయం అరుపులు, కేకలతో దద్దరిల్లింది. ఒక దశలో వీఆర్వోపై మూకుమ్మడిగా రైతులు, నాయకులు విరుసుకుపడ్డారు. అనంతరం కార్యాలయం బయటకు వచ్చి గేట్‌ముందు ధర్నా చేశారు. రెవెన్యూ అధికారులు అమ్ముడుపోయారని వీరి అవినీతిని ఎండగడతామంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తమ పరిధిలోని అంశంపై తమను వేధించడం దౌర్జన్యానికి దిగడం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, నియోజకవర్గ కార్యదర్శి మనోహర్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ, అంజనప్ప, తదితరులు పాల్గొన్నారు.



కుక్కలపల్లె మఠం భూముల రికార్డులను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

ఆసుపత్రిలో సిబ్బంది లేకపోతే చర్యలు



వైద్యుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న ఎంపీడీవో, ఎంపీపీలు

గుర్రంకొండ: ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో సిబ్బంది లేకపోతే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఎంపీడీవో వెంకటశివ, ఎంపీపీ చంద్రశేఖర్‌లు అన్నారు. ఆంధ్రజ్యోతిలో సోమవారం పురిటినొప్పులు వస్తే ఆగాల్సిందే అన్న శీర్షిక ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో ప్రభుత్వాసుపత్రిలో తనిఖీచే శారు. ఆసుపత్రిలో ఎంతమంది సిబ్బంది ఉన్నారని వివరాలను డాక్టర్ మహ్మద్‌రఫీక్‌ను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఆసుపత్రికి కాన్పుల కోసం అధికంగా గర్భవతులు వస్తారని తెలిసినా సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని వైద్యులను అడిగారు. ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా సిబ్బందిని నియమించాలన్నారు.

శాంతి భద్రతల పర్యవేక్షణ

అందరి బాధ్యత

పెద్దమండ్యం: సమాజంలో శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీసులతో పాటు ప్రజలు కూడా బాధ్యత వహించాలని ములకలచెరువు సీఐ రుషికేశవ పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషనX లో సోమవారం నియోజకవర్గంలోని ఎస్ఐలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరలో ఆనX లైనX లో నమోదు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు కూడా కేసు వివరాలు ఆనX లైనX లో చూడవచ్చన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీసీటీఎంఎస్ ప్రాజెక్టు ప్రారంభించనున్నట్లు చెప్పారు. సిద్ధవరంలోని కస్తూరిబా పాఠశాలను ఎస్ఐ శంకరమల్లయ్య దత్తత తీసుకున్నట్లు చెప్పారు. ములకలచెరువు, పీటీఎం, తంబళ్లపల్లె ఎస్ఐలు కూడా పాఠశాలలు, హాస్టళ్లు దత్తత తీసుకున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు శంకరమల్లయ్య, రవికుమార్, నరేష్‌కుమార్, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటా

ఆడిటర్ మలిగి మధుసూదనX రెడ్డి

పెద్దమండ్యం/ కురబలకోట/తంబళ్ళపల్లె: గ్రామీణ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తనవంతు చేస్తున్నట్లు తంబళ్లపల్లెకు చెందిన ఆడిటర్ మలిగి మధుసూదనX రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మోడల్ స్కూల్, జడ్పీహైస్కూల్ విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సు పాసులను అందజేశారు.ఈకార్యక్రమంలో కృష్ణారెడ్డి, ఆర్టీసీ సిబ్బంది గంగయ్య, వేణుగోపాల్, జీకే మూర్తి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కురబలకోట మండలం అంగళ్లు, కురబలకోట, ముదివేడు మోడల్ స్కూళ్లలో విద్యార్థులకు తన సొంత నిధులతో ఉచిత బస్సు పాసులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అధ్యాపకుడు మలిగి రాఘవరెడ్డి, హెచX ఎం వాసుదేవరెడ్డి, ఆర్టీసీ సిబ్బంది బాబ్జి, గంగయ్య, కోఆప్షనX మెంబర్ మైనుద్దీనX, తదితరులు పాల్గొన్నారు. తంబళ్లపల్లె మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల, ఉన్నత పాఠశాల, గోపిదిన్నె, కోసువారిపల్లె పాఠశాలల్లో సుమారు 500 మంది విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను వితరణగా అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆకుల రెడ్డెప్పరెడ్డి, దామోదర్‌రెడ్డి, కుమార్‌నాయుడు, బాలకృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బస్సుపాసులు అందజేస్తున్న మలిగి మధుసూదనరెడ్డి

మద్దినాయునిపల్లె

మాజీ సర్పంచX మృతి

ములకలచెరువు: మండలంలోని మద్దినాయునిపల్లె మాజీ సర్పంచX రెడ్డెప్ప సోమవారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తీవ్ర అస్వస్థతకు గురై కన్నుమూశారు. కాగా బీజేపీ నేత చల్లపల్లె నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫరీద్‌ఖానX, నాయకులు గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నాగరాజు, తదితరులు మాజీ సర్పంచX మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఓటర్ల నమోదుకు 1558 దరఖాస్తులు

ఓటరు నమోదు కార్యక్రమం ముగింపు సందర్భంగా సోమవారం ఓటర్ల నమోదుకు 1558 దరఖాస్తులు వచ్చినట్లు ఎన్నికల ఉప తహసీల్దార్ రెడ్డెప్ప తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో యువతీ, యువకులు ఓటర్ల నమోదుకు దరఖాస్తుచ చేసుకున్నారన్నారు.

అగ్నిప్రమాదంలో

పూరిల్లు దగ్ధం



కట్టుబట్టలతో మిగిలిన బాధితులు

తంబళ్లపల్లె: మండల కేంద్రంలోని గోపిదిన్నె పంచాయతీలోని రాగిమానుదిన్నెపల్లెలో జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.లక్ష ఆస్తి నష్టం వాటిల్లింది. గ్రామస్థుల కథనం మేరకు...రాగిమానుదిన్నెపల్లెకు చెందిన సిద్దారెడ్డి ఉదయం వంట కోసం కట్టెల పొయ్యి వెలిగించాడు. కట్టెలు ముట్టుకోకపోవడంతో కిరోసినX వేసి వెలిగించగా మంటలు ఎగిసిపడ్డాయని దీంతో పక్కనే ఉన్న గ్యాస్‌సిలిండర్ అంటుకోవడంతో పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం సంభవించిందన్నారు. ఈ అగ్ని ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని రూ.లక్ష ఆస్తి నష్టం జరిగింది. తహసీల్దార్, వీఆర్వోలు సంఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేశారు.

అనుమతి లేకుండా

ఇసుక తరలిస్తే చర్యలు



వాల్మీకిపురం: అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటేష్ హెచ్చరించారు. సోమవారం అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న 8ట్రాక్టర్లను పోలీసస్టేషనX కు తరలించి జరిమానా విధించి వదిలిపెట్టారు. ట్రాక్టర్ యజమానులకు, డ్రైవర్లకు అనుమతి ఉన్న రీచX ల నుంచి మాత్రమే ఇసుక తరలించాలని, ఇతర ప్రాంతాలకు ఇసుక తరలించేటప్పుడు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు.

సూక్ష్మపోషకాల పంపిణీ

సత్యవేడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు శ్రేయస్సుకోసం నిర్వహిస్తున్న భూసార పరీక్షలో సమస్యాత్మక భూములుగా తేలితే వంద శాతం రాయితీతో ఎరువులు, సూక్ష్మపోషకాలను పంపిణీ చేస్తామని వ్యవశాయ శాఖ సహాయ సంచాలకుడు మల్లికార్జునయ్య తెలిపారు. సోమవారం ఏడిఏ కార్యాలయంలో రైతులకు జింక్ మరియు జిప్సం ఎరువులను రైతులకు పంపిణీ చేశారు.



నోటు పుస్తకాల పంపిణీ



పుస్తకాల పంపిణీలో ఎంపీపీ వసంతమ్మ

నింద్ర: ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన నోటుపుస్తకాలు, ప్లేట్లు, దుప్పట్లను ఎంపీపీ వసంతమ్మ పంపిణీ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. కార్యక్రమంలో వార్డెన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

నింద్ర: పంచాయతీల్లో మురుగు కాల్వలు, వీధులు, గృహాల వద్ద పారిశుధ్యం లోపించకుండా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో మోహనవర్మ ఆదేశించారు. మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున గుంతల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, తాగునీటి ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో విధిగా క్లోరినేషన్ చేపట్టాలన్నారు. సమావేశంలో ఈవోపీఆర్డీ బాలకృష్ణయ్య పాల్గొన్నారు.

చట్టం ముందు అందరూ సమానులే

నాగలాపురం: చట్టం ముందు అందరూ సమానులే చట్టానికి కుల, మత బేధాలు లేవని సత్యవేడు సీఐ నరసింహులు పేర్కొన్నారు. సోమవారం సీఐ నరసింహులు, నాగలాపురం ఎస్ఐ మునిస్వామి మండల పరిధిలోని భీరకుప్పం ఎస్టీ కాలనీ వాసులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ చట్టంపై అవగాహన తప్పని సరిగా ఉండాలన్నారు. అనంతరం బీరకుప్పం జడ్పీ హైస్కూల్ ఆవరణలో వనం మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రేణుకమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంగ్లభాష సామర్థ్యాల్ని పెంచాలి

నగరి: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆంగ్లభాషపై పట్టు సాధించేలా సామర్థ్యాల్ని పెంచాలని ఎంఈవో శ్రీదేవి కోరారు. సోమవారం ఆంగ్లభాష పుస్తకాలను ఆయా పాఠశాలల హెచ్ఎంలకు ఎంఈవో పంపిణీ చేశారు. ఈ దశలో బోధనలో ఆంగ్లంపై మరింత ప్రోత్సాహాన్ని కల్పిస్తేనే ఉన్నత స్థాయిలో ఆంగ్లభాషతో వారి విద్యా ప్రమాణాలను పెంచుకోవచ్చని ఎంఈవో కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

దళితులకు వరం భూముల కొనుగోలు పథకం

నగరి: భూమి లేని ఎస్సీ కుటుంబాలకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసే వినూత్న పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నగరి తహసీల్దార్ వెంకటరమణ తెలిపారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో మండలంలోని దళిత ప్రజాప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలోనైనా ఇప్పటి వరకు భూమి లేని ఎస్సీల కోసం ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నంజ భూమి అయితే ఎకరా రూ.3 లక్షల వంతున 3 ఎకరాల భూమి కొనుగోలు చేసుకోవచ్చును. ఇందులో 75 శాతం ఎస్సీ కార్పొరేషన్, 25 శాతం బ్యాంకు రుణం ద్వారా పొందవచ్చని తెలిపారు. పుంజ భూమైతే ఎకరా రూ.6 లక్షలు వంతున రెండు ఎకరాల కొనుగోలు చేసుకోవచ్చన్నారు. 3వ కేటగిరి ఒక ఎకరా రూ.15 లక్షల పరిమితితో కొనుగోలు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని తహసీల్దార్ తెలిపారు. ఇందు కోసం సంబంధిత దళితులే వారు కోరిన చోట కొనుగోలు చేసుకోవచ్చని కూడా ఆయన తెలిపారు. ఇందు కోసం నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ పథకం అమలుపై అవగాహన కల్పించాలని కోరారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున తిరుపతిలో సీఎం చేతుల మీదుగా పట్టాల పంపిణీ జరుగుతుందని ఆయన తెలిపారు. ఎంపీపీ మీర, బాలాజీ, రమేష్, దళిత నాయకులు పాల్గొన్నారు.

విజయపురం: ఎస్సీ, ఎస్టీలను చిన్న, సన్నకారు రైతులుగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని తహసీల్దార్ ధర్మయ్య చెప్పారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. భూమి లేని ఎస్సీ, ఎస్టీలనుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఈ విషయం ప్రజాప్రతినిధులు ఎస్సీ, ఎస్టీల్లో అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో దళిత నేతలు శివలింగం, ఏళుమలై, జయరాజ్, ఆర్ముగం, మురళి తదితరులు పాల్గొన్నారు.



దళిత నేతలతో సమావేశమైన తహసీల్దార్ ధర్మయ్య

నేత్రపర్వంగా సుభద్ర వివాహం



నాగలాపురం: మండల కేంద్రంలోని నాగలాపురంలో ఉన్న ద్రౌపది సమేత ధర్మరాజుల స్వామి ఆలయ తిరునాళలో భాగంగా సోమవారం అర్జునుడు, సుభద్ర వివాహాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో ద్రౌపది అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పట్టణంలో ఊరేగించారు. ఈ కార్యక్రమం తరువాత మంగళవాయిద్యాల నడుమ సుభద్ర వివాహాన్ని నిర్వహించారు. తనదంతరం ద్రౌపది వస్త్రాపహరణం ఘట్టం జరిగింది. సాయంత్రం ధర్మరాజులు సమేత ద్రౌపది దేవి ఉత్సవ విగ్రహాలను పట్టణంలో ఊరేగించారు.

ఐరన్ స్క్రాప్ దొంగలు దొరికారు

సత్యవేడు: పరిశ్రమ భద్రత కోసం నియమించుకున్న గార్డులే చోరీకి పాల్పడ్డారు. చివరికి పోలీసులకు పట్టుబడ్డారు. నిందితులను వరదయ్యపాళ్యం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఐ నరసింహులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీసిటీ సెజ్‌లోని బెర్జిన్ పైప్స్ పరిశ్రమలో జూలై 16న ఐరన్ స్క్రాప్ చోరీకి గురైనట్టు సంస్థ ప్రతినిధులు ఫిర్యాదు చేశారన్నారు. వరదయ్యపాళ్యం ఎస్ఐ షేక్ షావలీ ఆధ్వర్యంలో విచారణ చేపట్టామన్నారు. ఈక్రమంలో సోమవారం ఉదయం శ్రీకాళహస్తికి చెందిన మునిశేఖర్, సూళ్లూరుపేటకు చెందిన సతీష్‌తో పాటూ వెంకటేష్, మురుగన్, సురేష్, సయ్యద్ షమీర్ వ్యాన్‌తో బెర్జిన్ పరిశ్రమ వద్దకు చేరుకున్నారన్నారు. పరిశ్రమ ప్రతినిధులకు అనుమానం వచ్చిన తమకు సమాచారం అందించారన్నారు. సంఘటనా స్థలానికి చేరుకుని వాహనం సహా వారిని అదుపులోకి తీసుకుని విచారణ జరిపామన్నారు. వారిలో మునిశేఖర్ బెర్జిన్ పైప్స్ పరిశ్రమలో సెక్యూరిటీ అధికారిగా పనిచేశాడని, సతీష్ ప్రస్తుతం అదే పరిశ్రమలో సెక్యూరిటీగార్డుగా విధులు నిర్వహిస్తున్నట్లు తేలిందన్నారు. వీరిద్దరూ బెర్జిన్ పరిశ్రమ నుంచి నాలుగు టన్నుల ఐరన్ స్క్రాప్‌ను శ్రీకాళహస్తి సమీపంలోని ఓ ఐరన్ పరిశ్రమలో రూ.1.60 లక్షలకు విక్రయించినట్టు తెలిపారన్నారు. భద్రతకు నియమించుకునే ముందు వ్యక్తుల పూర్వాపరాలను విచారించి విధుల్లోకి తీసుకోవాలని సీఐ నరసింహులు సెజ్‌లోని పరిశ్రమల యాజమాన్యాలకు సూచించారు.



నిందితులతో పోలీసులు

కరియమాణిక్యుడికి వెండి శంఖం వితరణ

నగరి: నగరిలోని టీటీడీకి చెందిన కరియమాణిక్యస్వామి ఆలయంలోని స్వామివారికి చెన్నైకి చెందిన భక్తుడు వెండి శంఖంను వితరణ చేశారు. చెన్నైకి చెందిన మూర్తి అనే భక్తుడు స్వామివారికి వెండిశంఖంను ఆలయాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా పూజలు నిర్వహించి ఆయనకు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయాధికారి విజయప్రసాద్, బాలాజీ, అర్చకులు పాల్గొన్నారు.

మీజిల్స్, రుబెల్లా వ్యాధులు ప్రాణాంతకం







నాగలాపురం, పిచ్చాటూరుల్లో జరిగిన ర్యాలీలు - విజయపురంలో ఏఎన్ఎంలకు సూచనలిస్తున్న పీహెచ్ సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ శివలింగం

నాగలాపురం: మీజిల్స్, రూబెల్లా వ్యాధులు ప్రాణాంతకమైనవని నాగలాపురం ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి నాగరాజు అన్నారు. సోమవారం వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎమ్మార్సీ నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు ఎంఆర్ వ్యాక్సిన్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. 9నెలల చిన్నారినుంచి 15 సంవత్సరాలోపు పిల్లలకు ఈ టీకాను తప్పక వేయించాలన్నారు. ఆగస్టు 1నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు టీకా వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బాబయ్య, హెచ్ ఈ గోపీ, సిహెచ్ వో శివయ్య, సిబ్బందులు సుబ్బరాయులు, సూపర్‌వైజర్ ధనలక్ష్మీ, ధనలక్ష్మీ, జ్యోతి, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

విజయపురం: ప్రభుత్వం పిల్లలకు ఉచితంగా అందించే ఎమ్మార్ వ్యాక్సిన్ వరమని విజయపురం పీహెచ్ సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ శివలింగం చెప్పారు. పీహెచ్ సీలో ఆశా కార్యకర్తలకు, ఏఎన్‌యంలకు సోమవారం సమావేశం నిర్వహించారు. ఆగస్టు 1నుంచి ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభమవుతున్నదని ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తొమ్మిది నెలల చిన్నారినుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ టీకాలు వేయించాలని సూచించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది సమన్వయంతో వంద శాతం టీకాలు వేయాల్సి ఉందన్నారు. అనంతరం విజయపురంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి గుణశేఖర్, సీహెచ్‌వో దేవకృపావరం, పీహెచ్‌ఎన్ భాగ్యలక్ష్మి, సూపర్వైజర్లు చింతామణి, వెంకటేసులు, సిబ్బంది పాల్గొన్నారు.

నింద్ర: 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఈనెల1 నుంచి మీజిల్స్ రుబెల్లా టీకాలను వేయించాలని వైద్యాధికారి సూర్య వెంకటనారాయణ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పీహెచ్ సీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఎంఆర్ వ్యాక్సిన్ వల్ల పిల్లలకు కలిగే ఉపయోగాలను వివరించారు. అనంతరం విద్యార్థులతో గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రవికుమార్, తహసీల్దార్ బాబు, ఎంపీడీవో మోహనవర్మ పాల్గొన్నారు.

పిచ్చాటూరు: తట్టు, రుబెల్లా వ్యాధులను తరిమేద్దాం అంటూ వైద్యాధికారి దీప్తివదన ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పట్టణంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు చంద్రమోహన్, కృష్ణారెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఆడియో, వీడియో పరికరాల పంపిణీ



పరికరాల పంపిణీలో ఎంఈవో రవి

సత్యవేడు: ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సులభ పద్ధతిలో విద్యా బోధన జరిగే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణా తరగులను నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించడానికి అవసరమయ్యే ఆడియో, వీడియో పరికరాలను ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. సోమవారం మండల పరిధిలోని 5 ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, 8 ఉన్నత పాఠశాలలకు ఆడియో, వీడియో పరికరాలతో పాటూ వర్క్ బుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రవి, మాదన పాళ్యం క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించండి

మదనపల్లె అర్బన్: ఆత్మీయత కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలంటూ మున్సిపల్ చైర్మన్ శివప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ శివప్రసాద్ అధ్యక్షతన ఆత్మీయత కార్యక్రమం జరిగింది. ఇందులోభాగంగా ఏపీనాయుడుకాలనీ, నిమ్మనపల్లెరోడ్డులోని విద్యోదయస్కూల్ వద్ద కాలువలు శుభ్రపరచడం లేదని, నక్కలదిన్నెలో సిమెంట్‌రోడ్డు నిర్మించుట, ఆర్టీసీ బస్టాండు వద్ద తవ్విన కాలువలకు నిర్మాణపు పనులు చేపట్టలేదని, మిషన్ కాంపౌండ్‌లో తాగునీటి బోరు రిపేరీ చేయుట, ఎమ్మెస్ఆర్ సినిమా థియేటర్ వద్ద మురికినీరంతా నిలిచిపోయి దోమలబెడద ఎక్కువగా ఉందని ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిష్కరించాలని చైర్మన్ ఆదేశించారు.

మీజిల్స్ రుబెల్లా టీకాలు వేయిద్దాం..

తట్టును తరిమి కొడదాం

డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ వో డాక్టర్ సురేఖ



మదనపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మదనపల్లె అర్బన్: మీజిల్స్ రుబెల్లా టీకాలు వేయిద్దాం..తట్టు వ్యాధిని తరిమికొడదామని ప్రజలకు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ వో డాక్టర్ సురేఖ పిలుపు నిచ్చారు. సోమవారం ఆమె మాట్లాడుతూ మదనపల్లె డివిజన్ పరిధిలో మొత్తం 4,07,182మంది పిల్లలకు మీజిల్స్ రుబెల్లా (ఎమ్ఆర్)టీకాలు వేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 9నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలు 4,07,182మంది ఉన్నారన్నారు. వీరందరికీ తట్టు(అమ్మవారు)అనే అంటువ్యాధి సోకకుండా మీజిల్స్ రుబెల్లా టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా చిన్నపిల్లల్లో ఎక్కువగా ఈ వ్యాధి సోకే అవకాశం ఉందని, దీన్ని పూర్తిగా నివారించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ఇటీవల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆగస్టు ఒకటోతేదీ నుంచి సెప్టెంబరు 8వతేదీ వరకు పిల్లలకు ఎమ్ఆర్ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అన్ని ప్రాథమిక ఆరోగ్య, అంగన్ వాడీ కేంద్రాలు, పీహెచ్ సీ, ఏరియా ఆసుపత్రుల్లో టీకాలు వేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఉదయం 9నుంచి సాయంత్రం 4గంటల వరకు టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఫ్యామిలీ ప్లానింగ్ మెడికల్ ఆఫీసర్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ అనుపమ మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలకు ఎమ్ఆర్ టీకాలు వేయించాలన్నారు.ఈ కార్యక్రమానికి వంద టీంలను ఏర్పాటు చేశామని, ఒక్కో టీంకు నలుగురు వైద్యసిబ్బంది ఉంటారన్నారు. సుమారు 38రోజుల పాటు ఆయా ప్రాంతాల్లోని ఆశా, అంగన్ వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎమ్, హెల్త్ సూపర్‌వైజర్లు అందరూ ఈ కార్యక్రమంలోనే పాల్గొంటున్నట్లు తెలిపారు. హోప్ మున్సిపల్ స్కూల్ పిల్లలతో కలిసి ఎమ్ఆర్ టీకాలపై పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

టీడీపీపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోండి

మున్సిపల్ చైర్మన్ శివప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

మదనపల్లెటౌన్: రాజకీయ ప్రయోజనాల కోసం టీడీపీపై బురదజల్లే ప్రయత్నాలను ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే, కొందరు వైసీపీ కౌన్సిలర్లు మానుకోవాలని మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ హితవు పలికారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ శివప్రసాద్ సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె మున్సిపాలిటీలో టీడీపీ అధికారం చేపట్టి మూడేళ్లు పూర్తి చేసుకుని నాలుగో సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. ఈమూడేళ్లలో ఏనాడు చేయని అభివృద్ధిని చేసి చూపించామన్నారు. పాలకపక్షం, ప్రతిపక్షం అన్న తేడా లేకుండా అన్ని వార్డులను సమానంగా చూస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే హోదాలో ఉన్న వ్యక్తి వార్డుల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. కౌన్సిలర్ జింకా వెంకటాచలపతి వార్డులో ఇప్పటి వరకు రూ.90లక్షలు పనులు చేపట్టామని, 29న జరిగిన కౌన్సిల్ సమావేశంలో రూ.30లక్షల పనులు పెట్టినట్లు చెప్పారు. అలాగే ఈఎస్ఎల్ఆర్ ట్యాంకు రూ.6.50లక్షలతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. రాజకీయ లబ్ధికోసమే కౌన్సిల్ సమావేశాన్ని అడ్డుకోవడం ఆ కౌన్సిలర్లకు అనవాయితీగా మారిందని ఆరోపించారు. 30 ఏళ్ల అధికారంలోఉన్న కాంగ్రెస్‌పార్టీలో సభ్యులుగా ఉన్న ఇదే కౌన్సిలర్లు అప్పుడు టీడీపీ వార్డుల్లో ఏమేరకు అభివృద్ధి పనులు చేశారో చెప్పాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధి కోసం తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాబునాయుడు, సాకేలక్ష్మీదేవి, జయమ్మ, బండి నాగరాజు, రామిశెట్టి ఆంజనేయులు, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు. టీడీపీ చేనేత విభాగం జిల్లా నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ చేనేతలకు ఏ ప్రభుత్వం చేయని విధంగా టీడీపీ అండగా నిలుస్తున్నట్లు చెప్పారు.

సినిమా గైడ్
మదనపల్లె

ఏఎస్ఆర్	: గౌతమ్‌నంద
ఎంఎస్ఆర్	: నాకు నేనే
సిద్ధార్థ	: శమంతకమణి
మినీసిద్ధార్థ	: డాక్టర్ చక్రవర్తి
శ్రీకృష్ణ	: నిన్ను కోరి
సాయిచిత్ర	: గౌతమ్‌నంద
రవి	: డీజే దువ్వాడ జగన్నాథమ్
సునీల్	: ఫిదా

సమస్యల పరిష్కారానికి

ప్రత్యేక అధికారి, ఫిర్యాదుల పెట్టె

సబ్‌కలెక్టర్ కె.వెట్రిసెల్వి



వినతి పత్రాలు స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్ వెట్రిసెల్వి

మదనపల్లెటౌన్: మదనపల్లె డివిజన్‌లో ప్రజా సమస్యలు సత్వరం పరిష్కారించే దిశగా సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిని నియమించడంతో పాటు, అన్ని రోజుల్లో తనను కలసి వినతులు ఇవ్వాలనుకునే వారి కోసం ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తున్నట్లు సబ్‌కలెక్టర్ కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు.సోమవారం కాకుండా మిగిలిన రోజుల్లోనూ పెద్దసంఖ్యలో అర్జీదారులు సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వస్తున్నట్లు చెప్పారు. అటువంటి వారి కోసం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి రోజు తన పర్యవేక్షణలో ఆ ఫిర్యాదుల పెట్టెలోని సమస్యలను నేరుగా తానే పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు. అలాగే అర్జీదారుడు ఇచ్చిన అర్జీకి సంబంధించి ఆ సమస్య పరిష్కారం అయిందా, లేదా అన్న విషయంపై అర్జీదారునికి సెల్‌కు సమాచారం అందజేస్తామన్నారు. మదనపల్లె డివిజన్‌లో హంద్రీ-నీవా పనులు వేగవంతగా జరుగుతున్నట్లు చెప్పారు. డివిజన్‌లో కోర్టులో స్టే ఆర్డర్ ఉన్న ఒక కి.మీ. మినహా కుప్పం వరకు స్థల సేకరణ పూర్తి చేసినట్లు చెప్పారు. పలమనేరు నుంచి క్రిష్ణగిరి వరకు జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా 19 గ్రామాల్లో స్థల సేకరణ పూర్తిచేసినట్లు చెప్పారు. కడప-బెంగళూరు రైల్వే లైన్ పనులకు సంబంధించి భూ సేకరణకు సర్వే జరుగుతున్నట్లు చెప్పారు. అలాగే రాయచోటి నుంచి పీలేరు మార్గంలో నాలుగు రైల్వే బ్రిడ్జిల నిర్మాణం పూర్తయినట్లు చెప్పారు. ప్రతి శనివారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే కోర్టులో 2వేల కేసులు జరుగుతున్నాయని, వీటిలో వెయ్యి కేసులు సెటిల్‌మెంట్ కాగా, మరో వెయ్యి కేసులు డీకేటీ భూముల వివాదాలకు సంబంధించి జరుగుతున్నట్లు చెప్పారు.

మదనపల్లె తహసీల్దార్‌పై సబ్‌కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సబ్‌కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మదనపల్లె తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించి సమాచార ఇవ్వడం లేదంటూ అర్జీలు అధికంగా రావడంతో సంబంధిత రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఐరన్ ఫ్యాక్టరీ తొలగించాలని వినతి

మదనపల్లెటౌన్: నివాస ప్రాంతాల మధ్య ఏర్పాటు చేసిన ఐరన్ ఫ్యాక్టరీని అక్కడి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ బసినికొండ వాసులు సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. స్థానిక ఆందోళనకు కౌన్సిలర్ సుగుణ మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ బసినికొండలో బిలాల్ వీధిలో సుమారు 20 కుటుంబాలు జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. అయితే ఇళ్లమధ్యలో ఐరన్‌ఫ్యాక్టరీ, గోడౌన్, వెల్డింగ్ పనులు రాత్రింభవళ్లు చేస్తుండటంతో ఇళ్లలో ఉండలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత ఫ్యాక్టరీ యజమానుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, అధికారులు విచారించి అక్కడి నుంచి ఫ్యాక్టరీని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్‌ను కలసి వినతిపత్రం అందజేశారు.

ప్రైవేటు దీటుగా ప్రభుత్వ విద్య



ఐసీడీఎస్ సిబ్బందికి ఎల్ఈడీ టీవీలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్

మదనపల్లెటౌన్: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యను అమలు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అంగన్ వాడీ కేంద్రాలకు నూతనంగా మంజూరైన ఎల్ఈడీ టీవీలు, బోధన సామగ్రి కిట్లను సోమవారం మున్సిపల్ చైర్మన్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 36 అంగన్‌వాడీ కేంద్రాలను ఆయా కేంద్రాల్లో ఉన్న పిల్లల సంఖ్య ఆధారంగా 16 కేంద్రాలుగా మార్చినట్లు చెప్పారు. ఈ కేంద్రాల్లో పిల్లలు చదువుకోవడానికి కావాల్సిన ఆహ్లాదకరమైన వాతవరణం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, కౌన్సిలర్లు బాబునాయుడు, ఆర్. ఆంజనేయులు, నీలకంఠ, సాకే లక్ష్మీదేవి, జయమ్మ, సీడీపీవో ఎల్లమ్మ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలలకు

కమర్షియల్ ట్యాక్స్ మినహాయించాలి

ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

మదనపల్లెటౌన్: ప్రైవేటు పాఠశాలలపై ప్రభుత్వం విధిస్తున్న కమర్షియల్, ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ మదనపల్లె డివిజన్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యం న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలో ర్యాలీ, ధర్నాలు చేపట్టారు. మిషన్‌కాంపౌండు నుంచి ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్, కమిషనర్ విశ్వనాథ్‌లకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ర్యాలీగా సబ్‌కలెక్టర్ కార్యాలయం చేరుకుని సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు కమర్షియల్, ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను రద్దుచేయాలని, విద్యుత్ చార్జీల కేటగిరి 2 నుంచి కేటగిరి7కు మార్చాలని, ఫైర్ సర్టిఫికెట్స్ ఎన్‌వోసీలు పది సంవత్సరాలకోసారి రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు.

సరుకు రవాణాలో బిల్లులు తప్పని సరి

నేటి నుంచి ఆకస్మిక తనిఖీలు ● పట్టుబడితే రూ.10వేల జరిమానా
వాణిజ్యపన్నులశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులునాయుడు

మదనపల్లె రూరల్: వ్యాపారులు సరుకుల రవాణాలో జీఎస్టీ బిల్లులు తప్పనిసరిగా చూపాలని వాణిజ్యపన్నులశాఖ అసిస్టెంట్ కమిషనర్ టి.శ్రీనివాసులునాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూలై ఒకటో తేది నుంచి జీఎస్టీ చట్టం అమలులోకి వచ్చిందని, ఇంత వరకు కొందరు వ్యాపారులు జీఎస్టీపై అవగాహన లేక సక్రమంగా బిల్లులు చూపించడం లేదన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆగస్టు ఒకటో తేది నుంచి వ్యాపారులు జీఎస్టీ బిల్లులు, వేబిల్లులపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. కౌంటర్ వ్యాపారం చేసేవారు కూడా ట్యాక్స్ ఇన్ వాయిస్, లేదా బిల్లులు చూపించాల్సి వుంటుందన్నారు. రిజిస్ట్రేషన్ లేని వ్యాపారులు కూడా బిల్లులు ఇవ్వవచ్చని, చట్టాన్ని అతిక్రమిస్తే తక్కువ అంటే రూ.10వేల నుంచి ఎంత ట్యాక్స్ ఎగ్గొడతారో అంత అపరాధం వేస్తామన్నారు. వ్యాపారులు సరుకుల రవాణాలో వేబిల్లులతో పాటు సరుకు రవాణ చేసే వాహనం నెంబర్ కూడా నమోదు చేయాలన్నారు. మార్గమధ్యంలో వాహనం మరమ్మతుకు గురైతే ట్రాన్సిట్ డిక్లరేషన్ ఇవ్వాల్సి వుంటుందని ఆయన స్పష్టం చేశారు. మదనపల్లె వాణిజ్యపన్నులశాఖ పరిధిలోకి వచ్చే వ్యాపారులందరికి ముందస్తుగా సమాచారం పంపామని, వ్యాపారులు ప్రభుత్వానికి సహకరించాలని అసిస్టెంట్ కమిషనర్ కోరారు.

శ్రద్ధాంజలి



కీ॥శే॥ వసంత హరికుమార్ నాయుడు

సింగిల్ విండో అధ్యక్షులు, పరమేశ్వర మంగళం, పుత్తూరు మండలం
వైస్ చైర్మెన్, హస్విత గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, హైదరాబాద్

మీ మృతి ఇలలో యాధృచ్ఛికం, మీ స్మృతి మా మదిలో శాశ్వతం. మీ తలపుల్లో మాత్రం
కోట్లకొలది, మంచి, మమత పంచిన పుణ్యమూర్తి, మా భవితకు పాటుపడిన దివ్యజ్యోతి !
మీరు లేని లోటు మాకు నిశీధి. ఇది నిజం మీ ఆశీర్వచనమే మాకు బలం.
తేజోమయం మీ తియ్యని జ్ఞాపకం మా హృదినిండా పదిలం... సంస్మరణపూరకం !

గమనిక : 01-08-2017 వతేది మంగళవారం సాయంత్రం 4 గంటలకు, మా స్వగ్రామం కైలాసపురం గ్రామం నందు దహనక్రియలు జరుగునని తెలియజేయడమైనది.

అన్న :
వసంత తరుణ్ కుమార్
చైర్మెన్, హస్విత గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, హైదరాబాద్

కుమారులు :
వసంత మోహనక్రిష్ణ, 1st MBBS
వసంత మురళీక్రిష్ణ, 1st B.tech

మరియు కుటుంబసభ్యులు



నీటికోసం బిందెలతో నిరసన

వెదురుకుప్పం: తమ గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చా లని పాతగుంటవాసులు సోమవారం రోడ్డుపై బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో ఇరవై రోజులుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కరించకపోవ డంతో ఖాళీ బిందెలతో నిరసన తెలిపామన్నారు. పంచాయతీ సిబ్బంది నీటి సమస్య పరిష్కారిస్తామనడంతో ధర్నా విరమించారు.

వేణుగోపాలసాగర్ బాధితుల కోసం పోరాటం

డీసీసీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి



వేణుగోపాల్‌సాగర్ వద్ద కాంగ్రెస్ నాయకులు

పుత్తూరు: గాలేరు-నగరి ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న వేణుగోపాలసాగర్ నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధిత రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం సాగిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షుడు వేణుగోపాల్‌రెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం ఆయన పుత్తూరు మండలం లోని వేణుగోపాల్‌సాగర్ పనులను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతు సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమంటున్న నాయకులు వారికి అన్యాయం జరుగుతుంటే మౌనం వహిం చడం దారుణమన్నారు. తమ పార్టీ రైతుల పక్షాన పోరాటం సాగిస్తుందన్నారు. అలాగే తడుకులో డంపింగ్‌యార్డు నిర్మాణంపై కూడా పోరాటం చేస్తామని తెలిపారు. నగరి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి గోపీరా యల్, నాయకులు కార్తీక్ మొదలి, కేశవులు, రవియాదవ్, రమేష్ ఉన్నారు.

ఆదిశేషుడిపై ద్రౌపదీదేవి ధర్మరాజు పురవిహారం



పుత్తూరు: పుత్తూరు పట్టణంలోని ద్రౌపదీ సమేత ధర్మరాజుల వార్షిక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈక్రమంలో సోమవారం ద్రౌపదీ సమేత ధర్మరాజులు ఆదిశేష వాహనంపై పట్టణంలో విహరించారు. ఉదయం స్థానిక దళితుల సంఘం ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి స్వామిఅమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వివిధ పుష్పాలతో అలంకరించి ఆదిశేషుడి వాహనంపై అధిష్టింపజేసి పట్టణంలో వైభవంగా ఊరేగించారు. ఈ కార్యక్రమానికి పుత్తూరు మాజీ కరణం విశ్వనాథపిళ్లై కుమారులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ ఛైర్మన్ కిష్టప్ప మొదలి, సభ్యులు శివలింగారెడ్డి, మోహన్, వాగ్దేవి పాల్గొన్నారు.

ప్రజారోగ్యం కోసమే వాటర్‌ప్లాంట్ల ఏర్పాటు





డీఎం పురంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ శివప్రసాద్ - కృష్ణాపురంలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

కార్వేటినగరం: గ్రామీణ ప్రజల ఆరోగ్య కోసమే ప్యూరిఫైడ్ వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేసినట్టు ఎంపీ శివప్రసాద్ అన్నారు. సోమ వారం మండలంలోని డీఎంపురం, పాదిరి కుప్పం, కృష్ణాపురం గ్రామాల్లో వాటర్ ప్లాం ట్లను ఆయన ప్రారంభించారు. ఎంపీ నిధు లు రూ. 12.60 లక్షలతో వాటిని ఏర్పాటు చేసి నట్టు ఆయన తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చే స్తున్నారన్నారు. తమ గ్రామంలో 50 ఏళ్లుగా ఉన్న ఆయుర్వేద ఆస్పత్రిని పుత్తూరు ప్ర భుత్వ ఆస్పత్రికి తరలించడానికి సన్నాహాలు చేస్తున్నారని, దాన్ని ఇక్కడే ఉండేటట్టు చ ర్య లు తీసుకోవాలని సర్పంచ్ పద్మావతి, డీఎం పురం ఎంపీటీసీ సభ్యుడు రాధాకృష్ణ ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఉపాధి కూలీలకు ఆరు నెలలుగా కూలి చెల్లించలేదని ఫిర్యాదు చేయగా ఆయన వెంటనే ఏపీవోను పిలిచి వారం లోగా అందేటట్టు చూడాలని ఆదేశిం చారు. అంతకుముందు ఎంపీ శివప్రసాద్‌కు జీడీ నెల్లూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి హరికృష్ణ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలి కారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ జనార్ద నరాజు, వైస్ ఎంపీపీ రవి, జిల్లా పశుగణాభి వృద్ధి సంస్థ చైర్మన్ తిరుమలనాథ్, ఆత్మ చైర్మ న్ నాగేశ్వరరాజు, వెదురుకుప్పం మండల టీడీపీ అధ్యక్షుడు మోహన్ మురళి, సర్పంచ్ లు హమీద్, వసంతమ్మ, ఎంపీటీసీ సభ్యులు గురుస్వామి, దామోదరం, ఎంపీడీవో రాజా రావు, తహసీల్దార్ జరీనా, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈలు మధు, శ్రీనివాసులు, టీడీపీ నాయకు లు చందు,హేమంత్ రెడ్డి, శాంతమ్మ, రమేష్, రవిరాజు, శ్రీనివాసులు, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ నిధులతో 108 వాహనం

పదిరోజుల్లో ఎంపీ శివప్రసాద్ ఎంపీ నిధులతో కార్వేటినగరానికి 108 వాహనం అందుబాటులోకి తెస్తామని జీడీ నెల్లూరు నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు హరికృష్ణ అన్నారు. 20 రోజుల క్రితం కార్వేటినగరం యువత ఆధ్వర్యంలో 108 వాహనం మంజూరు చేయించాలంటూ ఎంపీ శివప్ర సాద్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్పందించిన ఎంపీ పది రోజుల్లో ఎంపీ మంజూరు చేయిస్తానని చెప్పారన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఆదిత్య

నారాయణవనం: కుల, మత వ్యత్యా సాలు లేకుండా అందరి సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్నదని సత్య వేడు ఎమ్మెల్యే ఆదిత్య అన్నారు. తాగునీటి ట్యాంకు నిర్మాణానికి ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల ఆధ్వర్యంలో ప్రభుత్వం నడుస్తోందన్నారు. నారాయణ వనం మేజర్ పంచాయతీలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండాలని ఎంతో కష్ట పడి సీడబ్ల్యూఎస్ పథకం కింద రూ.48 లక్ష లతో తాగునీటి ట్యాంకు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించుకుని వచ్చాన న్నారు. అనంతరం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు లను అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్బరాయులు శెట్టి, జడ్పీటీసీ సభ్యుడు ధర్మయ్య, ఎంపీడీవో గంగాభవాని, తహసీ ల్దార్ కరుణకుమారి, టీడీపీ నాయకులు గిరి బాబు, శివకుమార్, కందస్వామినాయుడు, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరణలో ఆదిత్య

నేటినుంచి ఎంఆర్ టీకా వ్యాక్సినేషన్







కార్వేటినగరం, నారాయణవనం, వెదురుకుప్పంలల్లో జరిగిన ర్యాలీలు

కార్వేటినగరం: మీజిల్స్, రుబెల్లా వ్యాధు లను అరికట్టడానికి వేసే ఎంఆర్ టీకాపై పీహెచ్ సీ వైద్యాధికారి చక్రపాణి ఆధ్వర్యంలో కార్వేటినగరం పట్టణంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లతో అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల నిండిన పిల్ల లందరికీ ఆగస్టు 1 నుంచి టీకాలు వేయను న్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ వో మరియాకుమారి, పర్యవేక్షకులు సుబ్రహ్మ ణ్యం,చలంబాబు,హేమకుమారి పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని తిరుమ లయ్యపల్లెలో విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ పై ర్యాలీ నిర్వహించారు. అర్హులైన పిల్లలందరికీ ఎంఆర్ టీకా వేయిం చాలని పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి నరసింహులు చెప్పారు. నిర్ణీత కేంద్రాల్లో ఆగస్టు ఒకటో తేదీ నుంచి సెప్టెం బర్ 8 వ తేదీ వరకు టీకా వేస్తారన్నారు.

పుత్తూరు రూరల్: ఇమ్యునైజేషన్ పొందని చిన్నారులకు మీజిల్స్, రుబెల్లా ఇన్ ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి రవిరాజు చెప్పారు. ఆగస్టు 1 నుంచి ప్రారంభం కానున్న ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మండలంలో పటిష్టంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో పద్మజ, పర్యవేక్షకులు రోజా రమణి, ఇందిరాప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనం: ఎంఆర్ వ్యాక్సిన్ తో మీజిల్స్, రుబెల్లా వ్యాధులను దరి చేరకుండా బయటపడవచ్చని ఎమ్మెల్యే ఆదిత్య అన్నారు. సోమవారం ఎంఆర్ వ్యాక్సిన్ అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆరోగ్యకేంద్రంలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారి హేమలత, సీహె చ్ వో శివారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భవిత కేంద్రాలతో బధిర విద్యార్థులకు చేయూత

పుత్తూరు: భవిత కేంద్రాలతో బధిర విద్యార్థులకు చేయూత అందుతోందని ఎంపీపీ మాధవయ్య అన్నారు. సోమవారం పుత్తూరు పట్టణంలోని భవిత కార్యాల యంలో బధిర విద్యార్థులకు ఫిజియోథెరపీ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బధిర విద్యార్థులకు చేయూతని వ్వాలని భవిత కేంద్రాలను ఏర్పాటు చేసి వారి ఆలనా పాలనా చూడడమేగాక వారికి ప్రత్యేక విద్యను బోధిస్తోందని తెలిపారు. అలాగే పిల్లలతో పాటు తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నామన్నా రు. కార్యక్రమంలో డాక్టర్ భరత్, ఎంపీడీవో నిర్మలాదేవి, ఎంఈవో తిరుమలరాజు, ఎమ్మార్సీలు పాల్గొన్నారు.

శంకరయ్య సేవలు అభినందనీయం

కార్వేటినగరం: ఉపాధ్యాయ వృత్తిలో శంకరయ్య సేవలు అభినందనీయమని ఎంఈవో విజయకుమార్ అన్నారు. సోమ వారం పాదిరికుప్పం ప్రాథమిక పాఠశాలలో శంకరయ్య పదవీ విరమణ సన్మానసభ హెచ్ ఎం బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ శంకరయ్య ఉపాధ్యాయ వృత్తిలో 39 సంవ త్సరాలు అంకితభావంతో పనిచేశారన్నారు. శంకరయ్య వద్ద చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. అనంతరం శంకరయ్య దంపతులను శాలువతో సన్మా నించారు. కార్యక్రమంలో సీఆర్పీ హెచ్ నమః శివాయ, సరిత, గోవిందయ్య, చంద్రశేఖర్, లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర భక్తులకు సేవ



నారాయణవనం: పాదయాత్రగా తిరు మలకు వెళ్లే భక్తులకు వేదవ్యాస జూని యర్ కాలేజీ విద్యార్థులు సేవలందించారు. తిరుమలలో శ్రీవారి దర్శనార్థం తమిళనాడు రాష్ట్రం నుంచి పాదయాత్రగా వెళుతున్న భక్తుల పాదాలకు బొబ్బలు రావడం, పగుళ్ల ఏర్పడడం, గాయాలవడం వంటివి జరు గుతుంటాయి. రెండేళ్లుగా వేదవ్యాస కళా శాల విద్యార్థులు భక్తుల పాదాలను శుభ్రం గా కడిగి పూతమందులు రాశారు. మొక్కు బడి కోసం వచ్చే భక్తులకు సేవ చేయడం స్వామివారికి సేవ చేయడంగా భావిస్తున్నా మని విద్యార్థులు చెప్పారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	వాసుకి
విష్ణుమహల్	ఫిదా
శ్రీనివాస	దువ్వాడ జగన్నాథం

శ్రీరంగరాజపురం: పర్యావరణాన్ని కాపాడాల్సిన అధికారులు వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. దశాబ్దాల నాటి చెట్లను రక్షించాల్సిన అటవీశాఖ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు ఉండడంతో పచ్చని చెట్లు నేల కొరుగుతున్నాయి. ఎస్ఆర్‌పురం మండ

తరలిపోతున్న కలప

లంలో ఎన్ ఆర్ పురం, పుల్లూరు, వేణుగోపా లపురం, ఎస్ఆర్‌పురంలల్లో కలప వ్యాపారు లు నిబంధనలకు విరుద్ధంగా చెట్లు నరికి త మిళనాడుకు తరలిస్తున్నారు. చెట్లను కాపా డాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. చెట్ల నరికివేతపై అట వీశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతు న్నారు. ఇకనైనా అటవీ శాఖ ఉన్నతాధికా రులు స్పందించాల్సి ఉంది.

సీపీఎస్ ఉద్యోగుల మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయండి

కలికిరి: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాల్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబరు 1వ తేదీన విజయవాడలో చేపట్టనున్న మిలీనియం మార్చ్ విజయవంతం చేయాలని సీపీఎస్ ఉద్యోగుల మండల అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, అజంతుల్లా కోరారు. సోమవారం వారు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ ఏపీఎస్‌పీడీసీఎల్ ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో సీపీఎస్ ఉద్యోగుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సీపీఎస్ వల్ల జరుగుతున్న నష్టాలను వివరించారు. కార్యక్రమంలో సీపీఎస్ నాయకులు రెడ్డిగురునాథ, శంకర పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీదే విజయం


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

కేవీపల్లె: నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయమని ఆ పార్టీ పీలేరు నియోజకవర్గ సమన్వయకర్త చింత గింజల శ్రీరామ్ అన్నారు. సోమవారం కేవీపల్లెలో ఆయన మాట్లాడుతూ నంద్యాలలో వైసీపీ ఎమ్మెల్యేలందరూ నిద్రాహారాలు మాని ప్రచారం చేసినా ప్రజలు టీడీపీవైపే మొగ్గుచూపుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలు టీడీపీకి పట్టం కట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అశోక్, అన్నయ్య, రాజేంద్ర, రాజ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇళ్ల నిర్మాణాన్ని అడ్డుకుంటున్న వైసీపీ నేతలు: టీడీపీ

ఎర్రావారిపాళెం: పేద వర్గాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాన్ని వైసీపీ నేతలు అడ్డుకుంటున్నారని టీడీపీ నాయకులు అన్నారు. సోమవారం టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటశివరామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద మండలానికి 228ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. కమళ్ల, చెరుకువారిపల్లె, యల్లమందల్లో ఇళ్ల నిర్మాణాన్ని వైసీపీ సర్పంచులు అడ్డుపడుతున్నారని విమర్శించారు. చెరుకువారిపల్లె పంచాయతీలో 25ఇళ్లు మంజూరయ్యాయని, పేదలకు మంజూరైన ఇళ్లను గ్రామ కమిటీల పేరుతో సర్పంచులు సంతకం పెట్టకపోగా పంచాయతీ కార్యదర్శులను బెదరిస్తున్నారని అన్నారు. పేదల అభివృద్ధిని అడ్డుకుంటే వైసీపీ నాయకులకు పుట్టగతులు ఉండవన్నారు. సమావేశంలో టీడీపీ మాజీ మండల మధుసూదన్, తెలుగు యువత అధ్యక్షుడు ప్రసాదనాయుడు, రైతు సంఘ అధ్యక్షుడు జయపాల్, బీసీ సెల్ అధ్యక్షుడు వేణు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేశ్వర్, నాయకులు మహేశ్వరరెడ్డి, చంద్రబాబు, పురుషోత్తంరెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు వాసవీక్లబ్‌కు స్టార్‌క్లబ్ అవార్డు



ఇంటర్నేషనల్ క్లబ్ నిర్వాహకుల నుంచి అవార్డు అందుకుంటున్న కల్లూరు వాసవీక్లబ్ అధ్యక్షుడు

కల్లూరు: పులిచెర్ల మండలం వాసవీక్లబ్‌కు స్టార్ క్లబ్ అవార్డు లభించింది. బెంగళూరులో జరిగిన సమావేశంలో వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ ఆర్ఎన్ బాలాజీ, కల్లూరు వాసవీ క్లబ్ అధ్యక్షుడు అరుణకుమార్ స్టార్‌క్లబ్ అవార్డును, వీసీఐ అధ్యక్షుడు గోల్డెన్‌స్టార్ సౌభాగ్య కేసీజీఎఫ్ ఆదికేశవులు నుంచి అందుకున్నారు. వాసవీక్లబ్‌కు అవార్డు రావడం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

అర్ధరాత్రి కుండపోత వర్షం

వేరుశనగకు జీవం ● పులిచెర్లలో అత్యధికంగా 84.4 మి.మీల వర్షపాతం

పీలేరు: ఆదివారం అర్ధరాత్రి కురిసిన కుండపోత వర్షం అంతటా ఆహ్లాద వాతావరణం కల్పించింది. ఖరీఫ్‌లో సాగుచేసిన వేరుశనగ పంటకు జీవం పోసింది. జూన్ నెలాఖరు తరువాత ఓ మోస్తారు వర్షం కురవడం ఇదే! పీలేరు నియోజకవర్గం సహా పరిసర మండలాల్లో ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఆదివారం రాత్రి 11.30 గంటలకు మొదలైన వర్షం సోమవారం వేకువజాము 5గంటల వరకు కురుస్తూనే ఉంది. దీంతో పలు ప్రాంతాల్లోని చిన్నచిన్న కుంటల్లోకి నీరు చేరింది. వేరుశనగ చేలు తడిసి పంటకు ప్రాణం వచ్చింది. పీలేరు పరిసరాల్లో సోమవారం నమోదైన వర్షపాతం వివరాలి లావున్నాయి. పులిచెర్లలో అత్యధికంగా 84.4మి.మీలు, పీలేరులో 46.4, రొంపిచెర్లలో 38.2, కేవీపల్లెలో 35.4, వాల్మీకిపురంలో 27.2, కలికిరిలో 29.4, చిన్నగొట్టిగల్లులో 49.2, ఎర్రావారిపాళెంలో 20.8, కలకడలో 7.6, గుర్రం కొండలో 6.4మి.మీలు నమోదైంది. కలకడ, గుర్రంకొండ మినహా మిగిలిన ప్రాంతాల్లో నాలుగు పదునుల నుంచి ఒక పదును మేరకు వర్షం కురిసింది. ఈ వర్షానికి కొన్ని ప్రాంతాల్లో హంద్రీ-నీవా కాలువలు జలకళను సంతరించుకున్నాయి. అయితే ఈ వాన కారణంగా రెండు, మూడు వారాల పాటు మాత్రమే వేరుశనగకు మేలు కలుగుతుందని రైతులు అంటున్నారు. మరిన్ని వర్షాలు కురిస్తే వేరుశనగ పంట చేతికి అందినట్లేనని భావిస్తున్నారు.

పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు

పీలేరు/భాకరాపేట/కలికిరి: పౌరుల హక్కులకు భంగం కలిగిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పీలేరు, చిన్నగొట్టిగల్లు తహసీల్దార్లు మునిప్రకాశం, భాగ్యలక్ష్మి, కలికిరి ఎంపీడీవో ఇందిర అన్నారు. సోమవారం పీలేరు మండలం రేగళ్లు, చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచెర్ల పంచాయతీ బోడ్రెడ్డిగారిపల్లె, కలికిరి మండలం తిమ్మారెడ్డి దళితవాడల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దళితుల పట్ల వివక్ష చూపడం, అంటరానితనం అమానుషమైన చర్యలు అని, ఇలాంటి చర్యలకు ఎవరూ పాల్పడరాదన్నారు. గ్రామాల్లో దళితుల చేత వెట్టి చాకిరీ చేయించడం కూడా నేరమన్నారు. దళితులూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న భూములను సక్రమంగా వినియోగించుకుని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్మశాన సమస్యలను పరిష్కరించాలని, రేషన్‌కార్డులు,


రేగళ్లులో మాట్లాడుతున్న తహసీల్దార్ మునిప్రకాశం

వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమాల్లో పీలేరు సీఐ నాగరాజ, పీలేరు, భాకరాపేట, కలికిరి ఎస్ఐలు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, పురుషోత్తంరెడ్డి, వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి కె.రాజమ్మ, జిల్లా కార్యదర్శి కె.గట్టప్ప, పీలేరు హౌసింగ్ ఏఈ మూర్తి, ఆర్ఐలు, వీఆర్వోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మిజెల్స్, రుబెల్లా టీకాను విధిగా వేయించండి

కేవీపల్లె/రొంపిచెర్ల/కల్లూరు/కలికిరి/కలకడ: నేటి నుంచి పిల్లలకు వేసే మీజిల్స్, రుబెల్లా(ఎంఆర్) టీకాను విధిగా వేయించాలని గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి లక్ష్మీనరసమ్మ అన్నారు. సోమవారం కేవీపల్లెలో మీజిల్స్, రుబెల్లా టీకాపై మోడల్‌స్కూల్ విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ 9నెలలు నిండి 15 సంవత్సరాల్లోపు పిల్లలకు విధిగా ఎంఆర్ టీకా వేయించాలన్నారు. తట్టు వ్యాధితో పాటు రోగ నిరోదకశక్తి పెంపొందించేందుకు ఎంఆర్ టీకా దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర, తహసీల్దార్ రాము, ఎస్ఐ సుమన్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.● రొంపిచెర్లలో మీజిల్స్, రుబెల్లా(ఎంఆర్) టీకాపై విద్యార్థులు, అధికారులు, ఆరోగ్యసిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో ఉమాలక్ష్మి, వైద్యాధికారి రాజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఎంఆర్ టీకా వేయించాలని అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ● ఒక టీకాతో రెండు వ్యాధులను నివారించవచ్చని కల్లూరు, మహల్, ఎర్రకోటపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారులు రమేష్‌రెడ్డి, ఎజాజ్‌అహ్మద్‌ఖాన్ అన్నారు.


రొంపిచెర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సోమవారం కల్లూరు, మహల్, ఎర్రకోటపల్లెలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఎంఆర్ వ్యాధి ప్రాణాంతకమని, ఎంఆర్ టీకాతో ఈ వ్యాధిని దూరం చేయవచ్చునని తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ బిడ్డలకు ఎంఆర్ టీకాలు వేయించుకోవాలన్నారు. ఎర్రకోటపల్లెలో మానవహారం నిర్వహించారు. ఈ ర్యాలీల్లో వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు సాంఘిక భద్రత కోసం కృషి

రొంపిచెర్ల: ఎస్సీ, ఎస్టీలకు సాంఘిక భద్రత కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తహసీల్దార్ వెంకటకృష్ణుడు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ఉత్తర్వుల మేరకు భూమిలేని దళిత మహిళలకు మూడు ఎకరాలు భూమి ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్టీఆర్ గృహ పథకంలో ఇళ్లు లేని వారికి పక్కా ఇళ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ బలరామయ్య, దళిత నాయకులు సహదేవ, ధనుంజయ, సుభాష్, ఈశ్వర తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలకు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు చాందిని, అబ్దుల్ రహీమ్ కార్పొరేట్ కళాశాలకు ఎంపికైనట్లు హెచ్ఎం పోకల తాతయ్య తెలిపారు. పదో తరగతిలో ప్రతిభ చూపడంతో కార్పొరేట్ కళాశాలకు ఎంపిక చేశారని, వీరికి రెండు సంవత్సరాలు కార్పొరేట్ కళాశాలలో ఉచిత విద్య, ఎంసెట్ కోచింగ్ బోధించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

రామ్మూర్తి సేవలు ఆదర్శనీయం


రామ్మూర్తి దంపతులను సన్మానిస్తున్న అధికారులు

పీలేరు: పీలేరు, మదనపల్లె డివిజన్ల పరిధిలో హంద్రీ-నీవా భూసేకరణ ప్రక్రియలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మూర్తి సేవలు ఆదర్శనీయమని పీలేరు, గుర్రంకొండ తహసీల్దార్లు మునిప్రకాశం, రవిచంద్రన్ అన్నారు. సోమవారం స్థానిక హంద్రీ-నీవా డివిజన్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ చేసిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మూర్తిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ హంద్రీ-నీవా భూసేకరణ, ఇతర పనులలో ఎస్‌డీసీ రామ్మూర్తి ప్రత్యేక శ్రద్ధ కనబరిచి రైతులకు విశేష సేవలందించారన్నారు. అలాగే పీలేరు నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారిగా కూడా ఆయన సేవలు అందరికీ ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో పీలేరు ఈడీటీ వెంకటరెడ్డి, హంద్రీ-నీవా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి


పెట్రోల్ నాణ్యతను పరిశీలిస్తున్న తహసీల్దార్, సీఐ

భాకరాపేట: వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని తహసీల్దార్ భాగ్యలక్ష్మి అన్నారు. సోమవారం చిన్నగొట్టిగల్లు, భాకరాపేటల్లో హిందూస్థాన్ పెట్రోలియం వారి క్వాలిటీ, క్వాంటిటీ వార్షికోత్సవాల సందర్భంగా భాకరాపేట రత్నం పెట్రోలియం ఏజెన్సీ నిర్వాహకులు ప్రకాష్‌బాబు ఆధ్వర్యంలో వినియోగ దారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పెట్రోల్, డీజెల్ క్వాలిటీ, క్వాంటిటీలను పరిశీలించారు. ఫిల్టర్ పేపర్ సాంద్రత నిర్ధారణ పరిశీలించారు. వినియోగదారులకు నాణ్యమైన ఇందనాన్ని అందించాలన్నారు. క్యాక్రమంలో సీఐ మహేశ్వర్, ఎస్ఐ శ్రీనివాసులు, ఆర్ఐ శ్రీనివాసులురెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.

హౌసింగ్ ఇన్‌చార్జి ఏఈగా సదాశివరెడ్డి



కలికిరి: వాల్మీకిపురం మండల హౌసింగ్ ఏఈ సదాశివరెడ్డి కలికిరి ఇన్‌చార్జి ఏఈగా బాధ్యతలు స్వీకరించారు. అలాగే వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా సహదేవ విధుల్లో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టీఆర్ పక్కాగృహాల నిర్మాణాలను వేగవంతం చేస్తామన్నారు.

సినిమా గైడ్

షుకూర్	ఫిదా
ఎస్వీ మహల్	నిన్నుకోరి
ఎస్వీ డీలక్స్	పెళ్లికిముందు ప్రేమకథ
అజంతా	గౌతమ్‌నంద

ఘనంగా చెంగాళమ్మ జాతర

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని నీర్పాకోట గ్రామంలో చెంగాళమ్మ జాతర సోమవారంతో ఘనంగా ముగిసింది. మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. జాతరలో భక్తులు పెద్ద ఎత్తున జంతు బలులు సమర్పించారు.


పూజలందుకుంటున్న చెంగాళమ్మ

గిట్టుబాటు ధర లేక
వేరుశనగ రైతుల ఇక్కట్లు

ఏర్పేడు: వేరుశనగకు గిట్టుబాటు ధర లేకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితిలో కూడా మండలంలో సుమారు 1,200 ఎకరాల్లో వేరుశనగ సాగు చేశారు. కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సరికి మద్దతు ధర కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత యేడాది 75 కేజీల వేరుశనగ బస్తా రూ.2,500 ధర పలకగా, ఈ యేడాది కేవలం రూ.1,600 లోపే ధర పలుకుతోంది. వర్షాభావంతో పంట దిగుబడి కూడా సక్రమంగా రాలేదు. గత ఏడాదికంటే ఈ సారి ఎరువులు, కూలీల ధరలు కూడా బాగా పెరిగాయి. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా రాక కొందరు పంటను కళ్లాల్లోనే ఉంచారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షంతో కళ్లాల్లో ఉంచిన వేరుశనగ పంట తడచి ముద్దయింది. దీంతో గిట్టు బాటు ధర లేక ఇబ్బంది పడుతుండగా వరుణుడు తీవ్ర నష్టాన్ని కలిగించాడని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.


వేరుశనగ పంటపై పట్టాలు కప్పుతున్న రైతులు

రూబెల్లా టీకాలను సద్వినియోగం చేసుకోండి




కేవీబీపురం, వరదయ్యపాళెం, బీఎన్‌కండ్రిగలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు

కేవీబీపురం: చిన్నారులను ప్రాణాంతకమైన తట్టు వ్యాధి నుంచి రక్షించేందుకు ఇస్తున్న రూబెల్లా టీకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి సురేష్ తెలిపారు. సోమవారం ఆయన సిబ్బందితో కలిసి రూబెల్లా టీకాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాధులు రాకుండా ఉండేందుకు ఈ టీకాలను వేయించాలన్నారు. ఆదర్శ పాఠశాల, కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి, కేజీబీవీ ఎస్‌వో పరిమళ, హెచ్‌ఎం సుధాకర్,ఎంపీహెచ్ ఈవో ప్రసాద్, రత్నకుమారి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక పీహెచ్‌సీ సీహెచ్‌వో ఉషారాణి సోమవారం వైద్య సిబ్బంది, విద్యార్థులతో కలసి మీజిల్స్ - రూబెల్లా టీకాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: స్థానిక వైద్యాధికారి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అధికారులు, ఆశా వర్కర్లు వరదయ్యపాళెంలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కేవీబీపురం: యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని యోగా ఉపాధ్యాయుడు జయచంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు నెల రోజులపాటు యోగా తరగతులు నిర్వహించారు. ఈ క్రమంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఎస్ఐ పరశురాముడు మాట్లాడుతూ యోగా వలన మనసును ప్రశాంతంగా ఉంచుకోవచ్చని, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లక్ష్మీపతి, పాఠశాల ప్రత్యేకాధికారి పరిమళ, సీఆర్పీ సూపర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ

ఈ వీధిలో నడిచేదెలా?


జలమయమైన దళితకాలనీలోని వీధి

కేవీబీపురం: స్థానిక దళితవాడలోని ప్రధాన వీధి ఆదివారం రాత్రి కురిసిన కొద్దిపాటి వర్షానికే జలమయంగా మారింది. దళితవాడలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో నీరు పారే మార్గంలేక ఈ దుస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. చెరువులా మారిన ఈ వీధిలో కనీసం నడవడానికి కూడా వీలుకావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణం స్పందించి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

బుచ్చినాయుడుకండ్రిగ: పాఠశాల విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కన్నయ్య నాయుడు తెలిపారు. మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి ప్రజా ప్రగతి ట్రస్ట్ అందించిన రూ.5 వేల చెక్కును కన్నయ్యనాయుడు సోమవారం ఉపాధ్యాయులకు అందించారు. ట్రస్ట్ మండల కో-ఆర్డినేటర్ సుబ్రమణ్యం, హెచ్‌ఎం గుణశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


చెక్కు అందిస్తున్న ట్రస్ట్ సభ్యులు

సేవా ట్రస్ట్ సహకారంతో
నీటి సమస్యల పరిష్కారం

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని వేణుగోపాలపురంలో తాగునీటి సమస్యను అమ్మా భగవాన్ సేవా ట్రస్టు వారు సోమవారం పరిష్కరించారు.ట్రస్ట్ సభ్యుడు వెంకటశ్రీనివాస దాసాజీ మాట్లాడుతూ గ్రామంలోని తాగునీటి సమస్యను గుర్తించి, దాని పరిష్కారానికి ట్యాంకు ద్వారా ప్రజలకు తాగునీటిని అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వన్ హ్యూమానిటీ కేర్ యువత, తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెం : మండలంలోని పాండూరు జడ్పీహైస్కూల్‌లో అమ్మా భగవాన్ సేవా ట్రస్ట్ రూ.లక్ష వ్యయంతో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి కేంద్రాన్ని ట్రస్ట్ సభ్యుడు దీపక్ దాసాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జానకిరామిరెడ్డి, వన్ హ్యూమానిటీ కేర్ యువత తదితరులు పాల్గొన్నారు.


ట్యాంకు నీళ్లు పట్టుకుంటున్న వేణుగోపాలపురంవాసులు

శ్రీధర్‌రెడ్డి సేవలు మరువలేనివి

ఏర్పేడు: ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి సేవలు మరువలేనివని ఏర్పేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్ర నాయుడు అన్నారు. గుండ్లకండ్రిగ పాఠశాల హెచ్‌ఎం శ్రీధర్‌రెడ్డి సోమవారం ఉద్యోగ విరమణ పొందారు.ఈ సందర్భంగా కందాడ సీఆర్పీ పరిధిలోని ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కందాడ పాఠశాల హెచ్‌ఎం బాలాజీ, ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.


శ్రీధర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అధ్యాపకులకు ఘన సన్మానం

వరదయ్యపాళెం : ఉద్యోగ విరమణ చేసిన వరదయ్యపాళెం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య, మోపురపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం చెంచయ్యలను సోమవారం ఆయా విద్యా సంస్థల అధ్యాపకులు వేరువేరుగా సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో తిరుపతి ఆర్‌ఐవో మునెయ్య, ఎంపీపీ జీవమ్మ, ఎంఈవో సరస్వతి సర్పంచ్ తిలక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అధికారులు... ప్రజలకు తప్పని నిరీక్షణ




ఉదయం 10 గంటలకు ఖాళీగా దర్శనమిచ్చిన తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాలు - అధికారుల కోసం వేచివున్న ప్రజలు

తొట్టంబేడు: స్థానిక తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా విధులకు ఆలస్యంగా వచ్చారు. దీంతో పల్లెల నుంచి తమ సమస్యలను చెప్పుకోవడానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డామని వాపోయారు.గ్రీవెన్స్‌డే సందర్భంగా ఉదయం 9 గంటలకు రావాల్సిన ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది 10 గంటలైనా ఎవ్వరూ రాలేదు. కేవలం అటెండర్లు మాత్రమే అక్కడ ఉన్నారు. అలాగే తహసీల్దారు కార్యాలయానికి ఉదయం 10.30 గంటల వరకు ఇద్దరు వీఆర్వోలు, ఒక అటెండర్ మాత్రమే వచ్చారు. దీంతో ప్రజలు అధికారుల కోసం అక్కడే నిరీక్షించారు.ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పోస్టు,తహసీల్దారు పోస్టు కొంతకాలంగా ఖాళీగా ఉండటంతో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల కొరతపై మండల నాయకులు కూడా పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నాసిరకం మట్టితో
చెరువుకట్ట నిర్మించారంటూ ఫిర్యాదు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని తహనగర్ చెరువు కట్టకు నాసిరకం మట్టి తోలారంటూ మండల వైసీపీ నాయకులు ఎంపీడీవో నరసింహామూర్తికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేత గోపియాదవ్ మాట్లాడుతూ తహనగర్ చెరువు మరమ్మతులకు ఇరిగేషన్ డీఈ అనుమతులు లేకుండానే అధికార పార్టీ నేత ఒకరు చెరువు కట్టకు నాసిరకం మట్టిని ఒక లేయర్ వేసి రోలింగ్ చేశారని ఆరోపించారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతూ కూలీ సంఘం నేత రమణయ్య, వైసీపీ నేతలు గురున్నాథం, వీరాస్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న వైసీపీ నాయకులు

భూమిలేని నిరుపేదలు దరఖాస్తు చేసుకోండి

పుంగనూరు రూరల్: ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన భూమిలేని నిరుపేదలు భూమి కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ మునిరాజ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూములను విక్రయించే రైతులకు ప్రభుత్వం మెట్ట ప్రాంతాలకు ఎకరానికి రూ.లక్ష, మాగాణి పొలానికి ఎకరానికి రూ.6లక్షలు, రెండు పంటలు పండే పొలాలను ఎకరానికి రూ.15 లక్షలు ప్రభుత్వం ఇవ్వనున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన భూములను ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఒక్క టీకాతో రెండు వ్యాధులు దూరం

పుంగనూరు/రామసముద్రం/చౌడేపల్లె/సోమల/సదుం: ఒక్క టీకాతో రెండు ప్రాణాంతక వ్యాధులు దూరం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ కెవిఎల్‌వర్మ పేర్కొన్నారు. సోమవారం స్థానిక బిసార్లు మున్సి పల్ పాఠశాల విద్యార్థులు, వైద్య సిబ్బందితో కలిసి తట్టు, రుబెల్లా వ్యాధులపై అవగాహన కల్పిస్తూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మీజిల్స్(తట్టు) సోకిన పిల్లలకు నిమోనియా, విరేచనాలు, మెదడువాపుతో మృతి చెందడం జరుగుతుంద న్నారు. దగ్గడం, తుమ్మడం వల్ల వ్యాధి ఇతరులకు సోకుతుంద న్నారు. రుబెల్లా వ్యాధి గర్భిణులకు సోకితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. దీని వల్ల కంటిచూపు, వినికిడి లోపం, మెదడు, గుండెకు సంబంధించిన వ్యాధులు వస్తాయన్నారు. 9 నెలల నుంచి 15ఏళ్ల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ ఎంఆర్ టీకా వేయించుకోవాలన్నారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఆవుల అమరేంద్ర, కౌన్సిలర్లు లీలావతమ్మ, ప్రకాశ్, పాఠశాల హెచ్ఎం మాధురి, డాక్టర్ పవన్, సూపర్‌వైజర్ హరిప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ● రామసముద్రం, చెంబకూరుల్లో వైద్యాధికారులు ర్యాలీ నిర్వహించి ఎంఆర్‌పై అవగాహన కల్పించారు. డాక్టర్లు ప్రవీణ్ కుమార్, గ్రీష్మబిందు, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు ప్రమీళమ్మ, నందకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు. ● చౌడేపల్లె వైద్యాధికారులు ఎంఆర్ టీకాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఖైద్యాధికారి నిరంజన్ కుమార్, ఎంపీహెచ్‌వో రాజశేఖర్, అంజమ్మ, మురళి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ● 9నెలల నుంచి 15ఏళ్ల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ మీజిల్స్, రుబెల్లా టీకాను తప్పక వేయించుకోవాలని సోమల పీహెచ్ వైద్యసిబ్బంది కోరారు. ఆగస్టు 1నుంచి 15 వరకు పాఠశాలల్లో టీకాలు వేస్తామని, 16 నుంచి సెప్టెంబర్ 8 వరకు ఇళ్లవద్ద, బయట ప్రాంతాల్లో టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ● పిల్లల్లో తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు ఎంఆర్ టీకా సప్ర నిసరిగా వేయించాలని నోడల్ అధికారి డాక్టర్ అరవింద్ పిలుపునిచ్చారు. సదుం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది ఎంఆర్ టీకాపై ర్యాలీ నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్‌రఫి, సూపర్‌వైజర్ నీలకంఠ, సిబ్బంది మనోహర్, నవాబ్‌జాన్ తదితరులు పాల్గొన్నారు.



పుంగనూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

గ్రామీణాభివృద్ధిపై దృష్టి సారించండి



మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు

పుంగనూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై అధికారులు దృష్టి సారించాలని ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో 32కిలో మీటర్లు సిమెంటు రోడ్లు వేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోగా 3.5 కిలో మీటర్లు మాత్రమే వేయడం జరిగిందన్నారు. రెండో విడత ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి ఎస్సీ కాలనీలకు 102 పనులకు రూ.2.51కోట్లు, ఎస్టీ కాలనీలకు 34 పనులకు రూ.71లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలోని 12 పంచాయతీల్లో డంపింగ్ యార్డుల నిర్మాణానికి జిల్లా అధికారులు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. మొదటి విడతలో 6 పంచాయతీల్లో నిర్మిస్తామని, చదళ్ల పంచాయతీలో డంపింగ్ యార్డు పనులు ఇప్పటికే ప్రారంభించినట్లు వివరించారు. ప్రతి గ్రామంలో మరుగుదొడ్లు నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సమస్యలు గుర్తించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అతిగా మద్యం తాగి గుర్తు తెలియని వ్యక్తి మృతి

సోమల: మండలంలోని కరకమంద బస్టాప్‌లో గుర్తు తెలియని వ్యక్తి అతిగా మద్యం తాగి సోమవారం మృతి చెందాడు. గత రెండు రోజులుగా గుర్తు తెలియని వ్యక్తి కరకమంద బస్టాప్ ప్రాంతంలో సంచరిస్తూ స్థానిక సత్రంలో బస చేస్తుండేవాడని స్థానికులు తెలిపారు. సోమవారం ఉదయం ఎంతసేపటికీ లేవకపోవడంతో అనుమానించిన స్థానికులు పరిశీలించారు. మృతి చెందినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్టేషన్‌హౌస్ ఆఫీసర్ ఆనంద సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి మద్యం తాగినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

తాగునీటి సమస్యపై తక్షణమే స్పందించాలి

రామసముద్రం: తాగునీటి సమస్యలపై తక్షణమే స్పందించాలని కార్యదర్శులను ఎంపీడీవో వెంకటసిద్దయ్య ఆదేశించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మిథున్‌చక్రవర్తి, ఏపీవో శ్రీనివాసులు, కార్యదర్శులు వెంకటరమణ, రామప్పనాయుడు, వసుంధర, నవాజ్, రెడ్డిశేఖర్, పుష్పావతి, రజిత తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	పిదా
తాజ్‌మహల్	గౌతమ్‌నంద
గోకుల్	దండుపాళ్యం-2
ఎంఎస్ఆర్	వాసుకి

ఆదాయ వనరులపై మహిళా సంఘాలు దృష్టి సారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం హరికృష్ణారెడ్డి

పుంగనూరు రూరల్: మహిళా సంఘ సభ్యులు ఆదాయ వనరులపై దృష్టి సారించినపుడే ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని వెలుగు ఏపీఎం హరికృష్ణారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక శ్రీశక్తి భవన్‌లో జరిగిన మండల సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడానికి అనేక పథకాలు ప్రవేశపెడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2017-18 ఏడాదికి 698 మహిళా సంఘాలకు రూ. 17.50 కోట్లు, స్త్రీనిధి నుంచి 284 సంఘసభ్యులకు రూ.4.52కోట్లు రుణసహాయం అందజేయడానికి ప్రణాళికలు తయారు చేసినట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలో 35 కిలో మీటర్లు రోడ్డుకిరువైపులా మొక్కలు పెంచడం, 509 ఎకరాల్లో మామిడి, అల్లనేరేడు, నిమ్మ తదితర మొక్కలు, 110 ఎకరాల్లో పశుగ్రాసం పెంచడానికి ప్రణాళికలు తయారు చేశామన్నారు. సమావేశంలో సంఘ అధ్యక్షురాలు భాగ్యమ్మ, రాధ, సీసీలు గంగోజీ, మునిరత్నం, హేమావతి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

పీఎంఆర్‌ఎఫ్ ద్వారా 10మందికి రూ.19.65 లక్షల మంజూరు

పుంగనూరు: రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న 10 మందికి ప్రధానమంత్రి సహాయ నిధి నుంచి రూ.19,65,500 లక్షలు మంజూరైనట్లు ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ వ్యాధులతో తీవ్రంగా బాధపడుతున్న వారి వైద్యం కోసం సాయం చేయాల్సిందిగా ప్రధానమంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. కురబలకోట మండలం మద్దిరెడ్డిపల్లెకు చెందిన బి.చంద్రశేఖర్‌కు రూ.50వేలు, తిరుపతి రూరల్ మండలం పూలవారిగుంటకు చెందిన కె.స్వాతికి రూ.50వేలు, పీలేరుకు చెందిన బేబీదనశ్రీకి రూ.3లక్షలు. పుంగనూరు మండలం నల్లూరిపల్లెకు చెందిన ఎం.మహిధర్‌రెడ్డికి రూ.3లక్షలు, గుర్రంకొండ కొత్తపేటకు చెందిన ఎస్.నజీర్‌అహ్మద్‌కు రూ.30వేలు, కడప జిల్లా రాయచోటికి చెందిన ఎస్.అమరనాథరెడ్డికి రూ.3లక్షలు, పెనగలూరు చెందిన హేమలతకు రూ.3 లక్షలు, పుల్లంపేటకు చెందిన వై.ధనుష్‌కుమార్‌రెడ్డికి రూ.2.85,500, ఎర్రావారిపాళ్యం మండలం యల్లమందకు చెందిన రాజేశ్‌కుమార్‌రెడ్డికి రూ.50వేలు, తంబళ్లపల్లెకు చెందిన పవన్‌కుమార్‌రెడ్డికి రూ.3లక్షల చొప్పున బాధితుల ఆపరేషన్లకు నిధులు మంజూరైనట్లు ఎంపీ మిథున్‌రెడ్డి వివరించారు.

దళితుల సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదు: ఎంపీపీ

సదుం: దళితుల సమస్యలపట్ల నిర్లక్ష్యం తగదని ఎంపీపీ ఇందిరమ్మ అన్నారు. సోమవారం మండల కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని దళితవాడల్లో నెలకొన్న పలు రకాల సమస్యలపై సంబంధిత అధికారులతో ఎంపీపీ సమీక్షించారు. తహసీల్దారు హనుమానాయక్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అభివృద్ధికి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై దళిత సంఘ నాయకులు అవగాహన పెంచుకోవాలన్నారు. భూమిలేని ఎస్సీ, ఎస్టీ నిరుపేదలకు భూములను కొనుగోలు చేసి ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పలువురు దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ భూ సమస్యలపట్ల అధికారుల, ప్రజాప్రతినిధులు స్పందించాలని, దళితవాడల మౌలిక సదుపాయాల కల్పనలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజ, ఎంపీడీవో రోషన్ జమీర్, ఏసీడీపీవో వాణిశ్రీదేవి, వార్డన్ విజయభాస్కర్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ రామకృష్ణ, దళిత సంఘ నాయకులు శ్రీనివాసులు, గిరిబాబు, చంద్రమ్మ, సీతాపతి, ప్రభాకర్, వేణు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దారు హనుమానాయక్

మహిళల ఆర్థికాభివృద్ధే దేశానికి శక్తి



మహిళలకు చెక్కులను అందజేస్తున్న ఆర్ఎం మాణిక్యంశెట్టి

రామసముద్రం: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే దేశం శక్తివంతంగా తయారవుతుందని సప్తగిరి గ్రామీణబ్యాంకు రీజనల్ మేనేజరు మాణిక్యంశెట్టి అన్నారు. సోమవారం చెంబకూరు గ్రామీణ బ్యాంకు ద్వారా 23 మహిళా సంఘ గ్రూపులకు రూ.1,12,85 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ద్వారా పొందిన రుణాలను సకాలంలో చెల్లించి తిరిగి రుణాలు పొందాలన్నారు. మేనేజరు రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కోట్లాది రూపాయల రుణాలను మహిళలకు అందజేయడం జరుగుతుందని, ప్రతి మహిళా సద్వినియోగం చేసుకుని సకాలంలో రుణాలు చెల్లించాలని సూచించారు. సమావేశంలో ఏపీఎం నీరజ, సీసీలు పాల్గొన్నారు.

వైసీపీ అసత్య ప్రచారాలు మానుకోవాలి

సోమల: ప్రభుత్వంపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలు మానుకోవాలని తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌నాయుడు అన్నారు. సోమవారం ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల్లో వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తూ అపోహలు సృష్టిస్తోందన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఇలాంటి ప్రచారాలు చేస్తే ఉద్యోగులు సహించరని హెచ్చరించారు. ఉద్యోగులకు నష్టం కలిగించే నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోవడంలేదని ఆయన స్పష్టం చేశారు. అనంతరం చెన్నపట్నం చెరువు మలుపు వద్ద ఊరూరా ఉద్యానవనం పథకాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ కళావతమ్మ, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షుడు యదుశేఖర్‌నాయుడు, వైస్ ఎంపీపీ ఉమాపతినాయుడు, సర్పంచ్‌లు రెడ్డెమ్మ, శ్రీనివాసులు నాయుడు, హరిప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు రమేశ్‌నాయుడు, శ్రీనివాసులు, టీడీపీ నాయకులు వై.సాంబయ్య, అలీ, రవీంద్ర, రమేశ్, వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

చౌడేపల్లె: తాగునీటి సమస్య పరిష్కరించాలని కాగతి పంచాయతీ పలగార్లపల్లె గ్రామస్తులు ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 70 కుటుంబాలున్న ఎస్సీ కాలనీలో ఆరు నెలలుగా తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులుపడుతున్నామన్నారు. ఈవోఆర్డీ విద్యాసాగర్, సర్పంచ్ చిన్నప్పకు విన్నవించినా పట్టించుకోలేదని వాపోయారు. గ్రామంలో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని ఈవోఆర్డీ విద్యాసాగర్ సర్పంచ్‌కు సూచించడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

భూగర్భ జలాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

రామసముద్రం: భూగర్భ జలాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఎంవీ.రమణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కాప్పల్లె పంచాయతీ చెల్లాయిచెరువు కట్ట పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది నీరు - చెట్టు పనుల ద్వారా చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు నిండి భూగర్భజలాలు వృద్ధి చెందాయన్నారు. కార్యక్రమంలో కాప్పల్లె వైస్ సర్పంచ్ లోకనాథరాజు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యత సాధించండి

చౌడేపల్లె: సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సాక్షరభారతి సూపర్‌వైజర్ గుణకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వీసీవోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 5068మంది నిరక్షరాస్యులున్నారని, వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి స్వయం సహాయక సంఘాలు, వెలుగు ఏపీఎం, సీసీలు, సంఘమిత్రలు, వీవోలతో కలిసి పంచాయతీ కో ఆర్డినేటర్లు కృషి చేయాలన్నారు. మండలంలోని 38 కేంద్రాల్లో ఆగస్టు 20నుంచి ఎన్ఐవోఎస్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.